
ఆంధ్రసచిత్ర వారపత్రిక

25 న.పై.
31-8-60

గుమ్మడి విదేశ యాత్ర





కృష్ణదేవరాయలు, తిరుమలాదేవి

ఫోటో—శ్రీ ఇ ఎస్ రావు (బాపట్ల)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 1960 అక్టోబరు 19వ తేదీ సంచిక దీపావళి ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. ఈ సంచికలో ప్రత్యేక ఆకర్షణగా కథల పోటీ నిర్వహిస్తున్నాము. రచయితల సహకారం అర్థిస్తున్నాము.

పోటీ నిబంధనలు:

1. ప్రవేశరుసుము లేదు. ఎవరు అయినా పాల్గొనవచ్చు. 2. కథ అచ్చులో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో అయిదు పుటలకు మించరాదు. (వ్రాత ప్రతులు ఫుల్ స్కేప్ సైజు 10-12 కాగితాలకు మించరాదు.) 3. కాగితాలకు ఒక ప్రక్కనే వ్రాయవలసి ఉన్నది. 4. ఇతివృత్తం ఏదైనా కావచ్చు. 5. కథలు పంపేవారు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయవలసి ఉన్నది. 6. బహుమతి పొందని కథలను త్రిప్పి పంపగోరువారు తగుమాత్రం పోస్టేజి వాటితోపాటు పంపవలసి ఉన్నది. 7. బహుమతి పొందని కథలు యోగ్యమైన వాటిని ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఇతర సంచికలలో ప్రచురించగలము. 8. 1960 సెప్టెంబరు 21వ తేదీ తరువాత చేరే కథలను పరిశీలించడం జరుగదు.

మొదటి బహుమతి రు. 75లు:
రెండవ బహుమతి రు. 50లు

కథలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ సెప్టెంబరు 21, 1960.

వనితాలోకం వ్యాస రచన పోటీ

స్త్రీలకు యోగ్యమైనవిద్య ఎలాంటిది?

దీపావళి ప్రత్యేక సంచిక (1960 అక్టోబరు 19వ తేదీ)లో వనితాలోకానికి ప్రత్యేక ఆకర్షణగా 'స్త్రీలకు యోగ్యమైన విద్య ఎలాంటిది?' అన్న విషయమై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నాము. మహిళామణుల సహకారం అర్థిస్తున్నాము.

విద్యావతులు అయిన స్త్రీలలో అధిక సంఖ్యాకులు గార్హస్థ్య జీవనంలో అడుగుపెట్టుతున్నారు. ఆ తరువాత వారి జీవితాలకు చదువులకు లంగరు లేకుండా పోతున్నది. దీనివల్ల వారి జీవితాలలోను సామాజిక వ్యవస్థలోను వచ్చే పరిణామాలు ఎలాంటివి? అన్న దృక్కోణం నుంచి ఈ చర్చ సాగించవలసి ఉంటుంది.

పోటీ నిబంధనలు:

1. ప్రవేశరుసుము లేదు. మహిళలు మాత్రమే పాల్గొనవలెను. 2. కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయవలసి ఉన్నది. 3. వ్యాసం అచ్చులో ఆంధ్ర సచిత్ర వార పత్రికలో రెండు పుటలకు మించరాదు. (వ్రాత ప్రతి ఫుల్ స్కేప్ సైజులో నాలుగు పుటలకు మించరాదు.) 4. 1960 సెప్టెంబరు 21వ తేది తరువాత చేరే రచనలను పరిశీలించడం జరుగదు. 5. రచనలు పంపేటప్పుడు కవరు మీద 'వనితా లోకం వ్యాస రచన పోటీ'కి అని స్పష్టంగా వ్రాయవలసి ఉన్నది. 6. బహుమతి పొందని రచనలు యోగ్యమైన వాటిని ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఇతర సంచికలలో ప్రచురించ గలము. 7. రచనలు త్రిప్పి పంపగోరు వారు వాటితోపాటు తగుమాత్రం పోస్టేజి పంపవలసి ఉన్నది.

మొదటి బహుమతి రు. 60లు:
రెండవ బహుమతి రు. 40లు

రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది 1960 సెప్టెంబరు 21.

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 51

31-8-60
బుధవారం

శార్వరి భాద్రపద శుద్ధ నవమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

గురుదత్ ఫిలిమ్స్ వారి
'చౌధ్వీకాచాంద్'లో
వహీదా రహమాన్

రచయితలకు విజ్ఞప్తి

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం కథలు గేయాలు చిత్రాలు మున్నగునవి పంపేవారు ఈ దిగువ పేర్కొన్న అంశాలు గమనించాలని కోరుతున్నాము :

ప్రచురణకు అంగీకరించనిపక్షంలో తిరిగిపంపేనిమిత్తం స్టాంపులుఅతికించిన చిరునామాఉన్న కవర్లు వాటితోపాటు పంపడం అవశ్యకం. లేకపోతే వాటిని తిరిగి రచయితలకు పంపడం సాధ్యం కాదు. ఏమైనా త్రిప్పిపంపిన రచనలు చేరేటట్లు చూడవలసినబాధ్యత సంపాదకులదికాదు

ప్రచురణకు అంగీకరించిన సందర్భంలో ముందుగా ఆసంగతి రచయితలకు తెలియపరచడం జరుగుతుంది.

ఏసందర్భంలోను రచనలు మున్నగువాటి విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం సాధ్యంకాదు.

రచనలు మున్నగువాటినిగురించి సంపాదకుల అభిప్రాయాలు తెలియపరచడం జరగదు. —సంపాదకుడు

ఉత్తరాలు

తెలుగు వెలుగులు

శ్రీ పి. సుందరయ్యగారినిగురించి తెలుగువెలుగులలో వ్రాసిన మాటలపై శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావుగారు అనవసరమైన ఆవేశాన్ని ప్రకటించారు శ్రీ సుందరయ్యగారినిగురించిన వ్రాతలో క్రొత్తగా కాని, గొప్పగాకాని చెప్పినదేమీ లేక పోవడంతోపాటు అవకతవకగా సాగిందని కారాలుమిరియాలు నూరటం బాగుగా-సహృదయు లందరికి-తోచదు. "తెలుగు వెలుగులు" శీర్షిక వ్రాతలు విమర్శలు కావనే మొదటినుండి నా అభిప్రాయం. సంపాదకులు కూడ ఈ విషయాన్ని మౌనంగా సూచించటం, ఇలాంటి విషయాలలో పక్షాలు పూనకుండుటవలన తెలియనే తెలుస్తున్నది ఈ రచనలు సృష్టించే రచయిత చాల చులకనగా, స్వాభావికంగా, పువ్వును పువ్వంటూ పదలక సునిశితంగా ముళ్ళనుకూడ చూపిస్తూ మిక్కిలి నేర్పుతో మాటలనుపాదిగిస్తున్నారు. శ్రీ శ్రీగారనవసరంగా ద్రోణాచార్యులని, విదురులని, దుశ్శాసను లని యితరులను విమర్శించి, శకుని నాకు తెలుసని దబాయిస్తూ నిరాడంబరుడు, కర్మవీరుడు, దీక్షాపరుడు, మహాయోధుడు, పద్దెనిమిది పర్వముల మహాభారతంలో కర్ణపర్వమునకు కారకుడు, సద్ధర్మి అయిన కర్ణునితో పోల్చబడిన సుందరయ్యగారిని, పేరు బడాయికి లోభపడి ధర్మరాజు, సహదేవు డంటూ పొగడులను నివ్వెరపెట్టారు. శ్రీవారి యీ ఉత్సాహం పౌరాణిక చిత్రానికి పాటలు వ్రాస్తున్నట్లు అనుమానించవచ్చునా?

ఇంకో చిన్నమాట, ప్రతివారినిగురించి క్రొత్తగా వ్రాయవలెనేమోగాని; గొప్పగా వ్రాయలేదనటం అంతసమంజసం కాదు.

జి. ఎస్. ఆర్. రమణి (భిలాయ్)

* * *

తెలుగువెలుగులు 44 వ అంకంలో వ్రాసిన చివరి పేరా సమంజసం అయినది. దానిని చదివిన శ్రీ శ్రీ గారు వెలిబుచ్చిన అభిప్రాయం 'గుమ్మడికాయల దొంగలంటే భుజాలు తడుముకొన్నట్లు' ఉంది. పాండవులు లోక కల్యాణానికి అరణ్యవాసం చేశారు. కాని ఆంధ్ర కమ్యూనిస్టులవలె లోకకంటకులు కాలేదు అందుకూ, ఇంకోటందుకూ (నేను చెప్పను) తమ పక్షాన్ని పొందుపరుచుకుంగా శ్రీ శ్రీ ఊహించుకోవటం ఆత్మవంచన.

వర్గతత్వాలకు అతీతంగా వ్యక్తులను 'తెలుగు వెలుగులు' శీర్షికద్వారా పరిచయం చేస్తూ, ఒకప్పుడు 'పకోడీల పొట్లాలకు పనికి వచ్చే పత్రిక' అని అధిక్షేపించిన శ్రీ శ్రీ అంటించాలి ఈ పత్రిక వర్గతత్వాలకు


సూదిమొన మోపినంత మేర కూడా చైనాను ఆక్రమించ నివ్వం!
నిర్మానుష్యం నిరుపయోగం అయిన పర్వత ప్రాంతంలో కేవలం 30 వేల చదరపు మైళ్ల వైశాల్యం కల ప్రదేశం మాత్రమే చైనా ఆక్రమించింది!
ఏమైనాసరే ఇంక కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేయడానికి సమ్మతించం! ససేమిరా ఒప్పుకోము!
కేవలం మరొక్క రాష్ట్రం మాత్రమే— నాగాలాండ్— ఏర్పాటు చేస్తున్నాం!
హిందీ మాతృభాష కానివారు కోరినంత కాలమూ ఇంగ్లీషు అధికార భాషగా ఉంటుందని దక్షిణాది వారికి హామీ ఇస్తున్నాను
మన ప్రధాన మంత్రి మాటలు నమ్మడం ఎలాగ?

"అతీతమైనపత్రిక" అని రుజువు చేస్తున్న ఆంధ్ర పత్రిక నిర్వాహకులకు నా అభినందనలు.

కామావతారం (ఏలూరు)

* * *

బుధవారం (17-8-60) ఆంధ్ర సచిత్ర వారపత్రికలో శ్రీ శ్రీ గారు చాలా గొప్పగా వ్రాశారు. శ్రీ శ్రీ మహానుభావులు. ఉన్న సంగతి చేతనయినంత వరకు "గర్జించారు, ఘాండ్రించారు." కాంగ్రెసువారు కౌరవులట. సరే! వీరు పాండవులట. అందులో ధర్మరాజు సుందరయ్య. ఈ మహానుభావుడు అర్జునుడు. ద్రౌపది వేరే ఉంది లెండి. (నాకు తెలుసుగాని చెప్పను.)

రా. రా. (విజయవాడ)

* * *

"తెలుగు-వెలుగులు" శీర్షికలో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారిని మనోహరంగా పరిచయంచేశారు. ఆ వ్యాసంలో ప్రతీవాక్యము చాలా విలువైనది—కాని చివరిపేరా కమ్యూనిస్టులకు మంటగానే ఉంటుంది. శ్రీ శ్రీ గారు తమ ఉత్తరంలో సుందరయ్యగారిని కించపరచారనే కసితో, పోల్చటం ఘోరం అని, ధర్మరాజుతో పోల్చారు. వీరే రేపు వయం పాండవ పక్షపువారైన చైనావారు, విమానాళ్ళవ్యకపోగా, దళాక్రమణకు తలపడ్డారన్నా ఆశ్చర్యపడనక్కరలేదు. ఇంతకీ చౌ-ఎన్ లాయ్ కుంతియా? ద్రౌపదా? లేక భీముడా? ఆదిని కౌరవుల తరువాత పాండవులు వల్లకాటి రాజ్యమేలారు. బహుశా కమ్యూనిస్టుల కలాంటి దశ పట్టబోతోందేమో?

ఎ. కే. రావ్ (వైజాగ్-4)

ఫలములనుబట్టి శాస్త్రుకు పేరుపెట్టినట్లు కమ్యూనిస్టులు విజయము పొందితే భారతమునకు పట్టబోయే దౌర్భాగ్యమును చక్కగా ఊహించి వారికి (కమ్యూనిస్టులకు) పాండవులని నామధేయము చేసినట్లు అగుపడుచున్నది. కురుక్షేత్రానంతరము మిగిలినది మరుభూమిని పోలిన భారతము, జనక్షయము, అసత్యమైనపరిస్థితే గదా? ఇందుకు శ్రీశ్రీకి నా ధన్యవాదములు.

వీరభద్రరావు (కాకినాడ)

* * *

'తెలుగు వెలుగులు' శీర్షికద్వారా ఆంధ్ర జాతి గర్వించదగిన ఉత్తమ దేశసేవకులను, కళాకారులను పరిచయం చేస్తున్నందుకు మీకు నా అభినందనలు. ఈవారం శీర్షికలో శ్రీ మొసలికంటి తిరుమలరావుగారిని గూర్చి మీరు వ్రాసిన పరిచయవాక్యములు బాగున్నవి. తిరుమలరావుగారు మా ప్రాంతములోనివారే అయినను మాకు కూడా తెలియని ఆయన జీవితవిశేషాలను మీరు ఈ శీర్షిక ద్వారా ప్రచురించి అట్టి సత్పురుషులను పరిచయం చేసినందుకు కృతజ్ఞుడను. ముఖ్యంగా మీరు ఆయననుగురించి వ్రాసిన "అయితే

ఉత్తరాలు

అపుడపుడు తగవు కానితెచ్చుకొంటాడు", "పెట్టుపోతలు మహాయిష్టమైన మృష్టాన్నప్రియుడు" వంటి వాక్యాలు అక్షరాలా నిజం.

గొల్లపల్లి తమ్మిరాజు
(గొల్లప్రోలు)

* * *

అగస్టు 17 వ తేదీ పత్రికలో మొసలికంటి తిరుమలరావుగారినిగురించి చాలా బాగా వ్రాశారు. "ఆయనకు రావులక్షణాలకంటె రాయడులక్షణాలు జాస్తి" అన్న వాక్యము అక్షరాలా నిజం.

ఆర్. రామమోహనరావు
(హైదరాబాదు-2)

* * *

"తెలుగువెలుగులు" శీర్షికలో శ్రీమతి మహూభూ బేగంగారి కంటె ముందువటి శ్రీమతి కన్నాంబగార్ని గూర్చి వ్రాసినట్లు జ్ఞాపకం.

మాలతి శ్రీరామమూర్తి (రాజోలు)

● నటీమణి భానుమతిగురించికూడా వ్రాయడమైనది.

* * *

'శాంతి నిలయం'

17-8-60 తేది ఆంధ్రసచిత్రవారపత్రికలో 'శాంతినిలయం' కథ ఓమో స్తరుగా ఉంది. కాని ఒకచోటమాత్రం (89 పేజీ) "ఆ అరుపు అలనాటి అర్జుని పాంచజన్యం ......"అని వ్రాశారు. అర్జుని శంఖంపేరు దేవదత్తం కదా, మరి పాంచజన్యం అని ఎందుకు వ్రాశారు?

జి. యస్. యల్. కాంతారావ్
(యలమంచిలి)

* * *

17-8-60 వ తేదీ సంచికలో శ్రీ నందివాడ వెంకట్రామయ్యగారు వ్రాసిన "శాంతినిలయం" కథలో గ్రామంలోని పార్టీ కక్షలు, పరిస్థితులు కళ్ళకు కట్టినట్టుగా చూపించారు రచయిత. కథ చదువుతుంటే సినిమా చూస్తున్నట్టే ఉంది. బాపుగారి బొమ్మలుకూడ కథలకు తగినట్టే ఉన్నాయి. పార్టీ పక్షులకు పాఠం నేర్పే ఇటువంటికథలు ప్రచురిస్తున్న పత్రికకు నా ధన్యవాదాలు.

ఇ. విభీషణరావు (విజయనగరం)

* * *

కవితాకింకిణి

17-8-60 పత్రికలో "కవితాకింకిణి" "నీకోసం" లోని మూడవపద్యంలో మూడవ పాదం!

* "నిలచియున్ — తీక్షణ వీక్షణములను పరపు" అని ఉంది. ఈపాదంలో ఒక మాత్ర ఎక్కువైంది. అది ఈ విధంగా ఉండాలి.

"నిలచియున్ - తీక్ష్ణవీక్షణములనుపరపు" అంటే సరి.

తరువాత నాలుగవ పద్యంలో మూడవ పాదం.

* "శిరలకటాక్షవీక్ష్యశిలతోడ" అని ఉంది. ఇక్కడ ఒకమాత్ర లోపించింది. కాబట్టి "శిరలకటాక్షవీక్షణశిలతోడ" అని ఉండాలి. ఇది అచ్చుపొరపాటో లేక కవిగారి పొరపాటో తెలియకుండా ఉంది.

డి. వి. వెంకటరెడ్డి (బొలారం)

● అచ్చు పొరపాటు మాత్రమే

* * *

ఊరమెన కార్టూనులు

ప్రఖ్యాత వ్యంగ్య చిత్రకారుడు శ్రీ ఊమెన్ వేస్తున్న చిత్రాలు చాలా బాగుంటున్నాయి. ఆయన ఎక్కువగా రాజకీయవిషయాల గురించిన చిత్రాలు వేస్తారనుకుంటా.

అకుండి సత్యనారాయణమూర్తి
(పిఠాపురం)

* * *

బడి రాదు కాబట్టి

17-8-60 తేదీ సంచికలో ఒక విట్టు పడింది. దాని అర్థమేమిటో బోధపడలేదు. వ్రాసినవారు జి. ఏల్. ఎస్. శాస్త్రి గారు. బందరు వారే. అసలు విట్టు ఏమిటంటే ఉపా! "పిల్లలు బడికి ఎందుకు వడతారా?" అని అడుగుతాడు. అందులకు విద్యార్థి "బడి కాదు, కాబట్టి" అని సమాధానమిస్తాడు. అంతే. దానిలో నవ్వు వచ్చే అవకాశము లేకపోగా సమాధానము కూడా ఏమిటోగా వుంది. దీనిభావ మేమిటో తెలుపుతారా?

బి. శేషగిరిరావు, బి. కాంతకుమారి
(బరగరు)

● బడి రాదు కాబట్టి అని ఉండాలి. అది అచ్చు పొరపాటు.

* * *

శంకర్ ఎవరు?

ఒక సందేహం. శంకర్స్ వీక్లీ శంకర్ గారు, చందమామకు బొమ్మలువేసే శంకర్ గారు, ఎప్పుడూ ఇంతే శంకర్ గారు, జీవనగంగకు బొమ్మలువేసే శంకర్ గారూ వేరువేరూ ఒకరేనా?

సి. హెచ్. కాంతమూర్తి.
(సామర్లకోట)

● కాదు. ఎప్పుడూ ఇంతే, జీవనగంగకు బొమ్మలు వేసే శంకర్ గారు ఒకరే.

గళ్ళనుడికట్టు

మీరు ప్రవేశపెట్టిన గళ్ళనుడికట్టు వారపత్రికకు వింత శోభను చేకూరుస్తుంది. కాని 17-8-60 వారపత్రికలో నుడికట్టును ఆముక్తమాల్యదలోని పద్యమునకు ముడి పెట్టడము బాగుగాలేదు. దీనికోసం గ్రంథాలు తిరగవెయ్యడం 'కష్టం.'

వి. సత్యనారాయణరావు.
(గొల్లపల్లి)

• జవాబులు సరిపోతే పద్యం కోసం •
వెతకనక్కరలేదుకదా!

* * *

బెన్-హర్

"బెన్-హర్" చిత్రనిర్మాణ గాథ చాలా బాగా ఉంది. ఇలాంటివే ఇంకా మీరు ప్రచురిస్తే బాగా ఉంటుంది.

[illegible] మాధవరావ్ (బొంబాయి)

* * *

జీవనగంగ

ఆంధ్రసచిత్రవారపత్రికా సంపాదకులకు నమస్కారాలు. "జీవనగంగ" పాఠకుల అభిమానాన్ని పొందగలిగినందుకు చాలా సంతోషంగా ఉంది. వారపత్రిక ద్వారా తమ అభిమానాన్ని వ్యక్తం చేసిన పాఠకులకు, ఇతరులకు—అందరికీ నా కృతజ్ఞతాభివందనాలు పత్రికాముఖంగా తెలియజెయ్యవలసిందిగా కోరుతున్నాను. "జీవనగంగ" ప్రచురించడంలో పత్రిక చూపించిన శ్రద్ధకు పాఠకుల అభిమానమే దక్కిన తార్కాణం. హృద్యంగా ఉన్నాయి శంకర్ గారి బొమ్మలు. నవలకు కొత్తఅందాలను తెచ్చిపెట్టాయి బొమ్మలు. శంకర్ గారికి నా కృతజ్ఞతాభివందనాలు. ఆంధ్రపత్రిక ఆశీర్వాదబలం అటువంటిది. కథకుడుగా మొదటిసారి నన్ను ఆశీర్వదించింది ఆంధ్రపత్రిక. ఈ నాడు నవలాకారచయితగా మొదటిసారి పత్రిక ఆశీర్వాదం పొందాను. ఆంధ్రపత్రిక అభిమానముతో ఎన్నో కథలు రాయగలిగాను. అలాగే నవలలూ రాయగలనని అనుకుంటున్నాను. పత్రికకు కృతజ్ఞతాభివందనాలు.

మీ
పురాణం సూర్యప్రకాశరావు
(విజయవాడ)

* * *

10-8-60 తారీఖు పత్రికలో జీవనగంగ చదువుతూంటే నాకు ప్రత్యక్షముగా కండ్ల నుండి నీళ్లు కారినాయి. ఇటువంటి సీరియల్ కథ అందజేసిన పురాణం సూర్యప్రకాశరావు గార్కి నా మనఃపూర్వక ధన్యవాదములు.

యర్రంశెట్టి జానకీదేవి
(పెద్దాపురం)




అద్దెకు 'సంఘం'

గుండెయిల్లు గ్రాక్కది! ఖాళీగా ఉన్నది!
ఎవరైనా వుండిపోరి కివ్వాలని ఉన్నది!
గోడకు మేకులు కొట్టి, కూరాకులు కొన్ని!
అస్తమానమూ కూసే! అరబ్రతుకులు కొన్ని!
కలనైనా నా కన్యాలకు కనిపించేవారు!
సంకులంతో కేళికి పరిమళించువారు!
ఎందరెందరో గల ఈ జగన్నగరమందు!
వెతుకగ నా పదమా వీధి వీధి తిరిగి!
వింటిని నీ వెంతో మంచి విద్వాంసుడవని!
కలసి బ్రతుకుదాం రారా కన్నయ్యా దయతో!
కోర్కెల పాలీను గూళ్ళు అల్లకముందే!
ముగ్నదతల గబ్బిలములు మూరకముందే!
పింఛముతో, గజ్జెలతో, పీతమూనపు వేణువుతో
తరలిరమ్ము! తరలిరమ్ము! త్వరగ యింట దిగి పొమ్ము!
అద్దెంలో అడుగనయ్య! అత్యాశకు పోనయ్యా!
ముద్దుల నీ మోవినుంచి మురళిని మ్రోయించు చాలు!
అవిరళముగ వేణు స్వన మాలకించి ఆలకించి!
బ్రతుకే బృందావనమై పల్లవించి పూయు పూలు!

కవితాకింకిణి

★ బహుమతి పొందిన కవిత ★




టాటావారి
హెయిర్ ఆయిల్స్‌ను
ఉపయోగిస్తూ ఉండాలి

టాటావారి పెర్‌ఫ్యూమ్డ్ కోకొనట్ హెయిర్
ఆయిల్— శుద్ధిచేయబడిన మరియు
పూల పరిమళముగల కల్తీలేని కొబ్బరి నూనె
టాటావారి కేస్టర్ హెయిర్ ఆయిల్—
విశేష గుణములూ మరియు మంచి
సువాసనగల ఆముదపు నూనె
మీ కేశముల పోషణకు మరియు సొగసుదనము
నకు టాటావారి హెయిర్ ఆయిల్స్‌ను
ఉపయోగించండి!

టాటా తయారుదారు,





మంత్రిపదవి అనేది గనుక ఒక అదృష్టమైతే షష్టిపూర్తి అయిన తరువాత గాని శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారిని అది అందుకోలేదు. దానికి, నీలం సంజీవరెడ్డిగారు నిష్క్రమించి దామోదరం సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా అవతరించవలసి వచ్చింది.

మంత్రి అయినందుకు పల్లంరాజుగారు ఎంతగా సంతోషించారో తెలియదు. కాని, ఇతరులు మాత్రం చాలామంది సంతోషించారు. ఆయన అనాది కాంగ్రెస్ వాదులలో ఒకరు. ఎపుడో మంత్రి కావలసినది. ఆయన ప్రజాసేవ, దేశభక్తి ఏ ఒక్కరికీ తీసిపోనివి.

ఆయనది సహదేవుని ప్రకృతి. ఆయన పలుకుబడి బయటికి పొక్కనిది; తెలియనిది; త్రివేణీ సంగమంలో సరస్వతీ నదిలాగా అంతర్వాహిని. మద్రాసు రాష్ట్రానికి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రి అయినప్పుడు, ఆయన శ్రీ ఎన్. జి. రంగా గారిని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నిక కావడానికి బలపరిచారు. వ్యతిరేకులు పల్లంరాజుగారిని పోటీగా నిలబెట్టారు. ఓడిపోయినా, ఆంధ్ర కేసరి, కిసాను కేసరుల ధాటికి నిలబడగలిగింది ఆయన ఒక్కరే.

పల్లంరాజుగారు కనుపడని కార్యసాధకులు. మాని; ఆయన మౌనం మాటలను మించిన మధురిమగలది. రంగమెక్కి, రచ్చకెక్కి, రంగుమార్చి, రంకెలువేసే తత్వం కాదాయనది. "నిండు మనంబు నవ్య నవనీత సమానము."

మిత్రులు నలుగురిలో ఏకాంతంగా కూర్చుని సంభాషిస్తూ ఉంటే ఆయన వ్యక్తిత్వం వ్యక్తమవుతుంది. నస్యం పట్టు పట్టి రెండు నాసారంధ్రాలలోనూ అమర్చి (పిల్చడం కాదు), బాసిపట్టు వేసుకొని మందహాసంతో వ్యంగ్యహాసంతో కోర చూపుతో మందంమందంగా మాట్లాడుతూ దారపు ఉండను చిక్కుతీసినట్లు సమస్యను విప్పగలరు. ఆయన అభిప్రాయాలు అందరూ అనుకునే దానికి భిన్నంగా ఉండి వక్రంగా కనిపించవచ్చు. కాని సత్యదూరం కావు.

తూర్పు గోదావరిజిల్లాకు కళా వెంకటరావు పల్లంరాజుగార్లు రెండు చుక్కల్లాంటివారు. వారిద్దరి స్నేహం అతిగాఢమైనది. మంత్రి పదవి "మా వెంకన్నగారికి వస్తేనేం, నాకు వస్తేనేం!" అనేవారు పల్లంరాజుగారు. ప్రథమంగా కళావారు ఓమాండూరు మంత్రివర్గంలో రెవెన్యూమంత్రి అయినప్పుడు పల్లంరాజుగారు తమ తలమీద గాంధీటోపీ తీసి కిరీట ధారణచేసినట్లు కళావారికి పెట్టి అభినందించారు. ఆ అభినందన మాటలకతీతమైన కవితా కింకిణి.

పల్లంరాజుగారు మంచి పరిపాలన దక్షత కలవారు. జిల్లాబోర్డు అధ్యక్షులుగా అలాటి పేరు సంపాదించుకున్నారు. ఈ పేరు మద్రాసులో కాంగ్రెస్ పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ డెప్యూటీ లీడరుగాను, ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ వైస్ప్రెసిడెంటుగాను మరింత స్థిరపడింది.

పేరునుబట్టి చంద్రవంశ రాజనో, సూర్యవంశరాజనో అనుకుంటారేమో! కాదు. డబ్బావాయించుకోని రైతుబిడ్డ; కోయంబత్తూరు కళాశాలలో చదివి వ్యవసాయ శాస్త్రపట్టం పుచ్చుకున్న నిసలైన కిసాను. గ్రామ మునసబుగిరీకి రాజీనామా ఇచ్చి, జాతీయోద్యమంలో ప్రవేశించి, అన్ని పోరాటాలలోను జెయిలుకు వెళ్లినవారు. భారత రామాయణాది పూర్వ గ్రంథాలను నమిలి నెమరువేసిన వారు. పండిత మిత్రులు. జ్యోతిశ్శాస్త్రంలో విశ్వాసమే కాదు విద్వత్తు కూడా ఉన్నవారు. నాడీగ్రంథాలను కేవలం నాడుల్లాగా చూస్తారు. జెయిల్లో ఈయనా, కళావారూ ఉన్నగదులు జ్యోతిషనిలయాలే. తోటి కాంగ్రెసు వాదులు తమ జాతకాలు చూపించుకొనే వారు. అధికారులైన జెయిలరు, సూపరింటెండెంటు కూడా తమ ప్రమోషన్ల కోసం, మామూలు ఖైదీలు తమ విడుదల కోసం వీరివద్దకు తరచు వచ్చి మూగేవారు. ఇప్పుడు కూడా ఎప్పుడూ ఆస్థాన జ్యోతిష్కులు ఒకరు పక్కన ఉంటారు.

జ్యోతిషంలో నమ్మక మున్నందువనే, చక్రనేమి క్రమంగా జీవితం సాగించిన ఈయన, కానున్నది "కాకన్ మానదు", రానున్నది "రాకన్ మానదు" అన్న భావంతో తొణకకుండా బెణకకుండా పెద్ద నిండు కుండలాగా ఉంటారు.

నీరు పల్లమెరుగును నిజ్జరం పల్లంరాజు ఎరుగు. ★

వినాయకుని యుక్తి

కుమారస్వామి వాహనం నెమలి పాయం కాలం నీరెండలో పురివిప్పుకుని ఓయ్యారంగా నృత్యం చేసింది. వినాయకుని చిన్నారి వాహనం ఎలకమీద ఎగిరిపడింది. 'చూసుకో మరి నా అంతవారులేరన్నట్టు గొంతెత్తి కేక పెట్టింది. పాపం ఎలక బిక్కుబిక్కుమంటూ కలుగులోకిపోయి తలదాచుకుంది.

వినాయకుడది చూచీ చూడనట్టుమాట్లాడకూరుకున్నాడు. అన్న కుమారస్వామి దగ్గరకుపోయి 'నీ వాహనం ధోరణి ఏమీ బాగాలేదు. దాన్ని కొంచెం జాగ్రత్తపెట్టు' అని చెప్పి మందలిద్దామనుకున్నాడు. కాని ప్రభువుల వాహనాలు ఒక్కొక్కప్పుడు అధికారులకన్నా బిర్రబిగుసుకుపోతాయి. తామే అధికారులమన్నట్టు కొండెక్కి కూర్చుంటాయి. ఈ వాహనాలకీ మిడిసిపాటంతా అధికారుల ఆదరణమూలంగానే కలుగుతూంటుంది.

ఈ సంగతి విఘ్నపతికి తెలియకపోలేదు. 'ఈ చిన్న చిన్న దేవతల అహంభావాల ముందు మానవుల గర్వం ఎంత?' అని తనలో తానే నవ్వుకొని ఆనందంతో తలమునకలయినాడు గణాధిపతి.

ఆ సంగతి కుమారస్వామి ఇట్టేపసికట్టి సీదా మీదికిపోయి 'నీవేమో మొనగాడిననుకొని మహామురిసి పోతున్నావే! మన బలాబలాలు తేల్చుకుందాం! నాతో పందెం వేస్తావా?' అని హుంకరించాడు.

అయినా పార్వతీ కుమారుడు మాట్లాడలేదు. తలవంచుకుని లోలోపలే నవ్వుకున్నాడు. చిన్న చిరునవ్వుమాత్రం పెదవిమీద మెరిసింది. కుమారస్వామి మరింతగా రెచ్చిపోయాడు.

'మనం ఇద్దరం మన వాహనాలమీద భూప్రదక్షిణానికి బయలుదేరదాం? ఎవరు ముందుగావస్తే వారిదే గెలుపు. ఏమంటావు?' అని గర్జించాడు.

లంబోదరుడు సరే! అన్నట్టు ఏనుగుతల ఊగించాడు. అన్నదమ్ముల ధోరణి అల్లంత దూరంలో పైడిగద్దెమీద కూర్చున్న పార్వతీదేవి గమనిస్తూనే ఉంది. అయినా ఆ చల్లని తల్లి వారి తగాదాలో కలగజేసుకోలేదు.

కుమారస్వామి ఎగిరివెళ్లి నెమలి వాహనం మీద కూర్చున్నాడు. అది ఒక్క గావుకేక పెట్టి పసిరిపచ్చని మెరుపుల్లాంటి రెక్కలల్లల్లాడించి పురివిప్పి భూప్రదక్షిణంకోసం **వాయువేగంతో పరుగు ప్రారంభించింది.**

పాపం ఎలక ఇది అంతా తన కలుగులోంచి ఒక కంట కనిపెట్టి చూస్తూనే ఉంది. కాని ఏమి చెయ్యగలదు! నెమలి వెళ్ళిపోయిందిగదా అని కొంచెం ధైర్యం తెచ్చుకొని కాళ్లీడ్చుకుంటూ తన స్వామి దగ్గరికివచ్చి ముట్టె పైకెత్తి ఓదారుస్తూన్నట్టు చూసింది.

'గణపతి'

అయినా విఘ్నేశ్వరుడు మాట్లాడలేదు. అసలు భూప్రదక్షిణం మాటే తలపెట్టలేదు. చిట్టిపొట్టి అడుగులు వేసుకుంటూ తల్లికి సాష్టాంగ నమస్కారంచేసి చుట్టూ తిరిగి ప్రదక్షిణ నమస్కారం సమర్పించాడు.

పార్వతీదేవి పెదవులమీద వెన్నెల వెలుగులాంటి చిరునవ్వు మెరిసింది. అంతే.

మరికొన్నాళ్ళు గడిచినతరవాత కుమారస్వామి తన పృథివీ ప్రదక్షిణం ముగించుకొని దిగ్విజయగర్వంతో విఘ్నేశ్వరుడి ముందు నిలబడ్డాడు. కాని వినాయకుడు చలించలేదు. అసలు అతనివైపే చూడలేదు.

అంతలోనే పార్వతీదేవి వారిద్దరి మధ్య నిలిచి 'కుమారా! గెలుపు మన వెనకయ్యదే!' అన్నది.

కుమారస్వామి నిలువునా నిర్ఘాంతపడి 'ఎందుచేత' అన్నాడు.

'తల్లి భూదేవితో సమానం. అమ్మచుట్టూ తిరిగి నమస్కరిస్తే భూప్రదక్షిణం చేసినట్టే. గణేశ్వరుడు ఇంతకుమునుపే నాకు ప్రదక్షిణం సమర్పించాడు' అని తగువు తీర్చింది పార్వతీదేవి.

కుమారస్వామి ముందుగా మూడు లోకాలేలే తల్లి పాదాలమీద మోకరిల్లి గణాధిపతిని గాఢంగా కౌగలించుకొని ముద్దు ముద్దు పెట్టుకొన్నాడు. నెమలి అది కనిపెట్టి ఎలకని తన మూపుమీద ఎక్కించుకొని ఎగిరి గంతేసి పట్టరాని ఉల్లాసంతో నృత్యం చేసింది. ★

"వినాయకచతుర్థి"


భై. వేం. రామబ్రహ్మశాస్త్రి

కం. కరుణారస మదజంబును
నిరతము కురియింప రమ్ము-నిన్నే భక్తిన్
స్మరియించెదు వారలపై
కరిముఖ! కల్యాణమూర్తి! కారుణ్యనిధీ!

తే. గీ. భాద్రపదమున నీవేల-వత్తువయ్య!
భద్రముల నొసంగుటకునో! భక్తులకును
వచ్చెదవు చతుర్థీతిథిని-భక్తులకు చ
తుర్విధార్థసిద్ధిని కృపతో నొసంగ!

ఆ. వె. ఒక్కసారి నీకు మ్రొక్కినంతోడనే
విఘ్నములు రయాన వెడలిపోవు
ఒక్క మ్రొక్కునకునె ఉప్పొంగిపోదువో!
పార్వతీకుమార! వందనములు.





హైదరాబాదులో సరోజినీ ఆస్పత్రిలో ఆప్తాల్మాలజీ, ఆటోలారింగాలజీ ఇన్‌స్టిట్యూట్' ఔట్ పేషంటు శాఖకు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రభృతులు కూడా ఉన్నారు.

న్యూఢిల్లీ లేఖ — **శ్రీకృష్ణ**

హిందీ బలవంతంగా రుద్దడం పలువురి కడుపు మీద కొట్టడమే!

స్వాతంత్ర్య దిన వార్షికోత్సవం రాజధాని నగరంలో ఎప్పటివలె వైభవంగా జరిగినది. అయితే గతానికి ఇప్పటికీ ఒక్క తేడా ఉన్నది. ఈ సమయం ఈ పర్యాయం గతచరిత్ర సింహావలోకనం చేసుకొనడానికి, ఆత్మపరీక్షకు అధికంగా ఉపకరించినట్లు తోచినది.

సంప్రదాయానుసారం లాల్ ఖిల్లా బురుజులమీద నిలిచి దేశీయులను అందరిని ఉద్దేశించి ప్రసంగించారు ప్రధాని శ్రీ నెహ్రూ. మున్నెన్నడూ ఎరుగనంతటి వైరాశ్యం ఆయనను ఆసమయంలో ఆవహించినట్లు తోచినది. ఈపర్యాయం ఆయన ప్రసంగం ఆలకించడానికి వచ్చిన ప్రజలు కూడా తక్కువే.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో పదే పదే మహాత్మాగాంధీ మాటలు మననం చేస్తూ వచ్చారు. ఆయన తన మామూలుధోరణిలో ప్రజలను ముందంజవేయమని ఉద్బోధించలేదు. కేవలం లోగడచేసిన ప్రమాణాలు గుర్తుంచుకోమని మాత్రమే విజ్ఞప్తి చేశారు. ప్రధాని, రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కూడా నాడు భారతదేశ ఐకమత్యం పరిరక్షించవలసిన ఆవశ్యకత అధికమని నొక్కి చెప్పారు. దేశాన్ని చీలదీసే శక్తుల విజృంభణాన్ని అరికట్టాలని కూడా వారు ప్రజలను హెచ్చరించారు.

దేశీయులు గతంలో చేసిన ప్రమాణాలు గుర్తుచేసుకొని లక్ష్యసాధనకు తమను అంకితం చేసుకోవాలని, ఎవరిమట్టుకు వారు విధ్యుక్తధర్మం నిర్వర్తింపాము లేదా అన్నది ఆత్మపరీక్షచేసుకొని తెల్సుకోవాలని ప్రధాని చెప్పారు.

వేరొకవంక దేశానికి ఉన్న సాధన సంపద అంతా అభివృద్ధికి దోహద మివ్వని అనావశ్యకమైన కార్యక్రమాల నిర్వహణానికి వినియోగపడుతున్నదని రిజర్వ్ బ్యాంకు గవర్నర్ ప్రజలను హెచ్చరించారు.

ఏమైనా నేటిసమస్య పైకి కనుపించేటంత సరళమైనది ఏమీ కాదు. సంవత్సరాల తరబడి కాంగ్రెసు పాలకులు చేస్తున్న పనుల ఫలితంగానే నేటి క్లిష్టపరిస్థితి నెలకొనడం తటస్థించినది.

ఉదాహరణానికి భాషారాష్ట్రాల నిర్మాణం సంగతి పరిశీలింతునాము. దేశం స్వాతంత్ర్యంలో మునిగియున్న కాలంలో బ్రిటిష్ పాలకులకు ప్రతికూలంగా సాగించిన ఉద్యమంలో భాగంగా భాష ప్రాతిపదికగా దేశాన్ని విభజించినది కాంగ్రెసు. దేశం స్వతంత్రమైన పిదప కూడా ఈ విభేదాలు సమసిపోలేదు. దానికితోడుగా రాష్ట్రపతి రాజేన్‌బాబు, బాబూ పురుషోత్తమదాస్ టాండన్, సేఠ్ గోవిందదాస్ తతిమ్మాభాషలన్నింటిని అణగద్రొక్కి ప్రజలు అందరిమీద హిందీని రుద్దడానికి పూనుకొన్నారు. ఎలాంటిరూపం ధరించినా ఇది వస్తుతః కడుపుకు సంబంధించిన సమస్య. ప్రధాన మంత్రిచెప్పినట్లుగా విభాషఅయినా ఇష్టంలేని వారిమీద రుద్దడంఅనేది సాధ్యంకాదు. అంతకన్న ముఖ్యమైనది ఏమంటే జాతీయభాష కావడంమాట ఎలాఉన్నా హిందీ కేంద్ర ప్రభుత్వభాష అయితే దక్షిణాదిరాష్ట్రాల వారికి, అస్సాం, బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్ ప్రాంతాలవారికి ఉద్యోగాలు లభించే అవకాశాలు లేకుండా పోతాయి. హిందీఅధికారభాష అయితే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల


(కడచిన పేజీచూడండి)

గొప్ప పనితనము...
సరిక్రొత్త స్టైలు...

నేషనల్ ఎక్కో వారి

క్రొత్త మోడలు ఎ-744





నేషనల్-ఎక్కో వారి ఘనమైన క్రొత్త మోడలు ఎ-744 రేడియోను సంగీతప్రియులు ఎంతో మెచ్చుకొంటారు. దాని మేలైన డిజైను, పనితనము మరియు విధిష్ఠం వలన అది చూడ సొంపుగా ఉంటుంది మరియు వినుటకు ఇంపుగా ఉంటుంది. దానిమీద ప్రోగ్రాములు ఎంతో స్పష్టముగా కూడ వుంటాయి.

మోడలు ఎ-744 రేడియోను కొన్నట్లయితే మీ యింటికి క్రొత్త శోభ చేకూరుతుంది. మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో వ్యాపారిగారి ద్వారా ఉచితముగా చెప్పమని వినండి.

అధికారము పొందిన నేషనల్-ఎక్కో డీలరుల వద్దనే కొనండి

మోడలు ఎ-744: పొడుగైన క్యాబినెట్‌గల ఎసి రేడియో. 6 వాల్వులు. 8 విధములుగా పనిచేసే 6 'టోనల్' బాణాలు. ప్రపంచములో అన్ని ప్రోగ్రాములను వినవచ్చును. పియానో-కీ బ్యాండ్ సెలెక్షన్; మేజిక్ ఐ; గ్రామఫోను, అదనపు లౌడ్‌స్పీకరు మరియు టేప్ రికార్డరుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు. ఒక సంవత్సరము గ్యారంటీ.

రు. 415/- నెట్

స్థానిక పన్నులు అదనము

నేషనల్ ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి — అవి మాన్‌సూన్‌ప్రూఫ్ చేయబడినవి

నేషనల్ రేడియో & ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి - కలకత్తా - పాట్నా - మద్రాసు - బెంగుళూరు - ఢిల్లీ - సికిందరాబాదు

JWT. GRA. 122



పిపాసతో తపిస్తూ నిస్సత్తువగా నేలపడి పొరలాడే బెన్-హర్‌కు ఆజానుబాహుడు శాంతమూర్తి సంపన్నుడు కరుణామూర్తి అయిన మహాపురుషుడు కడవతో నీరు అందిస్తున్న దృశ్యం.

బెన్-హర్

మెదడును ఆవరించి బాహ్యస్మృతి లేకుండాచేసిన కారు మొయిళ్ళను తొలగించుకొని ప్రకృతంలో పడడానికి యావచ్ఛక్తితో ప్రయత్నిస్తున్నాడు బెన్-హర్.

వేరొకవంక రోమన్ రక్షకభటులు నూయి వద్దచేరి నీరు చేదుకొని కడుపునిండుగా త్రాగి దప్పిక తీర్చుకొన్నారు. ఆ తరువాత ఖైదీలుకూడా నీరు త్రాగడానికి అనుమతి ఇచ్చారు.

తొలుత ఖైదీలదాడితో పలాయన మంత్రం పఠించిన గ్రామీణులలో ఒకతె నేలమీదపడి పొరలాడుతున్న బెన్-హర్‌ను చూచి జాలిపడినది. కడవతో నీరుతెచ్చి అతనికి అందివ్వడానికి వచ్చినది. రోమన్ రక్షకభటుల నాయకుడు ఇది గమనించాడు. ఆమెను అటకాయించి కొరడా ఎత్తి బెదరించి వెనుకకు తరిమివేసినాడు.

"అయ్యోవాడు రాక్షసుడు. ఎంత త్వరగా చచ్చితే అంతమంచిది. ఒకరికి తలవంచేరకం కాదది. ప్రాణం పోయేవరకు తిరగబడడానికి ప్రయత్నించేమనిషి. అతనిని మొదటినుంచీ జాగ్రత్తగా కనిపెట్టి చూస్తున్నాను. ఎలాగో ఒకలాగా పీడ వదిలిపోతే చాలు. సంతోషిస్తాను" అన్నాడు రోమన్ రక్షకభటుల నాయకుడు తోటిసైనికులలో ఒకరితో.


అంతలో గ్రామీణుడు ఒకడు, ఆజాను బాహుడు, ధూళిధూసరితమైన బట్టలు ధరించినవాడు, రోమన్ రక్షకభటాధికారి కొరడాదెబ్బకు బెదరి పారిపోయిన స్త్రీ చేతుల్లోనుంచి నీటికడవ అందుకొని, బెన్-హర్ వద్దకు వెళ్ళి, అతని గొంతులో నీరు పోయడానికి అతని ప్రక్కనే మోకాళ్ళ మీద కూర్చున్నాడు.

తోటి సైనికునితో మాట్లాడుతున్న రక్షకభటాధికారి ఇది గమనించాడు. నాలుగు అంగల్లో ఆ గ్రామీణుని సమీపించాడు. గొంతెత్తి కోపంతో అరిచాడు, "వాడిదగ్గరికి వెళ్ళకు. పో, దూరంగాపో. వాడికి నీరు పోయడానికి వీల్లేదు. ఇది నా ఆజ్ఞ..."

బెన్-హర్ పరపను అపీనుడైన వ్యక్తి వంక నిదానంగా చూచినాడు రోమన్ రక్షకభటాధికారి. అవ్యక్తమైన భయం ఏదో అతనిని ఆవహించినది. సందిగ్ధావస్థలో పడ్డాడు. భూమి కంపిస్తున్నట్లు అనిపించినది. అతని కేకలు గొంతులోనే అణగిపోయినవి. గొంతు మరి పెగలలేదు.

జరిగిన కథ

క్రీస్తు ఉద్భవించిన తరువాత రెండు దశాబ్దాలకు...రోమన్ సామ్రాజ్యంలో చేరిన జెరూసలెమ్‌లో ఆంటోనియో దుర్గం సైన్యాధిపతి పదవి స్వీకరించాడు మెస్సాలా. బాల్య మిత్రుడు, యూదు రాకుమారుడు అయిన బెన్-హర్ అతనిని కలుసుకొన్నాడు. జూడా ప్రజలను అణచి ఉంచడంలో అతని సహాయం అర్థించాడు మెస్సాలా. నిరాకరిస్తూ స్వాతంత్ర్యం దత్తం చేయమని కోరినాడు బెన్-హర్. మెస్సాలాకు కోపం వచ్చింది. కొత్త గవర్నరు సైన్యంతో నగరంలో ప్రవేశించిన సమయంలో బెన్-హర్ చెల్లెలు తిర్జా పొరపాటువల్ల అతనితలమీద పెంకుపడింది. రోమన్ సైనికులు బెన్-హర్‌ను, మిరియమ్ తిర్జాలను నిర్బంధంలో ఉంచారు. తరువాత బెన్-హర్‌కు శిక్ష విధించి గాలీ బానిసగా తిరియాకుకు పంపారు.



అతని శరీరాన్ని అవసత్వం ఆవహించినది. కొరడా పైకి ఎత్తిన చేయి అప్రయత్నంగానే క్రిందికి దిగిపోయినది. మెల్లగా అడుగు వెనుకకు వేసినాడు. తూలిపోతున్నాడు అతను. నిజంగానే అతని అవస్థ దయనీయంగా ఉన్నది.

సాక్షాత్కారం

సన్నని ధారగా నీరు పడి ముఖం అంతా తడిసిపోతున్నది. ప్రకృతి సమస్తం చల్లగా ఉన్నట్లు తోచినది. ఆ చల్లని తనం అనుభవంలోనికి రాగా బెన్-హర్ ప్రకృతంలో పడ్డాడు. ప్రయాసపడి లేచి కూర్చున్నాడు. నోటికి దగ్గరగా ఉన్న కడవలో నీరు గడగడా త్రాగినాడు.

దప్పిక తీరగానే తల పైకి ఎత్తి చూచాడు బెన్-హర్. విశాలమైన ఆకాశంలో, మెరసిపోతున్న చుక్కల్లా, కాంతి పుంజాల్లా కనిపించే కళ్లు అతి నిష్కాపట్యంలో నిశితంగా చూస్తున్నవి. ప్రపంచంలోని బాధ అంతా అరంచేసుకొని మానవ కోటికి శాంతిసౌఖ్యాలు ప్రసాదించడానికి ఆరాటపడుతున్నట్టుగా శోభించేముఖం. బవిరిగడ్డం. ఆ ముఖంలో తొణికిసలాడుతున్న కారుణ్య భావం బెన్-హర్‌ను ముగ్ధుని చేసినది. పరవశమైనది అతని మనసు. మానవుల ముఖాలలో ఇంతటి కారుణ్యభావం, ప్రేమ ఉండడం సంభవమేనా! ఈ తను సామాన్య మానవుడేనా? లేక ఆర్తితో తపించే మానవకోటిని ఉద్ధరించడానికి మానవ రూపమెత్తిన భగవంతుడా ఇతడు? బెన్-హర్ ఆలోచనలు తెగలేదు. వాటికి ఒక నిశ్చితమైన రూపం లేకుండాపోయినది.

నోరువిప్పి ప్రాణదాతకు కృతజ్ఞత వ్యక్తపరచడానికి తపించాడు బెన్-హర్. కాని పిపాసతో పిడచగట్టిన నోరు పెగలలేదు. తడియారిన నాలుక స్వాధీనంలో లేదు. మూకగా గొంతుకలో నిలిచిపోయిన మాటలుగా అతని కృతజ్ఞతాభావం వ్యక్తం చేసినమాటఅయినది. ఆ అపరిచిత మానవుడు చేయి అందించి ఆసరా ఇవ్వగా లేచి నిలబడగలిగాడు బెన్-హర్.

కొలది గజాలదూరంలో నిలిచి తదేక దృష్టితో ఇదంతా గమనిస్తూ ఉన్న రోమన్ రక్షకభటాధికారి అప్పటికిగాని మాటాడలేకపోయాడు. గ్రామీణులలో ఒకరిని సంబోధించి "అతడు—ఆ ఖైదీ వద్ద ఉన్న అతడు-ఎవరు" అని అస్పష్టంగా గొణిగాడు.

వేరొక వంక తతిమ్మా రక్షకభటులు కొరడాలతో కొట్టి ఖైదీలు అందరు ఒక వరుసలో నిలబెట్టుట చేశారు. అందరిని ముందుకు సాగమని అదలిస్తున్నారు.

త్రాళ్ళతో వారికి బంధింపబడి ఉన్న బెన్-హర్ కూడా ముందుకు కదిలాడు. తల వెనుకకు త్రిప్పి, ప్రాణదాత వంక రెప్ప వేయకుండా చూస్తూ ముందుకు సాగిపోతున్నాడు.

రక్షకభటాధికారి ప్రశ్నకు ప్రశాంతమైన స్వరంతో గంభీరంగా సమాధానమిచ్చాడు ఆ గ్రామీణుడు.

"అతడా? నాజరెత్ గ్రామస్థుడు, వడ్రంగి అయిన జోసెఫ్ కుమారుడు" అన్నాడు అతడు.

తేలాడే నరకం

దుర్భరమైన యాతనకు గురిఅయి ప్రాణాలతో ఎడారి అధిగమించి తిరియస్ చేరిన కొలది మంది ఖైదీలలో బెన్-హర్ ఒకడు. మృత్యుదేవత కరాళదంష్ట్రలకు చిక్కకుండా గమ్యం చేరిన అనిర్భాగ్యుల గతి అంతకన్నా నికృష్టమైనది. బ్రతికి ఉన్నంత కాలమూ రోమన్ గాలీలలో గొలుసులతో బల్లలకు బంధింపబడి తెడ్డు వేయడమే వారి బ్రతుకు. అవి నౌకలు కావు; సముద్రంలో తేలియాడే నరకాలు. వారు మనుషులు కారు; కరుణ ఎరుగని రోమన్ పాలకుల చేతి కీలుబొమ్మలు. రోమనుల కొరడా దెబ్బలకు వారి నెత్తురు ఏరులై వరదలు కట్టి సముద్రంలో కలియనిదే ఆ నౌకలు కదలవు.

నాడు దప్పికతో పొరలాడిన సమయంలో నాజరెత్ గ్రామస్థుడు కరుణామూర్తి అయిన ఆ మహావ్యక్తి గొంతు తడిపి ప్రాణంపోసినప్పటినుంచి బెన్-హర్‌లో మార్పు వచ్చినది. కాలగర్భంలో ఎన్నో రోజులు కలిసి పోయిన తరువాతగాని తనకు తెలియకుండా తనలో వచ్చిన మార్పును బెన్-హర్ తెలుసుకొనలేక పోయాడు.

తనలో అంతటి మార్పువచ్చినదని గుర్తించడం తోపాటుగా అతనికి అమితమైన ఆశ్చర్యంకూడా కలిగినది.

ఈనాడు బెన్-హర్‌లో ద్వేషభావం నిశ్శేషంగా అంతరించినది. ప్రతీకార వాంఛ పూర్తిగా అణగారిపోయినది. మెస్సాలా గురించిన ఆలోచన మెదలినప్పుడు సహితం అతని మనసు ప్రశాంతంగానే ఉంటున్నది. కేవలం ఈ నరకంనుంచి విముక్తి

చెందాలనే దృఢనిశ్చయం మాత్రమే అతనిలో నిలచి ఉన్నది. ఎప్పటికి అయినా ఈ నరకంనుంచి బయట పడగలననే ఆశాభావం, మెస్సాలా తలవంచి తన తల్లిని చెల్లెలిని కారాగారంనుంచి విడుదలచేయించగలననే నమ్మిక అతనికి ఎనలేని ధైర్యం కలుగజేస్తున్నవి.

కనుకనే దయావిహీనమైన విధి విధానం వల్ల ఎంతటి కష్టమైనా కలుగనీ, ప్రాణం నిలుపుకొని ఉండాలనే పట్టుదల అతనిలో నానాటికి అధికమై అతని మనుగడకే పట్టుగొమ్మగా నిలిచినది. దానితోనే అతని మనసుకు ప్రశాంతత లభించినది. అప్రతిహతమైన విధి విధానంవలెనే అతని మానసిక పరిణామం కూడా మహోచిత్రమైనది.

బ్రతికిఉండాలనే పట్టుదల బలవత్తరమే అయినా బ్రతికి ఉండడానికి బెన్-హర్ పడినపాట్లుమాత్రం ఊహకు అతీతమైనవి. కఠోరమైన అగ్నిపరీక్ష అది. మూడుసంవత్సరాలపాటు అతడు రాత్రిం బగళ్ళు గాలీ బల్లకు అంటగట్టబడి నిర్విరామంగా తెడ్డు వేశాడు. నోరులేని పశువులు సహితంమూచూడని ఆహారంతప్ప మరేమీ ఎరుగడు బెన్-హర్. హేయమైన జీవితానికి మించిన రోతపుట్టించే దుర్గంధ భూయిష్ఠమైన నౌక అడుగుభాగంలో (హోల్డ్) తప్ప శయనించడానికి ఆస్కారం లేదు. అయినా నానాటికీ అతని జవసత్త్వాలు అంతకంతకు అధికంగా పెరుగసాగినవి.

తోడి గాలీబానిసలను పొట్ట పెట్టుకొన్న మహామారులు అతనిని ముట్టడానికి కూడా వెరచినవి. గాలీ బానిసలచేత పనిచేయించే రోమన్ సైనికులుకూడా అతనిని గౌరవించడం నేర్చుకొన్నారు. బానిసలు అందరిలోకీ అతిశాంతుడు, అందరిలో మహాబలవంతుడు అతడేనని వారు తెలుసుకొన్నారు.

బెన్-హర్‌కు తెలియక పోయినా అతని సంగతి అయోనియన్ సముద్రంలోని రోమన్ నౌకా బలాధిపతి క్వింటస్ ఏరియస్‌కు తెలియడానికికూడా అదే కారణమైనది. బానిసత్వంలో గడిపిన మూడవ సంవత్సరం ఆఖరిలో ఏరియస్ ఆధిపత్యం క్రిందఉన్న నౌకలోనే బెన్-హర్ తెడ్డు వేశాడు.

మాసిడోనియన్ ఓడదొంగల నౌకలు ఆ సముద్రంలో యథేచ్ఛగా వీర విహారంచేస్తూ, కనుపించిననౌకలు అన్నిటిని కొల్లగొట్టుతూ, వాటిని ముంచివేస్తూ బీభత్సం కలుగజేస్తున్న కాలమది. ఒకరోజున మాసిడోనియన్ నౌకలు రోమన్ యుద్ధనౌకలకు కనుపించినవి. రోమన్ నౌకా సైనికులు పోరాటానికి ఆయత్తం అవుతున్నారు. ఆ సమయంలో ఏరియస్ ఒక అధికారిని పిలిచి, బెన్-హర్‌ను బల్లకుబంధించి ఉంచిన శృంఖలాలు తొలగించమని ఆజ్ఞాపించాడు.

నౌకాబలాధిపతి ఉత్తర్వు ఆ అధికారికి ఎనలేని ఆశ్చర్యం కలిగించినది.

బెన్-హర్‌ను నిర్దేశించి "ఆ బానిస గొలుసులు విప్పండి-ఈ యుద్ధం ముగిసిన తరువాత అతనిని రోముకు తీసుకొని వెళ్ళాలని, 'గ్లాడియేటర్' (ప్రజల వినోదంకొరకు కత్తియుద్ధం చేసే బానిస)ను చేయాలని కోరికగా ఉన్న" దన్నాడు ఏరియస్. "తన యూదు దేవుడు తనను రక్షిస్తాడని ఆ మూరుడు భ్రమిస్తున్నాడు. ఎలా రక్షిస్తాడో చూడాలని సరదాగా ఉన్నది..."



క్వింటస్ ఏరియస్

శృంఖలాలనుంచి విముక్తి

ఇదంతా బెన్-హర్‌కు తెలియడానికి ఆస్కారంలేదు. కనీసం ఊహించడానికి అయినా అవకాశంలేదు. అతనికి తెలిసినదల్లా ఒక్కటే. రోమన్ అధికారి విసవిసా అతని వద్దకు రావడం, స్వయంగా అతని కాళ్ళకు ఉన్న గొలుసులు విప్పడం మాత్రమే.

ఏలాంటి సందర్భంలో అయినా ఆరోమన్ అధికారితో మాట్లాడడానికి కూడా బెన్-హర్ సాహసించలేదు. అలాంటిది ఈవిధంగా జరగడానికిగల కారణం ఏమిటి?

దిగ్భ్రమచెందాడు బెన్-హర్. ఆశ్చర్యం అణచుకొనే శక్తిలేకపోయినది అతనికి. వణుకుతూ "ఏమిటి—ఎందుకు ఇలాచేశారు" అని ప్రశ్నించాడు.


"సెనేటర్ (పాలకవర్గసభ్యుడు) ఏరియస్ ఆజ్ఞ" అని ముక్తసరిగా సమాధానమిచ్చాడు ఆ అధికారి. దానితో తనకు సంబంధం ఏమీ లేదని, అలాంటి ఆజ్ఞను శిరసావహించవలసిన దుర్గతి జీవితంలో మున్నెన్నడూ పట్టలేదని చెప్పకనే చెప్పుతున్నట్లుగా ఉన్నది అతని వైఖరి.

"అయినా ఒకమాట. తెడ్డు వేస్తూనే ఉండు! విడిచిరాకు. కొలది సేపట్లో యుద్ధం ప్రారంభం కానున్నది. కేవలం నీ గొలుసులు విప్పమని మాత్రమే సెనేటర్ ఆజ్ఞ"... అని హెచ్చరించాడు ఆ అధికారి.

అపూర్వమైన ఈ సంఘటనతో దిగ్భ్రాంతి చెంది ఉన్న బెన్-హర్ ఆ ఆదేశాన్ని శిరసావహించాడు. తెడ్డు వేయడానికి ఉన్న రంధ్రంలోనుంచి కనుపించగలిగినంతమట్టుకు చూడడం మినహాగా యుద్ధంగురించి తెలుసుకొనడానికి అతనికి మరొక ఉపాయమేమీ లేదు.

(ఇంకా ఉంది)

(ఎమ్. జి. ఎమ్. సౌజన్యంతో)



గాలీ బానిసలలో కెల్లా మహా బలిష్ఠుడు అయిన బెన్-హర్ కడుపు నిండా తిండి కంటికి నిద్ర లేకుండా నిరంతరంగా తెడ్డువేస్తున్న దృశ్యం.



యూనివర్సిటీలో ఎగ్జిబిషన్ అవుతోందని ఊరంతా విరగబడుతున్నారు.

ప్రొద్దున్నించి సాయంత్రం దాకా తీర్థ ప్రజలా వచ్చేజనానికి అక్కడ ఉన్న ప్రదర్శనలు వివరించి చెప్పలేక ప్రాణం విసిగిపోతోంది వాలంటీర్సుకు!

చేతిగుడ్డతో నుదుటిమీది చెమట బిందువుల్ని అద్దుకుంటూనే గ్రామఫోను రికార్డులాగా చెప్పుకుపోతోంది వసంత.

“కప్ప హృదయం ఎలా కొట్టుకుంటుందో చూపిస్తుందండి ఇది. దాని ఊపిరితిత్తులకు వైర్లు తగిలించి- తీగల సహాయంతో ఊపిరి పీల్చినప్పుడు ఎర్రదీపం, వదిలినప్పుడు పచ్చదీపం వెలిగేట్టు ఏర్పాటు చేశాం. చూడండి” అని బ్యాటరీ ఆన్ చేసింది.

మొదట ఎర్రదీపం, తరువాత పచ్చదీపం, మళ్ళీ ఎర్రది వెలుగుతున్నాయి! చూస్తున్న వాళ్లు కొందరు కప్పవంక పరిశీలనగా చూసి ఆ తర్వాత అదీ భరించలేక నవ్వుకుంటూ వెళ్ళిపోతున్నారు.

ఇంతలో అయిదారుగురు కుర్రాళ్లు వచ్చారు. అందులో ఒకతను “ఏమండీ, ఇది కప్పా?” అనడిగాడు వసంతవంక చూస్తూ.

“కనపడుతోంది కదండీ!” అంది విసుగ్గా వసంత.

“అవునమ్మోయ్! ఇది బతికే ఉందంటారా!”



మనసిచ్చిన వాడు

"ప్రాణయం కొట్టుకుంటోంది - కొంచెం అలా చూడండి."

"ఛీ, మీరు మన్నలా కోపగించుకోవటం అది [illegible]!"

వసంతకు ఉద్యోగం వచ్చేసింది. ఆ అనుభవాన్ని [illegible] చూడబోతే వయస్సు [illegible] ఉన్నారు!...అయినా [illegible] సమానం ఉండాలి అని—

"[illegible] ఇచ్చాయండి!" అంది.

[illegible] ఒకడు కవ్వసు వయస్సు [illegible] అటూ ఇటూ జరిపి చూశాడు— [illegible] అని.

అంత క్రితం [illegible] విద్యార్థుల్ని [illegible] దీపాలు వెలగటం మొదలెట్టాయి.

[illegible] గట్టుమీద గోల చేయాలన్నట్టు వచ్చిన [illegible]

"[illegible]."

"విన్నావా!" నవ్వాడు ఇంకోడు. గల గల నవ్వుకుంటూ వెళ్లిపోయారు ఇంకోసారి ఉద్ధరించేందుకు!

"ఛీ, ఛీ బ్రూట్స్" అనుకుంది మనస్సులో.

అప్పుడే వచ్చిన వాళ్ళు [illegible] అలాగని తను వాళ్ళని వాళ్లని [illegible]

[illegible] కొంచెం తీవ్రంగా ప్రయత్నించింది. కాని ఫలితం శూన్యం.

[illegible] అబ్బాయి [illegible] అడుగడుగుకీ—అయిన అంతే [illegible] వసంతకు.

వెనక నిలబడి ఇదంతా చూస్తున్న అతను "మీరు మరోలా అనుకోకపోతే నేను [illegible]!" అంటూనే చేతిలోని [illegible]

వసంత అతనివంకా, కవ్వవంకా చూస్తూ నిలబడింది.

ఒక్క నిమిషం పోయాక—

"ఇచ్చేయండి. [illegible] చూడండి" అని [illegible] [illegible]

వసంత హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది!

"చాలా థాంక్సండి" అంది [illegible] వాలుతో.

"[illegible], ఇది మా [illegible] వాటేనా! నేను 'ఎందుకు' చదువుకున్నానో చెప్పండి" అని నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు అతను.

అతను వెళ్ళినవైపే చూస్తూ నిలబడి [illegible] [illegible] వసంత.

సర్వం నెంటుకానక కొట్టింది రమాణి!

ఆశ్చర్యపోయి చూస్తుంది—తనరమాణి లేదు.

"అరె, నా రమాణి [illegible] పోయాడన్న మాట!" అని గుండెలమీద చేయివేసుకుని ఆశ్చర్యపోయింది.

* * *

[illegible] ఒక్క [illegible] వెలిగించి [illegible] వెనక ముఖం ఎర్రగ చేసుకుని అస్తమించాడు సూర్యుడు.

సముద్రపు టలలలోంచి పుడుతున్నట్టుగా పైకి వచ్చాడు చంద్రుడు. చంద్రుడి [illegible] సాధ్యమయినంత భూమిని ఆక్రమించుకోవాలన్న తాపత్రయంలో సముద్రుడు ఎగిరి పడుతూ ముందుకు వస్తున్నాడు.

సూర్యాస్తమయం [illegible] కెరటాలు [illegible] అలలనూ చూస్తోంది వసంత. వాటిని చూసి, వాటిని అనుకరించా అని ప్రయత్నిస్తున్న వమిటనూ, ముంగురులను చేతులతో [illegible] తోంది.

"[illegible] మిస్..." అన్న మాటలు వినబడి ఉలిక్కిపడి వెనక్కి తిరిగింది.

అవాటి ఎగ్జిబిషన్‌లో అతను!

"క్షమించండి, మీ ఏకాంతానికి భంగం కలిగించాననుకుంటాను" అన్నాడు నవ్వుతూ.

వసంతకు తెలియకుండానే ఆమె మనస్సు ఆనందపడింది అతని రాకకు.

"అబ్బే, అటువంటిదేమీ లేదండి. ఒక్కదాన్నీ కూర్చోవాలంటే నాకు విసుగ్గా ఉంది!" అంది నవ్వుతూ.

ఆమెకు దగ్గరగా అతను ఇసుకలో కూర్చుని "అన్నట్టు—మీ పేరు?" అన్నాడు.

"వసంత."

"నన్ను 'శర్మ' అంటారు!"

"శర్మ—గారా!"

ఫకాలున నవ్వాడు. "ఫరవాలేదు మీరు" —అని అంతలోనే సీరియస్‌గా—

"చూడండి వసంతగారూ, ఆరోజున [illegible] మీ రమాణి [illegible] పోయారు. ఇంటికి వచ్చాక తెలుసుకున్నాను నా [illegible]. అప్పుడనిపించింది—మీరు ఎంత బాధ పడ్డారోనని. భద్రంగా జేబులో పెట్టుకుని తిరుగుతున్నాను—కనబడితే ఇచ్చేద్దామని" అంటూనే తీసి అందించాడు.

"థాంక్స్ చెయ్యాలండి—మీ [illegible] ఇంటిలో ఉండి [illegible]."

[illegible] ఇదరికి మాట్లాడేందుకు ఏమీ తోచలేదు. చివరికి అతనే—

"[illegible] అవుతూ ఉంటాను [illegible]—[illegible] విడిచిందాముకు [illegible] ఎగరవేసుకో [illegible] ఇంకో [illegible] [illegible] సమానంగా అన్ని రంగాల్లోనూ [illegible] గర్వకారణమని - [illegible] [illegible], ఏం లాభం. [illegible] [illegible]! [illegible] చాలా [illegible] వసంతా [illegible]!" అన్నాడు బాధగా.

అతనలా దాపరికం లేకుండా మాట్లాడు [illegible] వసంతకు ఎంతో ఆనందమయింది. తలవంచుకుని ఇసకలో గీతలు గీస్తూ.

"[illegible] మీవంటివారు [illegible] భూమి అయినా ఉండి [illegible]. కాని ఇటువంటి అవమానాలు ఎన్ని అనుభవించవలసి [illegible]... [illegible] [illegible], [illegible]" అంది.

"మీరు అవన్నీ [illegible]!"

"అవునండి!"

[illegible] అని ఇది [illegible], ఒకరి గురించి ఒకరు [illegible] తెలుసుకున్నాక ఇద్దరూ లేచి నిలబడ్డారు.

అతను మాట్లాడుతున్నంతసేపూ ఎవరో [illegible] మాట్లాడుతున్నట్లు అనిపించింది వసంతకు. అతని [illegible] అతనిని గురించిన [illegible] - ఆ అమ్మాయికి అతన్ని మరింత [illegible] చేశాయి.

ఇద్దరూ [illegible] నడుస్తున్నారు రోడ్డుమీద...ఎదురుగా [illegible] [illegible] వస్తోంది.

"[illegible]" అంది వసంత.

"కాదు, ఎవరో [illegible]" అన్నాడు శర్మ.

ఒక్కసారి ఉలిక్కిపడి అతనికి దగ్గిరగా జరిగి అతనిచేయి గట్టిగా పుచ్చుకుంది వసంత!

'[illegible]' అంటే ఆ అమ్మాయికి [illegible] భయం.

"ఇటువంటి [illegible] ఒక [illegible] ఎదురవుతే

పిచ్చిగాడు—అమ్మా, భిక్షం పెట్టు తల్లీ. రెండు [illegible] పోయాయమ్మా.

ఇల్లాలు — మా ఇంట్లో లేవు పో.

—[illegible] (ఏలూరు)

ణావుండును" అన్నాడు అతను - మృదువుగా ఆమెచేయి నొక్కి.

సిగ్గుపడి గబుక్కున చేయి లాగేసుకుంది వసంత.

"ఇంత భయమయితే ఎలా వసంతాదేవీ - మీకు వీలుగా ఉన్నప్పుడు మా కాలేజీకి రండి 'ఎనాటమీ థియేటరు' చూద్దురుగాని. మేం బతకటమే కష్టాల మధ్య!" అన్నాడు శర్మ.

వసంతకు కూడా మెడికల్ కాలేజీ చూడాలని చాలా రోజులనుంచీ కోరికగా ఉండటంవలన—

"ఎల్లుండి మధ్యాహ్నం మాకు కాలేజీ లేదండి - అంతా ఖాళీ" అన్నది.

"అయితే తప్పకుండా రండి. మధ్యాహ్నం రెండింటినుంచీ ఒళ్లంతా కళ్లుచేసుకుని మీ కోసం వెయిట్ చేస్తుంటా" అన్నాడు.

శర్మకు ఆ ఘడియ వచ్చేప్పటికి రెండు మూడు యుగాలు గడచినట్టనిపించింది.

మాటిమాటికీ టైము చూసుకుంటూ కాలేజీ బయట నిలబడ్డాడు శర్మ—

ఇంతలోనే రిక్షా వచ్చి ఆగింది.

భూలోకంలోనే ఇంత అందమయిన వాళ్లుంటే దేవతలూ వగైరా ఇంకెంత అందంగా ఉంటారో అన్న సందేహం కలిగింది శర్మకు - రిక్షా దిగుతున్న వసంతను చూసి.

"సారీ, చాలా ఆలస్యమయింది" అంది దిగుతూనే నవ్వుతూ.

"మరేనండి - అయిదు సంవత్సరాలు ఆలస్యంగా వచ్చారు."

"మాట కారులేనే" పకపక నవ్వింది.

శర్మ ఆమెను వెంటబెట్టుకుని లోపలికి తీసుకు వెళ్ళాడు. సాయంత్రం అయిదింటి దాకా అన్నీ వివరంగా చూపించి బయటికివచ్చి—

"రండి కాఫీ తాగుదాం" అంటూ ఆమె వద్దన్నా వినకుండా చేయి పుచ్చుకుని హోటల్లోకి తీసుకువెళ్ళి ఆ తరువాత ఇద్దరూ కలిసి బీచికి బయలుదేరారు.


"చూడండి వసంతగారూ—"

మధ్యలోనే అడ్డుపడి "మీ కొక్కటనవి. మీరు నన్ను అండీ, గిండీ అనకోకండి.-చిన్నవాళ్ళను పెద్దవాళ్ళు గౌరవిస్తే చిన్నవాళ్ళకు ఆయుక్షీణంట!" అంది వసంత.

"అమ్మ బాబోయ్! అయితే ఇచ్చినా అనను లెండి- ఐమీన్ అనను".

కాసేపు మౌనంగా సముద్రంవంక చూస్తూ కూర్చున్నారు.

"మన పరిచయమై ఈ నాటికి పదిహేను రోజులే అయినా- అదేమిటో చాలాకాలం నుంచీ ఆప్తమిత్రులం అనిపిస్తూ ఉంటుంది నాకు. కోపం రాకుండా ఉంటే ఒక్కమాట



చిత్రకారుడు—ఎగ్గోని శ్యామసుందర్ (గుత్తి)

చెబుతాను...రాత్రి నాకు కంటిమీద కునుకు లేదు!" అన్నాడు శర్మ.

బుంగమూతిపెట్టి "ఎందుకో పాపం!" అంది నవ్వాపుకుంటూ వసంత.

ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థం కాలేదు శర్మకు. రాత్రి బట్టీవేసిన మాటలు ఒక్కటీ గుర్తుకురాలేదు. అంతలో గొంతు పూడిపోయింది. మాటలు పెగలలేదు. గబుక్కున ఆమె ఎడంచేయి పుచ్చుకుని "ఇలా ఎప్పుడూ పట్టుకునే అదృష్టం కలిగించవూ వసంతా!" అన్నాడు.

చటుక్కున అతని ముఖంలోకి చూసి తల వంచేసుకుంది వసంత.

తెల్లబోయాడు శర్మ- "తొందరపడ్డా ననుకుంటా!" అన్నాడు కలవరపాటుతో.

"ఊహూ!" మెల్లిగా అంది వసంత.

"అయితే నన్ను కనికరించావా?"

"అదృష్టవంతు రాలిని—నేను" అంది సిగ్గుతో.

దూరాన స్టీమరు 'నిజం' అన్నట్టు కూత కూసింది. సముద్రుడు గలగల నవ్వుకుంటూ వాళ్ళకాళ్ళు కడిగేశాడు. రేడియోలో సన్నాయి ఉచ్ఛస్థాయిలో మోగుతోంది.

"ఏటన్నిటి సాక్షిగా మనం ఒకటి వసంతా!" అంటూ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

అతని భుజంమీద వాలిపోయింది వసంత!

* * *

"నాకీ పెళ్ళి ఒద్దొదినా!"

"అదేనయ్యా - ఎందుకూ! అదే చెడిగే దీనూ." శర్మ ఏమీ మాట్లాడలేదు.

రాధమ్మ నవ్వుతూ-"ఎవరినయినా ప్రేమించావా?" అంది.

సిగ్గుపడి తలవంచుకుని "ఊ" అన్నాడు శర్మ.

"అదా సంగతి!" అని పకపకా నవ్వింది రాధమ్మ.

"మాటమూడా ఇచ్చేశాను వదినా."

"అయితే శర్మా, ఒక అమ్మాయికి మనస్ఫూర్తి ఇచ్చిన మాట తప్పనంటావుగాని నిన్ను పెంచి పెద్దచేసిన మీ అన్నయ్య అవతల పెద్దమనిషికి ఇచ్చిన మాట తప్పాలన్న మాట".

శర్మకు కష్టం కలిగింది "అదికాదొదినా-"

"ఏదయ్యా కానిది? పెళ్లిచూపులకు వస్తామని అవతల మీ అన్నయ్య వాగ్దానం చేశారు కదా-ఇప్పుడు వెళ్ళకపోతే వాళ్ళు నవ్విపోరూ?"

శర్మకు గొప్ప అయిడియా వచ్చింది.

"అయితే వదినా ఒక్క కోరిక. పెళ్ళి చూపులకు వస్తాగాని- మా వాడిని అడిగి చెబుతామని మీరు అనకుండా వాళ్ళకు వెంటనే 'మీపిల్ల మాకు నచ్చలేదు' అని చెప్పేయాలి. నన్నడగ నవసరంలేదు. అప్పుడు నా వాగ్దానం, అన్నయ్య మాటా రెండూ చెల్లుతాయి."

మరిది తెలివికి విస్తుపోయింది రాధమ్మ.

"...అని చెప్పమన్నాడు మీ తమ్ముడు" అంది భోజనానికి తమలపాకులు చుట్టిస్తూ.

"సరే, కానీ తరువాత విచారిస్తాడు— వీడుస్తాడు అని చెప్పకపోయావు" అన్నా రాయన గంభీరంగా.

"పైగా అన్నాడు కదా - మా అన్నయ్య నిన్ను ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు కదా ఒదినా, మరి నన్నలా చేసుకోనీయరేం? అని" అంది రాధమ్మ ముసిముసినవ్వులు నవ్వుతూ.

"ఆల్ రైట్, వాట్ రైట్ — చూస్తాడుగా" అంటూ బిగలబడి ఇంగ్లీషులో నవ్వారాయన.

చూపులకు వచ్చాడన్న మాటే గాని శర్మ కన్నెత్తి ఎవరినీ చూడటంలేదు. గోడలు, వాటికి తగిలించిన ఫోటోలు వీ నిష్పత్తిలో ఉన్నాయో లెక్క కడుతున్నాడు.

(53 పేజీ వ చూడండి)



జీవన గంగ

సూర్యప్రకాశరావు

(గతవారం తరువాయి)

“అంత పిరికిది అయితే ఎలాగ భాయీ. కొంచెం మాట్లాడకుండా రారాదూ!” అంటూ బాబూరావు మల్లిబాబు రెక్క పట్టుకుని లాగబోయాడు.

మల్లిబాబు విదిలించుకుంటూ “అవసరం లేదు. ఎందుకు పిలిచావో చెప్పు చాలు” అన్నాడు చిరాకుగా.

“నీ సంగతి నాకు తెలుసులే భాయీ. నేను అవినీతిపరుడ్నంటావు. అంతేగా. జీవితం అనుభవించాలి తమ్ముడూ. కష్టాలూ వస్తాయి, సుఖాలూ వస్తాయి. అంతమాత్రాన చావకూడదుగా?”

“అందుకే కాబోలు బంధాలు తెంచుకుని పారిపోయావు?”

“ఏడిచింది భాయీ పారిపోక ప్రాణాలు అడుగుతుంటావా? నే నేదో గడ్డి తిన్నానే అనుకో. ఆ గడ్డి ఆ పిల్ల కూడా ఎందుకు తినాలి అని నేనంటాను.”

“నీ దృష్టిలో ఇదంతా జీవితాన్ని అనుభవించటం అంటావు.”

“కాదా మరి.”

‘విడిచిన శోక ఉంది గాని, నీ దారిని నువ్వు పో. నీ ప్రాణానికి గట్టితనం ఎక్కువలే. ఆనాడే పదిమందికీ దొరికి ఉంటే నజ్జునజ్జు చేసి పారేసేవారు. అప్పుడు తెలిసేది ఎంత బాధపడి ఆ పిల్ల రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుందో.”

“నెమ్మదిగా మాట్లాడు భాయీ. నువ్వు తిట్టినా అందంగానే ఉంటుంది. కోపం రాదు. కాని ఎవరయినా వింటే నువ్వన్నంత పని జరుగుతుంది. కొత్త పెళ్ళి కొడుకుని. నాలుగు రోజులపాటు పెళ్ళాం మెళ్ళో పుస్తె పచ్చగా ఉండనీ తమ్ముడూ. అసలు విషయం విను. వచ్చే వారం ఒంగోలులో పెళ్ళి. కట్నం బాగా ఇచ్చారులే. డబ్బు కావాల బాబూ. పిల్లకూడా బాగానే ఉంటుందనుకో.”

“పెళ్ళికి ఆహ్వానించటానికి వచ్చావా?”

“ఆహ్వానించటం ఏమిటోయ్. దగ్గరుండి ఉపకారాలు చేద్దువు. రారాదూ. సరదాగా గడుపుదాం. కాబోయే మామగారికి మనం అంటే మోడల్ భాయీ. నే నుంటే ఆ పరిసరాలకు రాడు.”

“ఇక వెళ్ళవచ్చునా?”

“వస్తానంటావా? రానంటావా?”

“నాకు వీలుపడదు” అని సమాధానం కోసం ఎదురు చూడకుండానే వెనక్కి తిరిగి వచ్చేశాడు మల్లిబాబు.

బాబూరావు పెద్దగా వికటంగా నవ్వి ‘ఇంత భయపడి పోయేవాడివి ఏం జీవితం అనుభవిస్తావు తమ్ముడూ’ అని గట్టిగా ఒక కేకవేసి పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

“ఎవరతను?” అన్నాడు లక్ష్మణరావు.

“బాబూరావు” మల్లిబాబు స్వరం కోపంగానే వుంది.

అదిరిపడ్డాడు లక్ష్మణరావు. “ఆఁ!” అన్న ఆశ్చర్యార్థకం తప్పించి కొంతసేపటి వరకూ అతని నోటమాట రాలేదు.

“మళ్ళీ పెళ్ళి చేసుకుంటున్నాట్ట. పిలవడానికి వచ్చాడు.”

“బాగు బాగు. వస్తానని చెప్పలేకపోయావా? తను చేసిన పాపం ఎలా పరిణమించిందో తెలుసుకున్నాడా?”

“అన్నీ తెలుసు. ఏమిటో జీవితంట. ఆనందం అనుభవించాలిట. వదలండి ఆ విషయం ఎత్తుకుంటే మనకు అసహ్యంగా తయారవుతుంది. వదిలేద్దాం” అన్నాడు మల్లిబాబు.

లక్ష్మణరావు చాలాసేపు ఒంటరిగా ఆలోచిస్తూ ఉండిపోయాడు.

మల్లిబాబు జనాన్ని పరికిస్తున్నాడు. అతనికి ఎప్పుడు బీచికి వచ్చినా ఒకనాటి సంఘటన జ్ఞాపకం వస్తూనే ఉంటుంది. ఒక పిల్ల తప్పిపోయి ఏడవటం, ఆ పిల్లను తల్లిదండ్రుల దగ్గరకి చేరవెయ్యటం, తండ్రిగా ఈ లక్ష్మణరావుగారి సంతోషం... ఆ తర్వాత యూనివర్సిటీ రోడ్డుమీద రెండో పరిచయం. అన్నీ ఒకటి తర్వాత ఒకటిగా మనఃఫలకంమీద తిరిగి పోతూంటాయి.

మల్లిబాబు పక్కకు తిరిగి ‘మీరు ఒంటరిగా ఆలోచించటం అన్యాయంగా ఉంది’ అన్నాడు.

లక్ష్మణరావు తెప్పరిలి ‘అహా! ఏమీ లేదు. డబ్బు ఇంత బలమైన స్థానం జీవితంలో ఎందుకు ఆక్రమించిందా అని అనిపిస్తుంది. ఎంతసేపూ డబ్బుగొడవనే. దీన్నుంచి బయట పడి ప్రశాంతమైన జీవితం అనుభవించాలని ఉంది. నాకు మొదట్నుంచీ అలాంటి కోరిక ఉంది. నాకు సంబంధించినంతవరకూ ఇలాంటి గొడవలు లేవు. కాని నామీద ఆధారపడిన వాళ్ళంతా ఇలాంటి సమస్యలతోనే బాధ పడుతున్నారు. వాళ్ళు తెరిపిన పడితేగాని నేను తెరిపిన పడలేను. అదెన్నాళ్ళలో జరుగుతుందో తెలియటంలేదు. సుగుణమ్మ జీవితం ఒక దారిన పడాలి. మధుసూదనం కుటుంబం స్థిరపడాలి. ఈ పిల్లల చదువులు నిరాఘాటంగా సాగుతాయని గట్టి నమ్మకం చిక్కాలి. రామచంద్రం గురించి దిగులు లేదు. అన్నీ ఒక దారిన పడేవరకూ నిజమయిన విశ్రాంతి ఉండదు. ముఖ్యంగా రాధ పెళ్ళి అవాలి.”

చీకటి పడింది. ఇద్దరూ లేచారు. దీపాల వెలుగులో జనం ఇంకా చేరుతూనే ఉన్నారు.

దారిలో లక్ష్మణరావు కొత్త విషయం ఎత్తుకున్నాడు. ‘ఏమయినా అను బ్రతుకంటే ఈ తరాదివాళ్ళదోయ్. ముఖ్యంగా ఆ ఢిల్లీ ప్రజను చూశాను. ముచ్చటేసిందంటే నమ్ము. నాలుగు రోజులకు ఓ కుంటివాడు అడుక్కుందుకు వచ్చేవాడు. ఇక మరీ వీలు లేకపోతే తప్పించి ఏమాత్రం అవకాశం ఉన్నా ఏదో ఒక చేతిపని చేసుకుని బ్రతుకుతారు వాళ్ళు. నేను ఆశ్చర్యపోయాను తమ్ముడూ. ఒక్క వెదురుతో పాతిక ముప్పయి రకాల వస్తువులు వాళ్ళు తయారు చేస్తారు. అన్నీ అతి చవగ్గా ఉంటాయి. అక్కడ ఉన్నవాడి దగ్గర్నుంచి లేనివాడి వరకూ ఆ వస్తువులే వాడుకుంటారు. రకరకాల బొమ్మలు, ఆటవస్తువులు, గృహోపకరణాలు, బుట్టలు, తట్టలు, కుర్చీలు, బల్లలు, చేతి సజ్జలు, సైకిలుకు తగిలించుకునే సజ్జలు రకరకాలుగా ముచ్చటగా నైపుణ్యంగా తయారుచేసి అమ్ముకుని జీవిస్తారు. వాళ్ళ జీవితంలో బద్ధకం, సోమరితనం అన్నవి నేను చూడలేదు తమ్ముడూ. కష్టపడి సంపాదించు

కుని తింటారు. మన కొందరవాళ్ళు ఒక విషయ శ్రద్ధగట్టిగా అల్లలేరు. అసలు కొనేవాడ్ని ఎలా ఆకర్షించాలో మన వ్యాపారస్తులకేం తెలుసు తమ్ముడూ. మన దుకాణాల్లో అడిగితే జవాబే చెప్పరు. కొట్లో అడుగు పెడితే ఏదో ఒక వస్తువు అంటగట్టందే వాళ్లు వదిలి పెట్టరే! ఏదో ఒకటి పుచ్చుకోకుండా రావటానికి సిగ్గు పడతాం. వెళ్ళగానే లేచిఎదురు రావటం, కూర్చోమని గౌరవించటం, అడిగింది శ్రద్ధగా వినటం, విసుగు లేకుండా చూపించటం, ఇవన్నీ వ్యాపారస్తులకు అవసరం. అడుక్కోవటం ఒక గౌరవమైన వృత్తిగా భావిస్తే ఎలాగ తమ్ముడూ. నేను వాళ్ళపట్ల సానుభూతి లేకుండా మాట్లాడుతున్నానని అనుకోకు తమ్ముడూ. వాళ్ల స్థితిగతులు కూడా నాకు తెలుసు."

ఇంటికి చేరేసరికి రాధ వరండాలో కూర్చుని పుస్తకం చదువుకుంటూంది. సుగుణమ్మ ఆమెపక్కగాకూర్చుని సూదీదారంతో లేసు అల్లుకుంటూంది. జానకమ్మ లోపలపిల్లలకు అన్నాలుపెడుతూంది. రామచంద్రం అప్పుడేవచ్చినట్టున్నాడు చొక్కా విప్పి కొంకికి తగిలిస్తున్నాడు.

కుర్చీలలో ఆసీనులైన ముగ్గురూ మూడు రకాలుగా ఆలోచిస్తున్నారు.

సెలవులు అయింతర్వాత 'ఎమ్.ఏ'క్లాసులో చేరటంగురించి ఆలోచిస్తున్నాడు మల్లి బాబు.

తనకురాబోయే చిన్న ప్రమోషనుగురించి ఆలోచిస్తున్నాడు రామచంద్రం.

రాధ పెళ్ళి గురించి ఆలోచిస్తున్నాడు లక్ష్మణరావు.

రాధ రెండు ఉత్తరాలు తెచ్చి ఒకటి మల్లిబాబుకు ఒకటి లక్ష్మణరావుకుఇచ్చింది.

మల్లిబాబు ఉత్తరం చదివి జేబులో పెట్టుకుని 'రమణ రాసింది. అంతా కులాసాగానే ఉన్నారట. మిమ్మల్ని అడగమంది. అన్నపూర్ణ అక్కయ్య జ్వరపడి ఇప్పుడిప్పుడే కోలుకుంటూందిట. అదీ విషయం' అన్నాడు రాధ నుద్దేశించి.

లక్ష్మణరావు మడిచి జేబులో పెట్టుకుని "ఇంకో మెల్లగా చెబుతావేమిటితమ్ముడూ. అది గొప్ప విషయం అంటాను". గొంతు తగ్గించి "పాపం సుగుణమ్మ ఉందా? ఆమెకు తగని సిగ్గు. వీధి ముఖం చూడని మనిషి. పదిమంది మధ్యా కూర్చోవటమంటేభయం! అలాటి మనిషితో ఎంత తిప్పలో ఆలోచించు. అయినా ఒప్పుకుందిలేపాపం. అసలువిషయం చెబుతున్నాను. ఒంటరిగా కూర్చుంటే అవే జ్ఞాపకాలొస్తూంటాయి; కొత్తమాలో మాటా మంతీ కలుపుతూండు అంటే వింటేనా?" అన్నాడు.

'ఏదో ఇప్పుడిప్పుడే కొత్త భావాలలో పడుతూంది' అంది రాధ.

"జీవితంలో కోల్పోయిన వస్తువు మళ్ళీ తిరిగి రాదు. ఆ నష్టం భరించటం చాలాకష్టం అని ఒప్పుకుంటాను. కాని జీవించాలిగా! రోజులు గడపాలిగా! ఎంత దారుణమయిన సంఘటనయినా ఎంత కాలం బాధపడతాం. కొన్నాళ్ళకు మర్చిపోతాం. కాని జీవించే ఆస్కారం లేకపోతే మటుకు జీవితమంతా దుర్భరం."

'ఇది నిజం' అన్నట్టుగా గడియారం ఎనిమిది గంటలు కొట్టింది.

లక్ష్మణరావు 'అత్తగారు కాశీనుంచి రాసిన ఉత్తరం' అంటూ మల్లి బాబుకిచ్చాడు. మల్లిబాబు ఉత్తరం చదివి 'మీ రొకప్పుడు అన్నట్టు స్వచ్ఛమయిన తెనుగు నుడికారం ఆడవాళ్ళదగ్గరే మిగిలి ఉందండీ' అన్నాడు.

39

మల్లిబాబు ఇంకా గుడివాడనుంచి రాకుండానే లక్ష్మణరావు లక్ష్మమ్మగారిని ఉత్తరదేశయాత్రకు నాలుగొందలు టిక్కెట్టు కొని యాత్రాస్పెషల్లో పంపించేశాడు. ఆఫీసులోవాళ్ల తాలూకు కుటుంబంలో కొంతమంది వెళ్తుంటే వాళ్ళతోపాటు పంపించాడు. ఆవిడసంబరం చెప్పనలవికాదు. లక్ష్మణరావు ఈమాటచెప్పింతర్వాత ఆవిడకు రాత్రీపగలూ అదే ధ్యాస. తను కాశీవిశ్వేశ్వరుని ముందర గంటలు కొడుతూ తన్మయురాలై భక్తకోటిలో కలిసి ప్రార్థనలు చేసున్నట్టూ, గంగలో స్నానం చేస్తున్నట్టూ, జగద్విఖ్యాతి పొందిన తాజ్ మహల్ ముంగు నిలబడినట్టూ, బ్రహ్మకపాలంలో మంచు కొండలు దాటుతున్నట్టూ కలలు కంది. ఒకమారు 'ఏమిటో అమ్మాయి ఆ కాశీలోనో, ఆ బ్రహ్మకపాలంలోనో దేముడు తీసుకుపోతే బాగుండును' అంది.

మరోమారు 'అబ్బే అలా ఎలాగ. ఇంకా రాధమ్మ పెళ్ళి కాలేదు. దాని పెళ్ళి చూసి దాని కడుపునకూడా ఒక కాయ కాస్తే చూసి మరీ పోతాను' అనేది.

మళ్ళీ 'అయినా నా వ్యామోహంగాని అంతా మన చేతిలో ఉందా. ఉండటం వెళ్ళటం ఆ విశ్వేశ్వరుడి దయ. మనఅజ్ఞానం కొద్దీ ఇలా అనుకుంటాం' అనేది.

ఒకడు—నా కిప్పుడు ఇక్కడ ఉన్న వారిలో ఎవరినైనా హత్య చేయాలని ఉంది. కాని పోలీసు కూడా ఉన్నాడని చూస్తున్నా.

వేరొకడు—అయితే పోలీసునే హత్య చేసేయి!

—వి. రామారావు (కాకినాడ)

ఇలా విభిన్నమయిన అభిప్రాయాలతో ఇండి ఎక్కడవరకూ ఆమె కొట్టుమిట్టాడి పోయింది. కూడా గోపీని తీసుకుపోతాననటూ పట్టుపట్టింది గాని 'ఎందుకు. అనవసరం. ఇంకోరెండొందలు ఖర్చు. పైగా వాడి చదువుకూడా పాడవుతుంది' అన్నాడు లక్ష్మణరావు.

ఆవిడ వెళ్ళి ఇరవై రోజులు కావస్తోంది. ఇప్పటికి అయిదారు ఉత్తరాలు వచ్చాయి. తను ఏమేమి చూసిందో అన్నీ వివరంగా రాసింది. బహుశః ఇంకో పెల్లాళ్ళలో ఆమె రావచ్చు.

ఈ పదిహేను రోజుల్లోనూ ఏ విషయం కదుపుదామని లక్ష్మణరావు అనేకమార్లు ప్రయత్నం చేశాడో ఆవిషయం మల్లిబాబు దగ్గర చెప్పనేలేకపోయాడు. బీచ్‌లో ఆ విషయం కదుపుదామనుకున్నాడు గాని అనుకుంటిలాగా బాబూరావు రాకతో వాతావరణం అననుకూలమైపోయింది.

మరోమారు నోటిదాకా వచ్చింది గాని రాధ వచ్చి కూచోవటంతో గొంతులోనే ఆగిపోయింది. ఎప్పుడూ ఏదో ఆటంకం కలుగుతూనే ఉంది. మరొకమారు అనుకునేవాడు "ఇక్కడ తన్నుగురించి తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం లేదూ?" అని.

"పోనీ ఏదైనా హఠాత్తుగా ఒక సంఘటన జరిగితే బాగుండును" అనుకున్నాడు.

అంతే అయింది. ఒకనాడు రాధ అదో మాదిరిగా కనిపించింది. మల్లిబాబు ఆ పూట ఇంటికి రానేలేదు. సాయంత్రం వచ్చి సామాను సర్దుకోసాగాడు.

"ఏమిటోయ్ ఈ వన్యాగమనం?" అన్నాడు లక్ష్మణరావు.

"ఏమీ లేదు. వచ్చిన పని అయిపోయింది. వెళ్తున్నాను" అన్నాడు మల్లిబాబు.

లక్ష్మణరావు కంగారుగానే "అసలు ఏం జరిగిందో చెప్పు" అన్నాడు.

మల్లిబాబు మెలవంగా నవ్వుతూ "మీరు దేనికి కంగారు పడతారు? దెబ్బ తగిలింది. మీరంతా ఇక్కడికి చేర్చి కుదిర్చారు. ఇక ఎన్నాళ్ళు ఇక్కడ ఉంటాను? నారూమ్‌కు నేను పోతాను" అన్నాడు.

జానకమ్మకూడ అడ్డుపడి నాలుగుమాటలు చెప్పింది. "అదికాదు నాయనా! ఆ రూములో ఉండేబదులు ఈ రూములోనే ఉండరాదూ. ఇక్కడ్నుంచి అక్కడికి అక్కడ్నుంచి ఇక్కడికి తిరగటం దేనికి?" అంది.

రాధ లోపల్నుంచి బయటికే రాలేదు. ఆమె గంభీరంగా కిటికీ వార పుస్తకం చదువుకుంటూ కూర్చుంది.

మల్లిబాబు ఎవరు ఎన్నివిధాల చెప్పినా ఆగలేదు. వెళ్ళిపోయాడు.

"అత్తగారు ఇంకొద్ది రోజుల్లో వచ్చేస్తున్నారు కదూ. అందుకని వెళ్ళి ఉంటాడు అని అంతా అనుకున్నారు."

జీవనగంగ

రాత్రి భోజనాలదగ్గర జానకమ్మ రాధ పెళ్ళి ప్రసక్తి తీసుకొచ్చింది.

లక్ష్మణరావు అన్నాడు "అన్నీ జరగాలి! అలాగే అదీ జరుగుతుంది. ఏమీ కంగారు పడొద్దు" అని.

"అసలు వరాన్వేషణ సాగుతోందా?" అంది జానకమ్మ.

"ఆ విషయం రాధను అడుగు చెబుతుంది" అన్నాడు లక్ష్మణరావు.

జానకమ్మకిఅర్థంకాక మామూలుగా నవ్వేసింది.

"అప్పుడుగాని మీరు గమనించారో లేదో రాధ మూడు రోజుల్నుంచీ అదో మాదిరిగా ఉంటూంది" అంది జానకమ్మ.

"పెళ్ళీడుకొచ్చిన ఆడపిల్లలకు అది సహజంలే" అన్నాడు లక్ష్మణరావు.

"పోండి. మీరు మరీను. అంతా వేళాకోళం" అని జానకమ్మ ఇక ఆ ప్రసక్తి పొడిగించలేదు.

40

లక్ష్మమ్మగారు అనుకున్నట్టుగా నెమరొక మాసం గడచిం తర్వాత యాత్ర పూర్తి చేసుకుని తిరిగివచ్చారు. ఫలానారోజున వస్తున్నానంటూ ఆమె రాసిన ఉత్తరం కొద్ది ఆలస్యంగా ఆ రోజునే అందింది. లక్ష్మణరావు ఆఫీసునుంచి నేరుగాస్టేషనుకువెళ్ళి పోయాడు. బండి గంట పైగానే ఆలస్యం అయింది.

బండివాడితో లక్ష్మణరావు ఇంటి గుర్తు చెబుతుంటే "అదేమిటి నాయనా! కొత్త ఇంట్లో గృహప్రవేశం అయిపోయిందా" అంది లక్ష్మమ్మగారు ఆశ్చర్యంగా.

"అప్పుడే అంత ఆశ్చర్యపడిపోతే ఎలా. కొంత దాచుకోండి" అన్నాడు లక్ష్మణరావు నవ్వుతూను.

"అయితే నాయనా ఎవరెవరు వచ్చారు. ఎలా జరిగింది. వివిటో చెప్పు. చూడకపోయినా విని ఆనందిస్తాను" అన్నారు లక్ష్మమ్మగారు బండిలో కూర్చుని.

లక్ష్మణరావు ప్రతిమాటకూ నవ్వుతూంటే "నీ బుద్ధి గొప్పది నాయనా. లేకుంటే కడుపునపుట్టినవాడికి మధుసూదనానికి ఈ మంచి ఆలోచన వచ్చిందా? నీ పుణ్యమా అని కన్నుల పండువులా దేశం చూసి వచ్చాను" అని ఆమె యాత్రా విశేషాలన్నీ ఏకరువుపెట్టసాగింది.

బండి మిట్టలూ పల్లాలూ దాటి మెల్లగా పోతూంది. చీకటి పడింది. దీపాలు వెలిగాయి.

"ఆ తాజ్ మహలుఉందినాయనా. అద్భుతం అనుకో. దాన్ని వర్ణిస్తుంటే నోరు అవులించి అలావింటూఉండిపోయాను. అప్పడాలుఒత్తుకొందుకు ఒక్క సానలాంటిదికొంటే మూడు రూపాయలు పుచ్చుకున్నారు. అదీ పాలరాయితో నేచేశారులే. అలాంటిది అంతపెద్ద కట్టడం పాలరాయితో చేశారు. ఎంత డబ్బో! ఎంత డబ్బు" అంటూ ఆమె ఆశ్చర్యంగా చెప్పసాగింది.

లక్ష్మణరావు ఉత్సాహంగా వింటున్నట్టుగా ఊఁ కొడుతున్నాడు.

బండి కొత్తఇంటిముందు ఆగింది.

లక్ష్మణరావు గుండె దడదడలాడింది.

లక్ష్మమ్మగారు మెల్లగా తలుపు తెరుచుకుని లోపలికి అడుగు పెట్టగానే 'అమ్మ వచ్చింది' అంటూ అంతా చుట్టూ మూగిపోయారు.

లక్ష్మణరావు బండిబాడుగఇచ్చేసి లోపలికి వచ్చేసరికి మల్లిబాబు రాధ ఒకరిపక్కనఒకరు నిలబడి పాదాభివందనంచేస్తున్నారు.

'ఆశీర్వదించండి' అన్నాడు లక్ష్మణరావు. లక్ష్మమ్మగారు వణుకుతున్న చేతులతో ఇద్దర్నీ లేవనెత్తి "వెయ్యికాలాలపాటు సుఖసంపదలతో, పిల్లా పాపాలతో హాయిగా జీవించండి" అని ఆశీర్వదించారు.

అందరి ముఖాలూ వికసించాయి.

"మరోకజంటను కూడా ఆశీర్వదించండి."

రామచంద్రందంపతులు ఆమెముందు నిలబడ్డారు. వారినమస్కారాలను కూడా అందుకుని ఆశీర్వదించి 'కొత్తఇల్లు కట్టుకున్నారుగా. రండి. మీ దంపతులు కూడా రండి' అన్నారు లక్ష్మమ్మగారు.

జానకమ్మ చెయ్యిపట్టుకుని లక్ష్మణరావు ఆమెముందువంగి పాదాభివందనం చేస్తుంటే తలుపువారనిలబడ్డ మధుసూదనం సుభద్రమ్మ భర్తపక్కన నిలబడ్డ జానకమ్మ, తల్లిపక్కనే కూర్చున్న రామచంద్రం, మల్లిబాబు, రాధ అప్రతిభులై ఒకరిముఖాలు ఒకరు చూసుకున్నారు.

మల్లిబాబును దగ్గరకు తీసుకుని, కొత్త కోడలి చిబుకాన్ని ముద్దుగా గిల్లి సుభద్రమ్మ ముంగురులు ప్రేమగా సవరించి పెళ్ళివారిని పలకరించి లక్ష్మణరావు దగ్గరికి వచ్చి 'నాకు మంచిశాస్తి జరిగిందినాయనా' అంది.

అతను తల వంచుకున్నాడు.

భోజనం చేస్తూ "ఈ లక్ష్మణరావుఉన్నాడు చూచారూ ఇంతటివాడని అనుకోలేకపోయాను. జానకమ్మపక్కగా పెళ్ళిపీటలమీదకూర్చున్నాడు. ఈఅల్లుడు నాకూతురికితగినవాడేనా అనుకున్నాను. డబ్బు నారెండుకళ్ళూకప్పేసింది. ఈనాడు అతన్ని తల్చుకుని గర్వపడుతున్నాను" అన్నారు లక్ష్మమ్మగారు.

అందరూ ఆమె కంఠం చుట్టూతా చూస్తున్నారు.

లక్ష్మణరావు బయటనుంచి వస్తూ "ఈ ఆనందంలో పాలు పంచుకునే వాళ్ళు ఇంకా ఉన్నారు. రేపే మీ దంపతులిద్దరూ గుడివాడ వెళ్లరండి" అన్నాడు మల్లిబాబునుద్దేశించి.

భోజనం అయి పందిట్లో కూర్చున్నారంతా. అరుగుమీద కిటికీవార పడుకున్న ఒకాయన పెద్దగా కలవరిస్తున్నాడు. "డబ్బు కష్టపడితే వస్తుందిటండీ. బుర్ర ఉపయోగించి ఒక్క వ్యవహారం నడపాలి. లక్షలు రావాలి. అదృష్టం అంటే అది" అంటూను.

లక్ష్మమ్మగారు ఆశ్చర్యపోతుంటే 'కొత్త కోడలు తాతగారు' అన్నాడు లక్ష్మణరావు.

'చుట్టుపెంట వ్యవహారం తేలాలి. కాసులు గలగలలాడాలి' అంటున్నాడాయన.

"పరంధామయ్యగారని బెజవాడలో మనింట్లోనే అద్దెకుంటున్నారు. ఆయన మనుమరాలూ, ఇక్కడ నేను చూసి నిశ్చయంచేసిన ఈ పెళ్లికూతురూ ఒక్కరే అని ఈ పెళ్ళిలో తెలిసింది. మా అమ్మాయిని చేసుకోండి అని ఆయనా, మా మనవరాల్ని చేసుకోండి అని పరంధామయ్యగారూ ఒత్తిడి తెచ్చారు. చివరికి పెళ్లికూతురు ఒకతే" అన్నాడు లక్ష్మణరావు నవ్వుతూను.

పరంధామయ్యగారు ఇంకా కలవరిస్తూనే ఉన్నారు. అంతా పగలబడి ఒక్కసారి నవ్వటంతో అదిరిపడి లేచి కూర్చుని ఆయన అందరివైపూ వింత చూపులు చూడసాగారు.

దూరంగా గూడ్సుబండి రొప్పుతూ జీవిత భారంలా బోగీలను ఈడ్చుకుపోతోంది.


ఆముచ్చటా ఈముచ్చటా చెప్పుకుని అంతా నడుములు వాల్చారు.


రాధ కిటికీవారగా నిలబడి మల్లిబాబు చల్లనిచేతులు నుదుటిమీద ముంగురుల్ని సరిచేస్తుంటే ఆకాశంలో మేఘాలను చాటు చేసుకుని తొంగితొంగిచూస్తున్న చందమామను చూస్తూ 'నేను చాలా అదృష్టవంతుడ్ని' అని మల్లిబాబు క్రితంరోజు అన్నమాటకు జవాబు చెబుతూ "ఒక మంచి ఇల్లాలిని సంపాదించుకోగలగటంలో అంత విశేషం లేదు. కాని ఒక మంచి భర్తను సంపాదించుకోగలగటమే అపూర్వమైన విషయము. మగవాడు ఈ విషయంలో ఎప్పుడూ అదృష్టవంతుడే అనుకుంటాను. కాని స్త్రీలలో అలాంటి అదృష్టవంతులు అరుదుగా ఉంటారు. నేను ఒక స్త్రీ ఒక పురుషుడికి ఇచ్చే గౌరవాన్ని తిరిగి ఆమె పొందుతూన్న గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని చెబుతున్నాను. మీముందు ఈ స్థానం నాకుంటే కాదు. ఏ స్త్రీ అయినా మీనుంచి ఒకేవిధమైన ఆదరణ, అభిమానం, గౌరవం, ప్రేమ పొందగలదు. స్త్రీగా నా ప్రత్యేకత చెప్పుకోతగింది కాదు. కాని మగవారిలో మీ ప్రత్యేకత చెప్పుకోతగినది. అందుకు మీరు కాదు. అదృష్టవంతురాల్ని నేను" అంది.

'అవును నువ్వుచెప్పింది నిజం' అన్న అర్థమయిన జవాబు మల్లిబాబువైపునుంచి వచ్చింది.

(అయిపోయింది)







కోడలికి కథతెచ్చిన ముప్పు

'పోస్టు' అన్న కేక వినటంతోనే, చేతిలో పని వదలిపెట్టి, వాకిట్లోకి పరుగెత్తింది సుమిత్ర.

రెండు మూడు కార్డులు, ఒక కవరుతో పాటు, వారపత్రిక కూడా ఒకటి ఇచ్చి వెళ్ళాడు పోస్టుమన్.

పత్రిక పోస్టులో వచ్చేసరికి ఆశ్చర్యపోయింది సుమిత్ర. 'ఇదేమిటి? పత్రిక పోస్టులో ఎందుకు వచ్చింది. తమకు ఎవరూ పంపేవారు లేరే! మరి ఎందుకు వచ్చింది. తనకు తెలీకుండా ఆయనగారు పత్రికకు చందా కట్టలేదు గదా! అయ్యో అంత మాత్రం కూడానా? ఎంతసేపూ ఆ ఆఫీసు కాగితాలే ఆయన ప్రపంచం, ఇంట్లో ఉన్న కాస్సేపైనా, ఒక మంచీ, మాటా, పలుకూ ఏమీ లేదు. ఆ సమయం ఆ ఫైల్సులో మునిగిపోవటమే ఆయనకు పరమానందం. తను ఆ మాగనోము భరించలేక, "ఏమండీ! కాస్త ఏవైనా పుస్తకాలు రెండు తెప్పిద్దురూ, మరీ ఏమీ తోచటంలేదు" అన్నది.

ఎస్. ఎస్. ప్రసూన

"ఆ! అదొక్కటే తక్కువ, ఉన్న పనే చేసుకోటానికి తీరుబడి లేదంటావు, ఇంక పుస్తకాలు ఎందుకూ దండగ. ఈ ఆడవాళ్ళకు డబ్బు ఏవిధంగా ఖర్చు పెట్టుదామా అన్న ఆలోచన తప్ప ఇంకోటి తోచదు" అని ఒకటికి నాలుగు చదివి తన నోరు మూయించారు. అలాంటిది, తనకు తెలీకుండా చందా కట్టారనుకోటమే హాస్యాస్పదం, మరి పత్రిక ఎట్లా వచ్చింది? ఆలోచిస్తూ పేజీలు తిరగవేస్తున్నదల్లా, ఒకచోట హఠాత్తుగా ఆగిపోయింది సుమిత్ర. చక్కని బొమ్మతో అచ్చయిన కథ, క్రిందుగా తన పేరు చూసి విస్మితురాలైంది. మొదట్లో ఎవరోలే అనుకున్నది. కానీ ఇంటిపేరు కూడా తనదే నయ్యె, కాదనుకునే దెట్లా? మరి తను వ్రాయందే తన పేరుతో ఎట్లా పడింది. అయినా కథేమిటో చూద్దామని చదవటం మొదలుపెట్టింది.

మొదట్లో ఆశ్చర్యంగా ఉన్నా, రాను, రాను కథ మంచి బిగువైన సన్నివేశాలతో కుతూహలాన్ని రేకెత్తిస్తూ రఘురీ వేగంతో సాగింది. సగం చదివేసరికి, ఒక్క కుదుళ్ళు కుదిపినట్లుగా ఆగిపోయింది. మనస్సులో ఏదో మెరుపు మెరిసినట్లయి, చక్రాలంతలేని కళ్ళు మరింత విశాలమయి కథవేపు తదేకంగా చూస్తోంది. నిజమే! తను వ్రాసిందే ఈ కథ, ఆనందాశ్చర్యాలలో ఉక్కిరి బిక్కిరై పోయింది. గతస్మృతులన్నీ కళ్ళముందు గిరగిరా తిరిగినయ్యి. దాదాపు రెండు సంవత్సరాల క్రిందట, తన పెదనాన్న కొడుకు మురళి ఇక్కడ బి. ఏ చదువుకుంటూండేవాడు. మురళికి చదువుమీదకన్న, కవిత్వం మీద ఎక్కువ మోజుగా ఉండేది. ఎప్పుడూ ఏదో వ్రాస్తూనే ఉండేవాడు, కానీ పాపం అతని కష్టానికితగ్గ ఫలితం ఉండేదికాదు. వ్రాసిన కథలన్నీ సురక్షితంగా అతనివద్దనే ఉండేవి. అతను విసుగు, విరామం లేకుండా వ్రాసిన ప్రతి కథా పత్రికలకు పంపటం, అవి మూడోనాటికి తిరిగి రావటం పరిపాటి అయిపోయింది. అయినా మురళిలో నిరుత్సాహం గోచరించేది కాదు. పైగా, మహా రచయితలందరూ మొదట్లో ఇల్లా నిరాదరింపబడినవారేనని, తనకు కూడా ఎప్పటికయినా వారి పక్కన చోటు లభించకపోదని వెర్రి ధైర్యంతో వ్రాస్తూఉండేవాడు. తనకు మాత్రం మురళిని చూస్తే జాలిగానూ ఉండేది, నవ్వుగానూ ఉండేది. ఒకసారి మురళితో వాదిస్తూ, ఇల్లాటి చెత్తకథలు ఏ ఆడపిల్లయినా ఎడంచేత్తో వ్రాసిపారేసుందని అతనితో పవాలు చేసింది. అతనూ తనూ పందెం వేసుకుని చెరోకథ వ్రాసి పత్రికకు పంపారు. మురళి కథ మూడోనాటికల్లా అతనివళ్ళో వాలింది. తన కథ తిరిగి రానూలేదు, అచ్చూ అవలేదు. ఏ సమాచారం తెలీక, నిరుత్సాహపడిపోయింది. ఎప్పటికయినా ప్రచురణ అవుతుందేమోనని కొన్నాళ్ళు ఆశతో ఎదురు చూసింది. తరువాత, తరువాత ఆ సంగతి ఇద్దరూ మర్చిపోయారు. మురళి ఇక్కడి నుంచి వెళ్ళిపోతూ, తనకు కూడా రచనా పిచ్చిని కాస్త అంటగట్టి వెళ్ళాడు. ఆ ఉత్సాహంలో తను ఏవేవో కొన్ని రచనలు చేసినా మొదటి కథ మొట్టిన మొట్టులో, తక్కినవి తిరిగి పంపాలనే ఉత్సాహమే కలగలేదు. అవి పంపటం, కర్మంజాలక తిరిగివస్తే కలిగే పరాజయం, వీటన్నిటికన్నా పంపకుండా తన దగ్గరే ఉంచుకుంటే అదో తృప్తి, అని తనను తాను ఊరడించుకున్నది.

కాలచక్రంలో రెండు కాలెండర్లు నలిగిపోయాయి. సంసారపు బరువు బుజాలమీద కెక్కి కూర్చుని కదను తొక్కేసరికి అన్ని సరదాలూ అడుగున పడిపోయాయి. మళ్ళీ ఇన్నాళ్ళకు మరుగుపడిన మమతలన్నీ వెలికి తీసుకువచ్చింది కథ. నిజంగా ఇది తను వ్రాసిందే, సందేహంలేదు. అందులో ప్రతి సన్నివేశమూ తన కల్పితమే, ఎంత అందమైన కథ! ఆ కథ సంగతే తను మర్చి

పోయాక ఇస్తానన్నారు. ఇది అచ్చుకావటమే ఆశ్చర్యంగా ఉన్నది. ఆలస్యం అయితేనేం గాక, తన ప్రథమ ప్రయత్నం వృథాకాలేదు. ఆనందంతో, గర్వంతో కళ్లు మిలమిల లాడి నయ్యి. పదే పదే కథ చదువుతోంది. పది సార్లు పేరు చూసుకుంటోంది. అవ్యక్తమైన అనుభూతిలో తేలిపోతోంది సుమిత్ర.

ఆయన ఇదిచూసి ఏమంటారో! తన మేధాసంపత్తిమీద విపరీతమైన అల్పభావం ఆయనకు. మరి ఇది చూశాక తన భావాన్ని తప్పకుండా మార్చుకుంటారు. పైగా తనను ఎంతగానో అభినందించి, ముందు ముందు, ఇంకా మంచి మంచి రచనలు చెయ్యటానికి తగినంత ప్రోత్సాహాన్ని కూడా ఇస్తారు. ఈ కబురు ఆడపడుచు శారద కూడా తెలపాల్సిందే. ఆ [illegible] తన చదువు సంస్కారాల్ని గురించి కించపరుస్తూ ఉంటుంది. ఇప్పుడేమంటుందో చూడాలి.

సుమిత్ర హృదయంలో ఆనందపు కెరటాలు ఉవ్వెత్తుగా లేచి పడుతున్నయ్యి. ఇల్లంతా బొంగరంలాగా తిరుగుతున్నది. చేసిన పనే చేస్తున్నది. నిముష నిముషానికి పత్రిక చూస్తోంది. అందులో తన పేరు చూసుకుని సంతోషంతో పరవశించిపోతోంది. ఆయనగారు ఇంకా ఆఫీసునుంచి రాలేదూ అని తొందరపడుతోంది. ముందుముందు ఇంతకంటే మంచి కథలు వ్రాయాలని, అప్పుడే కొత్తకథలకు ప్లాటు ఆలోచించుకుంటోంది. ఉత్సాహం వసంతఋతువై, కోరికలు కొత్త చిగుళ్ళు తొడిగేయి.

తను ప్రథమ రచన అచ్చయిన రోజున కలిగే ఆనందం ప్రతి రచయితకూ అనుభవైకవేద్యమే. ఇతరులు ఆ ఆనందాన్ని ఊహించలేరు. తను కల్పనలన్నీ ధారపోసి సృజించిన రచన అత్యుత్కృష్టమైనదిగానీ, పేలవమైనదిగానీ, తరతమభేదాలు లేకుండా సృష్టికర్తకు అపూర్వానందాన్ని సమకూరుస్తుంది. సుమిత్ర ఊహలు గాలిలో ఊలిపికాగితాల్లాగా తేలిపోతున్నయ్యి.

* * *

ఆనందపుటలల్లో తేలిపోయిన సుమిత్ర కాలగమనాన్ని గమనించలేదు.

“అమ్మాయ్! ఏ ఉప్పులాయి నూలా, ఇదేమన్నా [illegible] బుద్ధులా అంటు. కొంచెం చేసి చెల్లవిగదా! ఆ మాత్రం [illegible], భయమూ ఉండక్కరలా. ప్రొద్దువాలిపోయింది గదా! ఇంకా వడ్డక్కర్లేదో, మగవాళ్ళకి ఆకలేస్తే ఏమిటీ చదువులు! మారోయ్యాకాలా! మా రోజుల్లో ఇలా ఎరుగున్నామా! అత్తంటే అదురు, ఆడబిడ్డంటే బెదురూ, కనీసం పిల్లల తల్లి అయినా కాలేదు. ఈ రోజుల్లో [illegible], [illegible] ఇక ఆ [illegible] అనుక్కుతినాల్సిందే!”

[illegible] ఇచ్చిన అత్తగారి

కోడలికితెచ్చిన ముప్పు

పంచాంగం విప్పటంతోనే ఉలిక్కిపడి లేచింది సుమిత్ర.

కుంపటి వెలిగించి, ఎసరుపెట్టి, బిందె తీసుకుని బావిదగ్గరికి వెళ్ళింది. నూతిలో నీళ్లు నిశ్చలంగా ఉన్నయ్యి. నీళ్ళల్లో తన ప్రతిబింబం నవ్వినట్లయింది. “నవ్వూ, నవ్వూ, నవ్విన నాపచేనే పండిందట. ఇహ చూసుకో మన ప్రతిభ. పత్రికలన్నీ మ్రోగిపోవాల్సిందే” అనుకుంటూ గర్వంతో గభాల్న చేదనూతిలో వేసింది. ఆ చప్పుడికి బాదంచెట్టుమీద ఉన్న పిట్టలు కిచకిచ మంటూ ఎగిరిపోయినయ్యి.

అప్పుడే దొడ్లోకి వస్తున్న శారద “కట్టెయ్యవమ్మా గున్నాన్ని. నీ అదిరిపాటంతా ఆ చేదమీద చూపించకు. రోజూ చేద కొనటానికి మీ పుట్టింటివాళ్ళిచ్చిన ఆస్తి ఇక్కడ మూరిగిపోవటం లేదు” అంటూ దగ్గరగా వచ్చి, “అయితే వదినా తమరింత ప్రయోజకులని మా కిదివరకు తెలియదమ్మా! నువ్వేమన్నా తెలివి కలదానివి అయితే కావచ్చుగానీ, మానమర్యాదలు నడివీధి కెక్కించకు. నీకు పుణ్యం ఉంటుంది” అని తనఆడబడుచు అధికారాన్ని ఒక్క చూపులో విసిరి, గిరుక్కున లోపలికి వెళ్లింది.

తెల్లబోయి చూస్తున్న సుమిత్ర అంతలోనే తెప్పరిల్లి మ్లానవదనంతో నీళ్ళబిందె తీసుకుని వంట ఇంట్లోకి వెళ్లింది. పొద్దుట్నించీ తను అనుభవించిన ఆనందానికి, ఆడబిడ్డ మాటలు విఘాతం కలించినట్లుగా ఫీలయింది. ఎంతయినా ఆడబిడ్డగదా! వదినగార్ని ఎల్లా మెచ్చుకుంటుందిలే! అని సరిపుచ్చుకుని, పనిలో నిమగ్నురాలైంది.

హాల్లో శారద వాళ్ళమ్మగారితో అంటోంది:

“అమ్మా! చూశావుటే నీ కోడలు ఘనకార్యం! మిడిమిడి జ్ఞానంతో ఏదో కథ వ్రాసింది. రాసింది రాసినట్టుండక అందులో అంతా నా స్నేహితురాలు పార్వతి గురించే వ్రాసింది. [illegible] ఏమైనా తలతిక్క

మనుమడు — తాతయ్యా రేపు నా పుట్టిన రోజు.

తాత — అన్నట్టు నేను పుట్టిన రోజూ అదేరా.

మనుమడు — అయితే మనం ఇద్దరం కవల పిల్లలమా, తాతయ్యా?

— కుమ్మగంటి భాస్కర్ (నరిసీపట్నం)

గాలా వద్దా! ఆ అమ్మాయి నైలాను చీరెలు కట్టుకుంటేనూ, లిప్ స్టిక్కులు వేసుకుంటేనూ, ఈవిడగారి సొమ్మేంపోయింది? ఆ దిక్కుమాలిన రాతలు రాయకపోతే ఎవడేడిచాడు? సాయంత్రం కాలేజీనుంచి వస్తూ, ఇల్లా వాళ్ళ వాకిట్లో అడుగు పెట్టానో లేదో, పద్మ, పార్వతి నలుగురూ చుట్టుముట్టి, ‘ఏమ్మా! ఒక్క పార్వతినే పత్రికలోకి ఎక్కిస్తే తృప్తిగా లేదేమో, మమ్మల్ని గురించికూడా మీ వదినతో చెప్పి వ్రాయించకపోయావూ?’ అని నాలుగు మాటలూ అన్నారు. నా తల భూమిలోకి వంగిపోయిందంటే నమ్మ” కొరస్వాయిలో అంటోంది.

అంతలో అత్తగారు చరచర వచ్చి, “అవునే సుమిత్రా! నీకిదేం దుర్బుద్ధి! నీ పనేదో నువ్వు చేసుకుని గుట్టుగా ఉండక ఆ దిక్కుమాలిన రాతలేమిటే? వంటఇంట్లో కూర్చునేదానివి నీకెం? చేసేపని చల్లగా చేసి ఊరుకున్నావు. నలుగుర్లో తిరిగే పిల్ల గదా! దాని పరువేమన్నా ఉండాలా! అయినా దాని స్నేహితురాలిగోలి నీకెందుకు? వాళ్ళ అంతరమేమిటి, మన అంతరమేమిటి? వాళ్ళను విమర్శించగలిగేంతదానివి అయ్యావుగా! కాదు రానీ, నీ వేషాలేమిటో కనుక్కుంటా. అదుపు, ఆజ్ఞ లేకపోతే అడుక్కుతిని పోవాల్సిందే” [illegible] అత్తగారు.

తలొంచుకుని బంగాళాదుంపలు తరుగుతున్న సుమిత్ర కళ్లల్లో కొత్త మొయిళ్ళు క్రమ్ముకున్నయ్యి. నీళ్ళు చల్లిన పాలపొంగు లాగా ఉత్సాహమంతా చల్లారిపోయింది. ఇక వారు వచ్చాక ఇంకెంత గొడవ జరుగుతుందో నని భయపడుతోంది.

తనువ్రాసినకథలో విచ్చలవిడిగా తిరిగే పార్వతిపాత్ర ఉన్నమాట నిజమే! కాని శారద స్నేహితురాలు పార్వతినే దృష్టిలో ఉంచుకుని, ఆపాత్ర చిత్రీకరణ జరగలేదు. అసలు శారద స్నేహితురాల్ని తను చూడను కూడాలేదు. అయినా ఇది ఎన్నో రోజుల క్రిందట వ్రాసినకథ. కాని తనమాట నమ్మేదెవరు!

ఏదో విధంగా తనను కించపర్చటానికి ఇదో సాకు దొరికింది. అంతకంటే ఏమీ లేదు. ఈపాడుకథ అచ్చుకాకపోయినా బాగుండేది. దుమిలిపోతోంది సుమిత్ర.

మరది సత్యం, సుడిగాలిలాగా దూసుకు వచ్చి. ‘ఘనతవహించిన శ్రీ శ్రీ శ్రీమతి వదినగారూ! మీకివే మా అభినందనాలు, చాలా పేలవంగా, ఇంత గొప్పగా ఉన్న కథ నేనింతవరకు చదవలేదనుకుండి. అవును గాని వదినా, మీ మీద ఈకథ ఎవరు వ్రాసిపెట్టారో తెలుసుకుని సంతోషించాలని ఉదివుడే ఆశయం” అంటూ, తనంత విట్టీగా మాట్లాడినందుకు తనకు తానే అభినందించుకుని భుజాలుఎగరేసి నవ్వాడు.

సుమిత్ర ఏమీ జవాబు ఇవ్వదల్చుకోలేదు. ఈరోజు జరిగిన ఆశాభంగం జీవితంలో మరుపురానిది. వచ్చే కన్నీళ్ళను ఆపుకుంటూ, బాబిగాడు లేచి ఏడుస్తుంటే ఉయ్యాలదగ్గరకి వెళ్ళింది. నాన్నా నువ్వయినా అమ్మను అర్థం చేసుకుంటావు కదూ! అంటూ చిట్టి పాపను గుండెలకు అదుముకున్నది.

"అమ్మా! నీబాధ నాకు తెలుసునమ్మా' అన్నట్లుగా, చిన్ని చిన్ని చేతులతో తన చెంపలు రాస్తూ తనకళ్ళల్లోకి చూసి చూసి నవ్వు వొలకపోశాడు పాపాయి!

పొంగులువారిన మాతృత్వంలో అన్ని ఆవేదనలు అణగిపోయాయి.

భోజనాలదగ్గరకూడా శారద ఏదో అంటూనే ఉన్నది. వంటకాలు బాగులేవని అత్తగారు సణుగుడు. "వదినా! తమరు అస్తమానం ఆ చెత్తపుస్తకాలు చదవటం, అంతకన్న చెత్తకథలు వ్రాయటం మానివేసి, పాకశాస్త్రాన్ని బట్టీపట్టారంటే, కాస్త మమ్మల్ని బతికించినవారవుతారు," అని మరది సత్యం వ్యంగ్యసమ్మిళితమైన హాస్యపు విసురు; వీటన్నిటికి సుమిత్ర అతీతంగానే ఉండిపోయింది. మూర్తి మాట్లాడకుండా భోంచేసి వెళ్ళిపోయాడు. అన్నయ్య తన తరఫున వకాల్తా పుచ్చుకోనందుకు శారద ఉక్రోషపడ్డా, వదిననుకూడా సమర్థించలేదని తృప్తిపడింది.

* * *

"సుమిత్రా!" పిల్చాడు మూర్తి.

భర్త పిలుపు విని, పక్కలు సర్దుతున్న సుమిత్ర తలెత్తి చూసింది. ఆ కళ్ళల్లో కెంపు జీరలు చూసి ఉలిక్కిపడింది.

ఏమిటన్నట్లు, మౌనంగానే చూసి మూర్తి దగ్గరికివచ్చి నిలబడింది.

"మువ్వాకథ అల్లా ఎందుకు వ్రాశావు?"

....

"వ్రాశావే అనుకో, అయినా తాసిల్దారుగారి అమ్మాయి పార్వతి ప్రసక్తి ఎందుకు రావాలి? వాళ్ళకు కోపం వస్తే ఏమైనా చెయ్యగలరు. మనఅంతస్థు ఏమిటో ఆలోచించే వ్రాశావా?"

సుమిత్ర మనస్సు చిన్నబోయింది. పొద్దున్నుంచీ తను అనుకున్నదేమిటి? ఆడబిడ్డ, మరది కాకపోయినా, భర్తఅయినా తనను ఎంతో అభినందిస్తాడని ఉవ్విళ్ళూరింది. కానీ చివరికి ఇల్లా అందరి ముందూ ముద్దాయిలా నిలబడాల్సివచ్చింది. ఎప్పుడో సరదాగా ఏదో కథ వ్రాయటం, అది చీకట్లో మగ్గిపోయి చివరికి ఎట్లాగో వెలుగులోకి రావటం, దాన్ని గురించి ఇంతదుమారం లేవటం, సుమిత్రకు ఇదంతా కలలాగా కన్పిస్తోంది. చెనవది ఒక్కకథను గురించి ఇంతగొడవ జరగటమేమిటి? తెల్లారి లేచిందగ్గరినుంచీ అనేకమైన కథలు, వ్యాసాలు చదువుతూంటాం. అందులో కొన్ని

పాత్రలు. అక్షరాలా మనల్ని పోలిఉంటయ్యి. అంతమాత్రానికే ఉలిక్కిపడి బుజాలు తడుముకోటంలో అర్థంలేదు. మనల్ని వెలుగుబాటల్లోకి నడిపించేవి, ఆదర్శమైన పాత్రలు మనస్సులో ఉంచుకుని, కేవలం వాటిని ఆ కాస్సేపు చదువుకుని మర్చిపోవటమే శ్రేయస్కరం. లేకపోతే మన మనస్సంతా రక్కసపొదలాగా తయారయి ఇతరులకూ కూడా కంటకప్రాయమవుతుంది. అయినా నేను ఏమీ ఎరగను మొర్రో అన్నా వీళ్లు వినిపించుకోరేమిటి? సుమిత్రకు అందరిమీదా కసీ, కోపమూ కలిగాయి. కానీ తనేమి చెయ్యగలదు! రుద్ధమైనకంఠంతో, "మీరు, మీరు

కోడలికి తెచ్చినముప్పు

కూడా ఇల్లాగే అంటారా?" అసహాయంగా భర్తవంక చూసింది.

"సుమిత్రా! మనం అనేకపనులు చేస్తూంటాం. కొన్ని పనులు మనకు తెలీకుండానే మనచే చెయ్యబడుతుంటాయి. తెలిసిచేసినా, తెలీక చేసినా ఆ చేసినపనికి సత్ఫలితాలు, దుష్ఫలితాలు, ఆ చేసినవ్యక్తి స్వీకరించక తప్పదు. నేనీపని కావాలని చేశాను అన్నంత మాత్రాన తప్పు, తప్పేగానీ, ఒప్పెలా అవుతుంది? మనం సాంఘికజీవులం. మన మర్యాద నిలుపుకుంటూనే ఇతర్ల మర్యాద గూడా నిలపటం మనబాధ్యత. లేకపోతే సమాజంలో మనకు ఎటువంటి స్థానం ఉంటుందో ఆలోచించు. అందులోనూ మనకన్న పైఅంతస్థులో ఉన్నవార్ని గురించి మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలి. డబ్బుగలవాళ్ళు తలుచుకుంటే ఏమన్నా చెయ్యగలరు. సరే జరిగిందేదో జరిగిపోయింది. ఇకనుంచయినా జాగ్రత్తగా ఉండు."

స్టేజిమీద ఉపన్యాసం ఇచ్చినట్లుగా, గబ, గబ నాలుగు ముక్కలు అనేసి, అక్క-

డితో తనబాధ్యత తీరిపోయినట్లుగా, కాగితాల్లో మునిగిపోయాడు మూర్తి.

సుమిత్రకు ఎంతో విచారం కలిగింది. చెయ్యని తప్పుకు దండించబడటం ఎంత బాధాకరం? కళ్ళల్లోంచి జలపాతాలు దూకుతున్నయ్యి. కన్నీళ్ళద్వారా తన అసమర్థతను భర్తముందు వ్యక్తపర్చటం ఇష్టంలేక, కిటికీ దగ్గరికి వెళ్ళి నిశ్శబ్దంగా కళ్ళు వొత్తుకుంటూ నిలబడింది.

* * *

అప్పుడే తొమ్మిదిన్నర అయింది అనుకుంటూ ఆఫీసుకు వెళ్ళటానికి హడావుడిగా డ్రస్సు చేసుకుంటున్నాడు మూర్తి.

సుమిత్ర వచ్చి భర్తకు ఏదో చెప్పబోయి, మళ్ళీ ఏమంటాడోనని భయపడుతూంది.

భార్య ఏదోచెప్పాలని వచ్చిందని మూర్తి గ్రహించినా ఏమిటని అడగలేదు. ఇక తప్పదనుకుంటూ,

'ఏమండీ'? అన్నది.

ఏమిటన్నట్లు ఉరిమి చూశాడు.

"బాబుకు పాలడబ్బా కావాలి" వినీవినపడనట్లు అన్నది సగంమాటలు గొంతులోనే ఉండిపోయాయి.

"హూ! అంతేనా ఇంకా ఏమన్నా కావాలా? వాడికి పాలడబ్బా, నీకు రంగుదారం విచ్చెలు, శారదకు జార్జెట్టు చీరెలు, సత్యానికి ఇంకోటి, అందరికీ అన్నీ కావాలి, ఏమీ అక్కర్లేంది నాకు ఒక్కడికే. వచ్చే రెండొందలూ ఏ మూలకీ చాలవు. దిక్కుమాలిన సంసారం, నేను కంటికి కనిపిస్తున్నంతవరకూ, అందరికీ అన్నీ అవసరాలే! నేను ఏ గంగలోనైనా దూకేస్తే అన్నీ వదిలిపోతాయి. నన్ను ఉరితీసినా ఒక్క నయాపైసా లేదు నాదగ్గర. ఏమన్నా ఏడవండి." విసురుగా వాకిట్లోకి నడిచాడు మూర్తి.

గోడను అంటుకుని శిలా విగ్రహమై పోయింది సుమిత్ర.

నెలతిరిగేసరికి వందలకు వందలూ ఖర్చైపోతయ్యి, చంటివాడికి ఒక్క పాలడబ్బా తేవటానికి ఇంత ఇదా! కన్నతండ్రికే ఇల్లా ఉంటే ఇక పైవాళ్ళు ఎన్నైనా అంటారు. ఇంత కఠినాత్ములకు, ఆ భగవంతుడు పిల్లల్ని ఎందుకు ఇస్తాడో కదా! ఆ వేదనపడిపోతోంది సుమిత్ర. ఉయ్యాల్లో పాపాయి గుక్కపట్టి ఏడుస్తున్నాడు. తనేమి చెయ్యగలదు. ఒట్టి అసమర్థురాలై పోయింది. తన దగ్గర రాగికానీ అన్నా ఉండనివ్వరు. పోనీ ఎవరన్నా అడుగుదామన్నా ఎవరు ఇస్తారు, ఇస్తే తీర్చే విధానమేమిటి! ఆలోచనలతో వేగిపోతూ, పాపాయిని భుజాన వేసుకుని తిప్పుతోంది.

వాకిట్లో పోస్టుమన్ తన పేరు అడుగుతున్నాడు. నెలరోజులక్రిందట పత్రిక రావటం, అందులో తనకథచూసి, ఇంట్లో జరిగిన గొడవ, అంతా కళ్ళముందు తిరిగింది. మళ్ళీ ఏం కొంపమీదికి తెచ్చావు బాబూ, అనుకుంటూ వాకిట్లోకి వెళ్ళింది. "మీకు మనియార్డరు వచ్చిందండీ" అంటున్నాడు పోస్టుమన్. తనకు మనియార్డరా? విస్తుపోయింది సుమిత్ర. తనకు డబ్బుపంపేవాళ్ళెవరు! కూపను తీసుకు చూసింది. పత్రికాఫీసునుంచని, అది తనరచనకు పారితోషికమని తెలుసుకున్నది. ఎంతో సంతోషపడింది. భగవంతుడు ప్రత్యక్షమయి తనకు వరమిచ్చినంత ఆనందపడింది. గబగబా సంతకంచేసి, రెండు పదిరూపాయలనోట్లు తీసుకుని, ఉయ్యాలదగ్గరికి పరిగెత్తింది.

"బాబూ, నాకన్న తండ్రీ, నీకోసం దేవుడు డబ్బుపంపాడురా! నోరులేని పసిపాపల్ని భగవంతుడు అన్యాయం చెయ్యడురా, నాన్నా! ఇన్ని పాలడబ్బాలు కొనుక్కోవచ్చు, నీ చిన్నారిబొజ్జ 'అమ్మా! ఆకలే' అని ఏడవక్కరలేదు", అంటూ పాపాయిమీద ముద్దులవర్షం కురిపించింది.

సాయంత్రం, ఆఫీసునుంచి వస్తూ మూర్తి పాలడబ్బా తేలేదు, సుమిత్ర అడగనూలేదు; అత్తగారే అన్నది.

"మీ ఆవిడకి ఎక్కణ్ణుంచో డబ్బు వచ్చిందిరా నాయనా! ప్రక్కవాళ్ళ అబ్బాయిని పంపి పాలడబ్బాలు తెప్పించుకున్నది. ఏమిటో సత్యకాలందాన్ని కనక, ఇలాంటి చాటు మాటుపనులు చూస్తూంటే కష్టంగా ఉంటుంది." అత్తగారి ఈ మాటతో సుమిత్రకు కోపంవచ్చింది.

"ఇందులో చాటు, మాటుగా, నేను చెయ్యరానిపనేమీ చెయ్యలేదు. ఊరికే అనబోకండి, సరిగ్గా కనుపిస్తున్నదానికి ఇన్ని మాటలెందుకు? పత్రికనుంచి డబ్బువచ్చిం"దని చెప్పుతూ కూపను తెచ్చి మూర్తికి ఇచ్చింది.

"నాకెందుకు చూపటం? సంపాదనపరురాలివి అయావుగా! సంపాదించుకో! ఇంక నీకు నా లెక్క ఏమిటి?" విసుగ్గా అన్నాడు మూర్తి. సుమిత్రకు పౌరుషం వచ్చింది. నిజమే! తనూ సంపాదించగలిగితే మూర్తి ఇంత తేలిగ్గా అనగలిగేవాడా? ఏమైనా తనుకూడా ఎంతో కొంతసంపాదించగలగాలి. నెలకు పదిరూపాయలు వచ్చినా, తన కనీస అవసరాలు తీరుతయ్యి. కానీ తనే విధంగా సంపాదించగలదు! సుమిత్రలో పట్టుదల పెరిగింది. తన చేతనైన మార్గాన్నే ఎన్నుకున్నది. సుమిత్రలో అణగిపోయిన ఉత్సాహం పెల్లుబికింది.

* * *

ఇప్పుడు నెలకు ఒకటి అయినా సుమిత్ర పేరున, రచనలు వెలువడుతున్నయ్యి. సుమిత్ర రచనా వ్యాసంగానికి అత్తగారూ, ఆడబిడ్డా శతథా విఘాతం కలిగించటానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. సుమిత్ర వీటన్ని

టినీ లక్ష్యపెట్టటంలేదు. ఏదో ఒక టైములో తీరిక చిక్కించుకుని రాసుకుంటోంది. చిన తీకి, పాపాయిని కాళ్ళమీద పడుకోబెట్టుకుని జోకొట్టుతూ, అర్ధరాత్రులు కూర్చుని రాయటానికికూడా అలవాటుపడింది. మూర్తి ఆమెను ప్రోత్సాహపర్చటమూ లేదు, ఆటంకమూ కలిగించటమూ లేదు. ప్రతిరచనకు పారితోషికం వచ్చిందో, లేదోననిమాత్రం అడిగేవాడు. ఇదిచూస్తే సుమిత్రకు చికాకుగా ఉండేది. భార్య మంచిచెడులతోనూ, పరువు ప్రతిష్ఠలతోనూ తనకేమీ సంబంధం లేనట్లు నిరామయంగా ఉండేభర్తనుచూస్తే బాధగా ఉండేది. ఒట్టి స్వార్థపరుడు అనుకునేది. తనకు ఒకరి మెప్పు అవసరంలేదు. తనబాబు కోసం, తన ఆత్మతృప్తికోసం తను కష్టపడుతోంది అని తనకుతాను తృప్తిపడుతోంది. ఇప్పుడామెకు, అప్పుడప్పుడూ పాఠకుల ప్రశంసలుకూడా అందుతూనే ఉన్నాయి. అదే ఆమెకు కొండంతబలం.

* * *

నింగి అంతా నీలి మేఘాలు క్రమ్ముకున్నాయి. చిరుచలిగాలి చల్లగా మెల్లగా గిలిగింతలు పెట్టున్నది. అప్పుడో చినుకు, అప్పుడో చినుకూ వస్తి జల్లులాగా కురు

కోడలికితెచ్చిన మెప్పు

స్తోంది. రాత్రి ఎనిమిదిగంటలయింది. మూర్తి ఊళ్ళోలేదు. పెందరాళే భోజనాలు అయిపోయాయి. బాబును ప్రక్కలో వేసుకుని పరున్నది సుమిత్ర. నిద్రాదేవి సుమిత్రమీద అలిగి ఆమడదూరం పారిపోయింది. సుమిత్రకు ఏమీ తోచటంలేదు. కిటికీదగ్గరగా కుర్చీ లాక్కుని కూర్చున్నది. పెరట్లో జాజిపందిరి విరగపూసింది. ఇవ్వాళ పూలు కొయ్యటానికి బద్ధకించి అల్లాగే వదిలేసింది. పూలన్నీ విచ్చి ఆకాశంలో చుక్కల్లాగా మెరిసిపోతున్నయ్యి. తమను ఆరోజుకు స్వేచ్ఛగా వదిలినందుకు, కృతజ్ఞతగా, సుమిత్రకు మెత్తని పరిమళాన్ని కానుకగా పంపుతున్నయ్యి. అల్లరి పిల్లగాలి అప్పుడప్పుడూ కిటికీలోంచి దూసుకువచ్చి సుమిత్రముంగురులు చెరిపేసి పోతున్నది. ఆహ్లాదకరమైన చల్లనిరాత్రి, మత్తెక్కించే జాజిపూల పరిమళం, ఒంటరితనం, అన్నీ మిళితమై ఆమెలో మధురమైన ఊహాలు రేకెత్తిస్తున్నాయి.

ఎదురుగుండా గోడమీద రాధామాధవుల చిత్రపటం మాధవుని. మధురాధరాల్లోంచి, వేణుగానం ప్రవహిస్తోంది. ఆ గానామృతాన్ని గ్రోలి, గ్రోలి, మత్తిల్లి, విశ్వమోహనుని వక్షంమీద అరమోడ్పు కన్నుల్తో వాలిపోయింది రాధ. ఆ చిత్రాన్ని తదేకంగా చూస్తోంది సుమిత్ర. ఆమెలో అవ్యక్తమైన భావలహరి పొంగులువారింది. రాధికా ప్రేమలోని మధురిమ, గోపాలదేవుని వేణుగానంలోని సమ్మోహనం, గోపాంగనల మోహజ్వాల ఊహించి, ఊహించి సుమిత్ర విచలితురాలైపోయింది.

నల్లనయ్య కన్నుల్లో ఎంత అల్లరిదనం! ఒక్క కడకంటి చూపులోనే లోకాలన్నిటినీ తన పాదాక్రాంతం చేసుకోగలిగిన ఆ అల్లరి కన్నుల్లో ఎంత దివ్యతేజస్సు! కోటి సూర్యసమన్వితమైన ఆ మహాతేజశ్శాలి పాదపంకజాల ముందు ప్రణమిల్లి, యోగ యోగీంద్రులకే లభ్యంకాని ఆ మృదు పాదపద్మాలు తన హృదయానికి హత్తుకుని, తన కన్నీళ్ళతో అభిషేకిస్తోంది. విశ్వమోహనుని మధు మురళీరవం, సోనలై, వాగులై, అలలు అలలుగా ప్రవహించి తనను ముంచివేసి ఏ స్వర్గలోకాలలోకో కొనిపోతోంది. తన చుట్టూ కాంతిపుంజం, తన ఎదుట

గోపాల దేవుడు, దేవదేవుని పాదాలచెంత, తను స్త్రీ కాదు. పురుషుడూ కాదు. అద్వైతభావం అణువణువునా వ్యాపించి, భక్తి పారవశ్యంలో తాదాత్మ్యం చెంది, పారవశ్యంలో మునిగిపోయింది.

ధీరసమీరే – యమునాతీరే

వసతి వనే – వనమాలీ.

అప్రయత్నంగా సుమిత్ర పెదవుల్లోంచి వెలువడుతోంది గానం. "ఏవమ్మాయి! వదినా! నిద్రపోతూనే రాగాలాపన చేస్తున్నావే! రచయిత్రివి కదూ! అందుకనే ఈ ఉన్మాదం. ఇక చాలుగానీ పడుకో. తెల్లవారితే మాకు పరీక్షలుగదా! శాస్త్ర ప్రకారంగా చదువుకో నిద్దానికి పుణ్యముంటుంది." శారద సుమిత్ర భుజాలుపట్టుకు ఊపుతూంటే బాహ్యజగత్తులోకి వచ్చింది సుమిత్ర.

నింగినుంచి ఒక్కసారి నేల కూలినట్లు, చేతికందిన అమృతభాండం జారి, సుధ అంతా ఒలికిపోయినట్లు ఫీలయింది.

శారదను పంపి తలుపు వేసుకుని, తిరిగి కుర్చీలో కూర్చున్నది. శరీరమంతా విద్యుత్తు ప్రవహిస్తున్నట్లుగా వణికిపోతోంది. ఏదో శక్తి తనను ప్రేరేపిస్తున్నది. తుణంసేపు కళ్ళు గట్టిగా మూసుకున్నది.

కల్లనయ్య గాధాలహరి కీర్తించి, కీర్తించి కవిపుంగవులు, అలసిపోయారు. తరగని గని గోపాలదేవుని చరిత్ర. నవనీతచోరుని అల్లరి పనులకు రూపులు దిద్దనిదే తన రచనలకు పరిణతి లేదు, తన జీవితానికి చరితార్థత లేదు.

బల్లమీద కాగితాలు రెపరెపలాడుతూ ఆహ్వానిస్తున్నాయి. కలం తీసుకుని బల్లదగ్గర కూర్చున్నది సుమిత్ర.

* * *

పద్మబాంధవుని రాకను ముందుగా లోకానికి తెలియచెప్పే ఘనత నాదే నన్నట్లుగా, గంభీరంగా తొలికోడి కూసింది.

ఉయ్యాల్లో పాపాయి కినిలింతలాడుతున్నాడు. ఒక చేత్తో ఉయ్యాల ఊపుతూ సుమిత్ర వ్రాస్తున్నది.

తూరుపుదిశ రాగరంజితమైంది. బాలభానుని రాకను పక్షిసంతతి అంతా కిలకిలారావాలతో, జయజయధ్వానాలు చేస్తూ ఆకాశవీధిలో బారాబరులు చల్పుతున్నయ్యి. విడుగురాలకోదు, పాటాపాటీగా వచ్చి తన నీరజ కిరణరవాలంతో, లోకానికి తమోవిముక్తి కలిగించాడు. రాత్రి అంతా చల్లని రేరాజు కౌగిలిలో మైమరచి నిద్రించిన ప్రకృతికాంత బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని, అరమోడ్పుకన్నులతో దినకరుణ్ని చూసి, సిగ్గుతో తెల్లబోయింది.

సుమిత్ర వ్రాస్తూనే ఉన్నది.

"వదినా, వదినా, తెల్లవారి జాముసేపైంది. ఇంకా మొద్దునిద్రేంటి లే, లే," శారద తలుపు తట్టి, పిలా చాముతున్నది.



స్టేషన్‌కి పద నాయనా!

చిత్రకారుడు—శివవరప్రసాద్ (వైజాగ్)

సుమిత్ర వ్రాస్తూనే ఉన్నది.

పాపాయి లేచి ఏడుస్తున్నాడు. ఫ్లాస్కులో వేణ్ణీళ్ళతో పాలుకలిపి, పట్టుతూ, సుమిత్ర వ్రాస్తూనే ఉన్నది.

గడియారం ఎనిమిదిగంటలు కొట్టింది. బల్లమీద కాగితాలన్నీ నల్ల ముత్యాలతో అలంకరించుకుని పకపకలాడుతున్నయ్యి. హమ్మయ్య! నిట్టూరుస్తూ వెనక్కి వాలింది సుమిత్ర. ఆ కాగితాలవంక చూస్తూ, ఒక్క రాత్రిలో ఇన్ని కాగితాలు వ్రాశాను. నేనేనా వ్రాసింది? జీవితంలో సాధించవలసిన అపూర్వ ఘనకార్యమేదో సాధించినట్లుగా, సంతృప్తిగా వాటివంక చూస్తోంది. ఆ ముఖంలో గర్వరేఖలు తొంగిచూస్తున్నయ్యి. సుంద్రంగా సుతిమెత్తగా 'రాధికా ప్రణయం' అని శీర్షిక వ్రాసి, రాధమ్మ మధురాధరాలనొక్కపడతయ్యా, శ్యామలాంగుని పాదపద్మాల కలిగిపోతయ్యా అన్నంత మృదువుగా కాగితాలను పక్కన పర్చి, తేలిక హృదయంతో కుర్చీలోంచి లేచింది సుమిత్ర.

"వదినా, ఇంకా తెల్లవారలేదుగా! అప్పుడే లేచావేం? ఇంకాస్సేపు పడుకోపోయావూ! పాపం, అర్ధరాత్రిదాకా సంగీత సాధన చేస్తున్నావయ్యె, నిద్రెల్లా పడుతుంది!" తన బి. యస్. సి. విజ్ఞానమంతా మాటల్లోనే కొలకపోస్తూంది శారద. ఇక అత్తగారు తన అధికారం ఇంకా రెండుమెట్లు పైకి ఎగబ్రాకినట్లుగా అధికారసద్వినియోగం చేస్తున్నది. సుమిత్రను ఈ మాట [illegible] పించటంలేదు, సర్వోత్సాహం ఆమె నిండా ఆవరించి హుషారుగా తిరుగుతోంది.

* * *

ఒకరోజు పుస్తకాల షెల్ఫు సర్దుకుంటూంటే, తన పుస్తకాలలో కల్లా మాణిక్యం లాంటి 'మధుమంజరి' పుస్తకం కనుపించలేదు. తుణంసేపు, ఏమైందా అని ఆలోచనలో మునిగిపోయింది సుమిత్ర. అన్నట్లు పద్మ తీసుకువెళ్ళిందికదూ! అప్పుడే నెలా, రెండునెలలైంది. ఇంకా ఇవ్వనేలేదు. తన అన్నయ్యతో దెబ్బలాడి మరీ కొనుక్కున్నది పదిహేనురూపాయలు పెట్టి. తనకు ఎంతో ఇష్టమయింది. 'మధుమంజరి' పుస్తకం ప్రాణప్రదంగా చూచుకుంటోంది. పద్మ మరీ మరీ అడిగితే కాదని స్నేహితురాలు గదా అని ఇచ్చింది. ఏమిటో ఈ పుస్తకాలు మూలంగా మొహమాటాలు కూడా పోతయ్యి. పుస్తకాలను ఖర్చుపెయ్యలేని వాళ్ళు చదవాలనే సరదా మూత్రం పోగొట్టుకోవాలి. తేవాళ్ళగా సంపాదించి చదువుకోవాలన్న ప్రలోభం ఏమిటో తనకు అర్థంకాదు. తన పుస్తకం విశ్వరూపాన్ని ధరించకముందే తనే పద్మగారి ఇంటికివెళ్ళి పుస్తకం తెచ్చుకోవాలి. స్నేహితురాలి ఇంటికి బయలుదేరింది. పద్మగారి ఇంటికి వెళ్ళిన సుమిత్ర వరండాలోనే ఆగిపోయింది. లోపల పద్మ, శశి, కమల ముగ్గురూ మాట్లాడుకుంటూ నవ్వుతున్నారు. ఇతర్ల మాటలు వినాలనే కుతూ

([illegible])

ఒక ప్రభాకరుడు - రెండు పత్రాలు -

నాలుగేళ్ళ నుండి దేవస్థానం పోస్టాఫీసులో పనిచేస్తున్న పద్మినికి ఒకసారి ఒక వ్యక్తి వ్రాసే ఉత్తరాలను చూడాలని బుద్ధి పుట్టింది. అలాచేయడం సభ్యతతో కూడిన పనికాదని ఆమెకు తెలుసు. కాని ఆ వ్యక్తి ప్రవర్తన ఆమెలో 'బృహదాశ్చర్యాన్ని' కలిగించింది. ఆ విచిత్రవ్యక్తి ఎవరో. అతను వ్రాసేదేమిటో తెలుసుకోవాలనే కుతూహలం ఆమెలో ప్రబలింది. మామూలుగా ఆ వ్యక్తి ప్రవర్తించినంతే ఆమెచేసేపని క్షమించరాని నేరం అని ఆమే ఒప్పుకొంటుంది. అతను ప్రతిరోజూవచ్చి ఆమె పని చేసే ఆఫీసులో కార్డ్లూ, కవర్లూ కొనుక్కొని పోతూ వుంటాడు. రోజూ ప్రొద్దున్నే వ్రాసిన కవర్లను పోస్టుచేస్తూ వుంటాడు. ఈవిధంగా రోజూ ఉత్తరాలను పోస్టుచేసేవారిని ఇంతవరకూ ఆమె చూడలేదు. అందుకే పద్మిని అతన్ని చూచి ఆశ్చర్యపోయింది. అతని వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూడా లనిపించిందామెకు. అతను పైకి చదువుకొన్న వాడిలా కనిపిస్తున్నాడు. అతను డబ్బువిషయంలో చాలా సరాగ్గా వుంటాడు. ఒక్కొక్కప్పుడు రూపాయి కవరు కొని అయిదురూపాయల నోటు యిచ్చేసి వెళ్ళిపోతూ వుంటాడు. ఆమె పిలిచి ఇచ్చేస్తూండేది. అతనేదో మనోవ్యధతో బాధపడుతున్నట్లు కనిపించాడామెకు. ఇటువంటి వ్యక్తి జీవితంలో ఏదో చెప్పలేని నిగూఢ విషయం వుండి వుంటుంది అని అనుకొంది పద్మిని. ఎవరికే చిన్న బాధ కల్గినా చూచి సహించలేక అది నివారిస్తేగాని నిద్రపట్టని పద్మినికి అతనినిగూర్చి తెలుసుకోవాలనే పట్టుదల హెచ్చింది.

ఒకరోజు ఉదయం అలవాటుప్రకారం అతనువచ్చి పోస్టుచేసి పద్మినికేసి ఒకసారి చూశాడు. ఆ సమయంలో ఆమె అతని కేసే చూస్తోంది. అందగాడే అనుకొంది పద్మిని. అతను వెళ్ళిపోగానే బాక్సు తాళం తీయడానికి వెళ్ళింది. మళ్ళీ ఒకసారి ఆలోచించింది-తనుచేసేపనిదాలా హేయంగానూ, అసభ్యకరంగానూ కనిపించింది. 'ఛీ, ఒకరి ఉత్తరం తను చూడడమేమిటి!' అనుకొంది. తనమీద తనకే అసహ్యమేసింది. అతను కవరు ఇవ్వాళే వేయటంవల్ల పైనేవుంది. సరిగా అంటించక పోవడంవల్ల లోపలి కాగితం బయటికి తొంగిచూస్తోంది. 'ఎంత నిర్లక్ష్యం' అనుకొంటూ పద్మిని బాగా అంటించడానికి ఆ కవరుతీసింది. అనుకోకుండా ఆమెకళ్ళు లోపలి కాగితం పైకి పోయాయి. దానిమీదవున్న అక్షరాలు చూడగానే ఆమె శరీరమంతా ఒకసారి వణికి పోయింది. లోకం అంతా 'గిర్రు'న తిరగడం మొదలుపెట్టింది. కవర్ని జాగ్రత్తగా దాచి కుర్చీలో కూలబడింది. ఎలాగో ఆవేళ పని పూర్తిచేసుకొని, ఆఫీసునుంచి యింటికి బయలుదేరింది. దారిపొడుగునా ఆమె మనసు మనసులో లేదు. గదిచేరి కుర్చీలో కూర్చొని కవరు పైకితీసింది. జాగ్రత్తగా లోపలికాగితం తీసింది. దానిమీద ఒకవైపే అక్షరాలు వ్రాసివున్నాయి. ఆమె గుండె ఒకసారి వేగంగా కొట్టుకొంది. ఇందాక తనను దిగ్భ్రాంతిలో ముంచిన అక్షరాల్ని మళ్ళీ ఒకసారి చదువుకొంది. 'ప్రియమైన పద్మా' అనే సంబోధనతో ఆ ఉత్తరం వ్రాయబడి వుంది. 'నిస్సందేహంగా తనకే వ్రాశాడు. అతనికి తన పేరెలా తెలుసు!' అయితే ఇన్నాళ్ళనుండి అతను తనకేనా ఉత్తరాలు వ్రాస్తూంట! ఇన్నాళ్ళూ అతను మంచివాడనే అనుకొంది పద్మిని. ఆమె కిప్పుడర్థమైంది అతను రోజూ ఎందుకు ఉత్తరాలు వ్రాస్తున్నాడో!... ఎందుకు డబ్బు మర్చిపోతున్నాడో...ఎందుకు 'అదోలా' చూస్తున్నాడో! ఇది అన్నమాట అతని ప్లాన్. ఎంత తెలివైన వాడే!' ఆలోచించడం మాని పద్మిని మిగతా ఉత్తరాన్ని చదవడం ఆరంభించింది. అందులో యిలావుంది. "నా జీవితాన్ని అంధకారంలోకి నెట్టి నువ్వు వెన్నెల వెలుగులో, సుమధుర స్వర్గలోకంలో విహరిస్తున్నావా" ఒక్కసారి నా దగ్గరకు రావా! నాకు ఆనందాన్ని అందించవా! ఎన్నాళ్ళు ఈ విధంగా ఒంటరి జీవితాన్ని గడపమంటావు! కన్నులారా నిన్ను ఒక్కసారిచూడనీ! మనసారా నీతో ఒకసారి మాట్లాడా లనుకొంటున్నాను! ఇన్ని యుగాల వియోగాన్ని నేను భరించలేను. ఎన్ని జన్మల తపఃఫలమో నువ్వు! నీ సముఖంలో యుగంక్షణంగా, నీ పరోక్షంలో క్షణంయుగంగా గడిచే నాకు నీ దర్శన భాగ్యం ఎప్పుడు కలుగుతుందో! కనిపించు దేవీ ఒకసారి. నీదివ్యరూప సాక్షాత్కారంతో నన్ను పునీతుణ్ణి చెయ్యి.

యిట్లు,
నిరంతరం నీకోసం నిరీక్షించే నిర్భాగ్యుడు,
నీ ప్రభాకర్..."

పద్మిని స్తంభించిపోయింది. ఈ విధంగా సిగ్గులేకుండా తనకి ఉత్తరాలువ్రాసే అతనికి గట్టిగా బుద్ధి చెప్పాలనుకొంది. ఆమె ఆ ఉత్తరాన్ని కోపంతో చించి వేసింది. వెళ్ళి విశ్రాంతికోసం మంచం వాల్చుకొని పడుకొంది. ఆమె కంగారులోను, కోపంలోను ఒక చిన్న పొరపాటుచేసింది. ఆ కవర్ మీద వున్న అడ్రెస్ చూడలేదు. అది చూస్తే ఆమె అటువంటి నిర్ధారణకివచ్చి వుండేది కాదేమో!

2

మర్నాడు ప్రొద్దున్నే ప్రభాకర్ వచ్చి ఉత్తరాన్ని పోస్టుచేస్తున్నాడు. పద్మిని చూస్తూనేవుంది. ఆమె కోపసంతాపం కరిగింది. అంత 'పెద్దమనిషి'ని ఇక్కడ దులిపేస్తే ఏం బాగుంటుంది? నలుగురూ చేరి 'ఏమిటి జరిగింది'ని ప్రశ్నిస్తారు. తనకు జరిగిన అవమానం నలుగురినోళ్ళలోనూ పడితే తనకు మాత్రం ఏం బాగుంటుంది? జరిగేదేదో బయటివాళ్ళకి తెలియకుండా రహస్యంగా, నిశ్శబ్దంగా జరగాలి అనిఅనుకొంది. అతని చిరునామా తెలుసుకొని యింటికివెళ్ళి గట్టిగా అడగాలనుకొంది. ఇందాక అతను వేసిన ఉత్తరంకూడా చూడాలని అతను వెళ్ళిపోగానే పోస్టు బాక్సు ఓపెన్‌చేసి, కవర్ తీసింది. అప్రయత్నంగా ఆమెకళ్ళు ఎడ్రెస్ మీదకు వెళ్ళాయి. 'కె. ప్రభాకర్, లెక్చరర్, రూం నెంబర్ నలభై అయిదు, పెద కాపవీధి, తిరుపతి, అని వుంది. ఆమెకి మతిపోయింది. 'తనకుతానే ఉత్తరాలు వ్రాసుకొనే పిచ్చివాళ్ళుకూడా ఈలోకంలో వుంటారా? ఈ ఉత్తరంలో ఏ విశేషముందో!' అనుకొంది పద్మిని.

యింటికివెళ్ళగానే కవర్ చింపి చదవడం ఆరంభించింది. అదే ధోరణి. ఈసారి ఉత్తరం 'ఆరాధనీయులైన శ్రీవారికి, మీ పద్మావతి వ్రాయునది' అని మొదలైంది. 'ఈపద్మావతి ఎవరు? ఆ పేరుతో తనకు తానే ఈ ప్రభాకర్ ఎందుకు వ్రాసుకొంటున్నాడు?' మున్నగు ప్రశ్నలు ఆమెను వేధించసాగాయి. ఎలానో మనస్సును ఊరడించి మిగిలినవుత్తరం చదివింది. ఆ వుత్తరంలో ఎక్కువేమీ లేదు. ఇప్పుడు కలుసుకోవడం సాధ్యం కాదని, ఒకవేళ సాధ్యమైతే తప్పకుండా వచ్చి కలుసుకొంటానని భార్య పద్మావతి వ్రాసినట్లుగా తనకి వ్రాసుకొన్నాడు ప్రభాకర్. అంతే ఆ వుత్తరం సారాంశం. అనవసరంగా అతనిని అపార్థం చేసుకొన్నానని బాధ పడింది పద్మిని. అతనిమీద అంతకు ముందువున్న దురభిప్రాయం పోయి జాలి కలిగిందామెకు. అతనిని కలుసుకొని, తను చేసిన పనికి క్షమాపణ చెప్పుకోవాలనుకొంది.

3

ఆ రోజు ఆదివారం. ఏమీ తోచక తన గదిలో అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు ప్రభాకర్. ఆదివారంనాడు పోస్టు ఏమీ లేక పోవడంమూలాన అతనికి మతిపోయినట్లుగా వుంది. ఏ ఒక్కరోజు అయినా పోస్టు చెయ్యకపోయినా, రాకపోయినా అతనికి మనసులో మనసు వుండదు. (తను రాసినదే అయినా అవి చదువుకొని మురిసిపోతాడు.) ఇంత అస్థిరమైన మనస్సుతో అంత పెద్ద ఉద్యోగం ఎలా చేస్తున్నాడో ఆ భగవంతుడికే తెలియాలి. జీవితంలో పెద్దపెద్ద 'షాక్స్'ని తట్టుకోలేని 'సెన్సిటివ్' మనుష్యుల్లో అతనొకడు. కీ యిచ్చి వదిలిన చిన్న ఆటవస్తువులా రోజూ కాలేజికి వెళ్ళివస్తుం

టాడు. అన్ని పనులు యాంత్రికంగా చేస్తూ వుంటాడు. అతని హృదయ మెప్పుడో బండ బారిపోయింది. అతని మానస-అజంతాలోని అనుభూతుల చిత్ర శిల్పాలన్నీ నశించి స్మృతుల శిథిలాలుమాత్రం మిగిలిపోయాయి. అప్పుడప్పుడు స్నేహితులతో కబుర్లు చెప్తు తున్నప్పుడు, అగ్నిపర్వతంమీద మెరిసే హరి విల్లులా అతను పెదవులపై చిరునవ్వు నిలుపు తాడు, కాని గుండెల్లో ప్రవహించే 'లావా' గుర్తుకు రాగానే అది కాస్తా మాయమౌతూ వుంటుంది. అతని జీవితకావ్యంలోని కాంతి పుటలన్నీ చిరిగిపోయాయి...మిగిలినదల్లా చీకటి. అతనికి వర్తమానంలో ఉత్సాహం కాని, భవిష్యత్తులో ఆశకాని లేదు. అతనొక జీవచ్ఛవం. అతని బ్రతుకు నిస్సారం.

'తనకి పునర్జన్మ ఇచ్చేవారెవరైనా వున్నారా! తన శూన్య జీవిత గగనంలో సుధాపూర్ణ స్వర్ణహాసం ఒకటి విస్పష్టంగా ప్రకాశించి తనలో జీవంపోసి మళ్ళీ మనిషిని చేయగలదా! అటువంటి వ్యక్తి ఈ లోకంలో ఎక్కడవుంది!' అని ఆలోచిస్తున్న ప్రభాకరానికి గణగణ మోగే కాలింగ్ బెల్ ఈ లోకంలోకి మేలుకొలిపింది. 'ఎవరై వుంటారా' అని అనుకొంటూ, "కమ్ ఇన్" అన్నాడు. తలుపు త్రోసుకొని యౌవనంలో వున్న ఒక స్త్రీ లోపలికి ప్రవేశించింది. ఆమెను చూచి ఆశ్చర్యపోయాడు ప్రభాకర్. తన కళ్ళని



ఒక ప్రభాకరుడు

తానే నమ్మలేకపోయాడు. ఆమెలో అతనికి పద్మ పోలికలు కనిపించాయి. తన పద్మ తనకోసం తిరిగి వచ్చిందనుకొని గబ, గబా అడుగులు వేసుకొంటూ దగ్గరకు వెళ్లి "పద్మా" అని బిగ్గరగా అరిచాడు. ఆమె కొంచెం ధైర్యం తెచ్చుకొని, కొంచెం వెనక్కి వెళ్లింది.

"నేను మీ పద్మను కాను. పోస్టాఫీసులో పనిచేస్తున్నాను. నాపేరు పద్మిని" అంది తనంతట తానే అతనికి పరిచయం చేసుకొంటూ.

ప్రభాకర్ కళ్ళను ఆవరించిన మైకపు తెర తొలగిపోయింది. "ఆ! సారీ, ఇలా రండి. కూర్చోండి. మీరు మరోలా అనుకోవద్దు. పొరపాటు జరిగిపోయింది. నన్ను క్షమించండి" అన్నాడు ఆమెను ఆహ్వానిస్తూ.

"ఎంత మాట! మీరే నన్ను క్షమించాలి, తొందరపడి చేయకూడని పని ఒకటి చేసినందుకు" అంది పద్మిని.

"నేను మిమ్మల్ని క్షమించడమా! అటువంటి పని మీరు చెయ్యడమేమిటి? నా కేమీ అర్థం కావడంలేదు" అన్నాడు ప్రభాకర్ ఆశ్చర్యపోతూ.

"మీ వింతప్రవర్తన మిమ్మల్ని గూర్చి తెలుసుకోవాలనే ఉత్సాహాన్ని కలిగించింది నాలో. అందుకు మీరు వ్రాసే ఉత్తరాలు ఏమైనా పనికివస్తాయని ఒకరోజున మీరు పోస్టుచేసిన కవరుతీసి చదివాను. అందులో నన్ను సంబోధిస్తూ వ్రాశారనుకొని మొదట నాకు ఎక్కడలేని కోపంవచ్చింది. తరువాత మరోక కవరుకూడ చదివాను. దానితో నా అభిప్రాయం మారింది" అంది పద్మిని. ప్రభాకర్ ఏమీ మాట్లాడలేదు.

కొన్ని క్షణాలుమౌనంగాదొర్లిపోయాయి. ప్రభాకర్ ఏదో ఆలోచిస్తున్నాడు. ఆమెను ఏమనడానికీ నోరు రావడంలేదు.

"మీరు ఏమీ అనుకోకపోతే మిమ్మల్ని ఒకప్రశ్న అడుగుతాను. జవాబు చెప్తారా?" అడగలేక అడగలేక అడిగింది పద్మిని.

"అడగండి. సాధ్యమయితే చెప్తాను" అన్నాడు ప్రభాకర్.

"అసలు మీరలా ఉత్తరాలు వ్రాయడానికి ఏమిటి కారణం?"

"అదా! అదంతా ఒక పెద్ద గాథ" అని ఒక సుదీర్ఘమైన నిట్టూర్పు విడిచాడు—

"మనతో చేరిన అత్యధికంగా ప్రేమించకూడదు. ఎందుచేతనంటే ఒకవేళ అది విధి వశాత్తు మనకు దూరమైతే మన వేదన అనివార్యమయిన దవుతుందని ఒక తత్వవేత్త అన్నాడు. తెలిసి కూడా, నాలోని బలహీనతే కారణమేమో—నేను ఒకర్ని అతిగాఢంగా ప్రేమించాను. ఆమె పద్మావతి. నాభార్య. ...కాదు...నా ప్రాణం" ఆగాడు ప్రభాకర్. అతని కన్నుల్లో నీరు తిరిగింది. ఆమె చూస్తుందేమో నని అటు తిరిగాడు. "పద్మ కూడా నన్ను ఎంతగానో ప్రేమించింది. [illegible] కూడా [illegible] అంతగా ప్రేమించుకున్నామేమో [illegible] [illegible]. అటువంటి మా దాంపత్యాన్ని చూచి ఓర్వలేక ఏ క్రూరవిధో నా పద్మను నాకు శాశ్వతంగా దూరం చేసింది. ఆ ఆఖరి దృశ్యం ఇంకా నాకళ్ళముందు నిలిచివుంది. ఆమెకు జబ్బుచేస్తే పుట్టింటికి వెళ్ళింది. తర్వాత నన్ను రమ్మంటూ ఉత్తరం వచ్చింది. కాలేజీకి సెలవుపెట్టి—ఆ సెలవైనా ఎంతో బ్రతిమాలుకొంటేనేగాని ఒక పట్టాన ఇవ్వలేదు ప్రిన్సిపాల్—వెళ్ళాను. నన్ను చూసి కళ్ళల్లోకి లేనిఉత్సాహం తెచ్చుకొని "ఇంకా వుంటారా" అంది. "రేపే వెళ్లిపోవాలి" అన్నాను బాధగా. "వెళ్ళిపోతారా? అక్కడికి వెళ్ళాక రోజూ ఉత్తరాలు వ్రాస్తూ వుండండి. మరచిపోకండి" అని కోరుకొంది. అదే ఆమె చివరిసారి నాతో మాట్లాడడం. ఆ సాయంత్రం నేను వెళ్ళిపోయిన తర్వాత రాత్రి 9 గంటలకు ఆమె కన్నులు మూసింది. ఆమె బ్రతికి వుండగా ఆమె కోరిక చెల్లించలేకపోయాను. పాపిష్టివాణ్ణి. నేను వచ్చేసినందుకు ఆమె ఎంతబాధపడిందో!" పద్మినివైపుచూశాడు ప్రభాకర్. ఆమెకళ్ళు చెమ్మగిల్లాయి. ప్రభాకర్ తిరిగి చెప్పడం మొదలుపెట్టాడు.

"ఆమె ఆఖరిసారి నన్ను కోరిన కోరికను యిప్పుడు చెల్లిస్తున్నాను. ఆమెకు రోజూ ఉత్తరాలు వ్రాయకుండా వుండలేను. ఒకొక్కప్పుడు ఆమె దగ్గరనుండి వచ్చినట్లు వ్రాసి పడేస్తుంటాను. అవి చదివి ఆమే వ్రాసిందనుకొని ఆనందిస్తుంటాను. నాకదొక వదులుకోలేని పిచ్చి అలవాటయిపోయింది. ఏమిటో ఈ మధ్య మతిమరపుకూడా ఎక్కువైపోతోంది. నాలో క్షణ క్షణం సహనం క్షీణిస్తోంది. ఏంచేయాలో తోచడం లేదు" అన్నాడు ప్రభాకర్ ఉన్నదున్నట్లు వివరిస్తూ. ఆ విధంగా ఉత్తరాలే వ్రాసుకోకపోతే ఈ కాస్త మనశ్శాంతి కూడా లేక ప్రభాకర్ ఈ పాటికి ఏ 'లూనటిక్' ఎసైలంలో వుండేవా'డనుకొంది పద్మిని.

"మీవాళ్ళ దగ్గరకు వెళ్లి మనస్సు కుదుటపడేవరకు విశ్రాంతి తీసుకోండి. "మీవాళ్ళెక్కడున్నారు?" అంది పద్మిని తనకు తెలిసిన సలహానిస్తూ. ప్రభాకర్ నవ్వాడు.

"'నా' అనేవాళ్ళు ఎవరూలేరు నాపద్మ తప్ప. ఇప్పుడు ఆమె కూడా లేదు. మా బాబయ్య నన్ను పెంచి పెద్దచేసి చదువు చెప్పించాడు."

ఆ మాట విని ఆమెమనస్సు మరింతక్షోభించింది. అతని స్థితికి ఆమె హృదయం ద్రవించింది. "ఎలా చేస్తే ఈయన తిరిగి మనిషిగా అవుతాడు? అసలిటువంటి మనిషితో ఎలా మసలడం?" అనే ఆలోచనల్లో పడింది పద్మిని.

"ఇక వెళ్ళివస్తానండి రేపు వస్తాను" అంటూ పద్మిని వెళ్లిపోయింది. తలుపులు తెరచేసి పడకకుర్చీలో పడుకొన్నాడు ప్రభాకర్.

4

ప్రొద్దున్నే ఏడుగంటలకి ప్రభాకర్ యింటికి వెళ్లింది పద్మిని. అతనింకా నిద్రపోతున్నాడు. బాలభానుని లేత అరుణకిరణాలు అతని బెడ్ మీద పడుతున్నాయి. "ప్రభాకరుని" మునువెచ్చని స్పర్శకు పులకించి, వికసించిన తెల్లని పద్మంలా చిరునవ్వు నవ్వింది పద్మిని అతనిని చూచి. తలుపులు తీసి వంటింట్లోకి వెళ్లింది. సామానులన్నీ బూజుపట్టివున్నాయి. అవన్నీ తీసి శుభ్రంగా తోమింది. కుంపటి వెలిగించి నీళ్లుపెట్టింది. తను వచ్చేటప్పుడు తనపాలవాణ్ణి ఇక్కడకు రమ్మని చెప్పింది. తను బజారులో కాఫీపొడి, పంచదార క్రిందటిసాయంత్రం కొన్నవి తెచ్చింది - అయిదు నిమిషాలలో కాఫీ తయారైంది. ఇదంతా ఆమె ఎందుకు చేస్తోంది అనే సందేహం ఆమెకు రానే లేదు. నిస్సహాయుడైన అతనికి చేయూతనిచ్చి జీవితాన్ని జయించేటట్లు చేయాలని ఆమె ఈ కార్యక్రమానికి పూనుకొంది. అతనిని తిరిగి ఒక మనిషిని చేయాలని ఆమె దీక్ష. అంతే. ఆమెకింకో ఉద్దేశమే (!) లేదు.

ప్రభాకర్ నిద్రపోతున్న గదిలోకి వచ్చి చూసింది పద్మిని. అతను అప్పుడే లేచి కూర్చొంటున్నాడు. పద్మినినిచూచి ఆశ్చర్యపోయాడు, తనగదిలో ఉదయించిన ఉషాదేవిలా మెరిసిపోతున్నది. బ్రష్‌మీద పేస్టు వేసుకొంటూ, "ఎప్పుడువచ్చారు పద్మినీ?" అన్నాడు.

"ఏడు గంటలకు వచ్చాను. మీరుత్వరగా ముఖం కడుక్కోండి. కాఫీ తెస్తా"నంది పద్మిని.

"పద్మినీ! నీ కెందుకీ శ్రమ? ఉద్యోగం చేసే నీకు తీరికేదీ? నువ్వీపనులు చేయడం నా కేమాత్రం ఇష్టంలేదు. నువ్వేమనుకున్నా సరే!" అన్నాడు ప్రభాకర్ [illegible] తీసుకొని టవల్ మీదవేసుకుంటూ.

"ఆ, ఏం ఫరవాలేదు! జీవితంలో ఒకరి [illegible]

ఉపాధ్యాయుడు—కలియుగం అంతం కావడం గప్‌చుప్‌గా జరగదు. అప్పటి సూచనలు ఏమైనా మీరు చదవగా తెలుసుకొన్నవిగాని, విన్నవిగాని చెప్పండిరా.

ఒక విద్యార్థి—చిన్నముద్ద పూర్తిగా నీటిలో మునిగిపోతుందని మా బామ్మ చెప్పిందండి.

—[illegible] ([illegible])

చేసుకోనడంవల్ల కలిగే ఆత్మసంతృప్తిముందు ఈ ఉద్యోగం చాలాచిన్నదిగా కనిపిస్తోంది. ఈ ఉద్యోగంలో చేరడం నా ఉద్దేశం కేవలం డబ్బు సంపాదించవమేకాదు, నా తోటిప్రజలకు నేనుచేయగలిగిన కనీసపు 'సోషల్ సర్వీస్' అనుకొంటాను" అంది పద్మిని.

"నీలాంటి నిస్వార్థపరులు ఈలోకంలో చాలా అరుదు పద్మినీ. నీకెలా కృతజ్ఞత చెప్పాలో తెలియడంలేదు," అన్నాడు ప్రభాకర్ అమృతమయమైన ఆమె నవనీత-మృదు-హృదయాన్ని చూచి అశ్చర్యపోతు తూ. పెను ఎడారిలో మృగతృష్ణని చూచి భ్రమించి దగ్గరకుపోయి నిరాశపొందిన వారికి ప్రక్కనే ఒక ఒయాసిస్సు కనిపిస్తే పొందే ఆనందం, సంతృప్తి అతనిలో వెల్లివిరిశాయి. ఇప్పుడు జీవితానికి అర్థం కనిపిస్తోంది. ఈనాడు అంతులేని అఖాతానికి తీరం కనుచూపు మేరలో కనిపించసాగింది.

ప్రభాకర్ మొహంకడుక్కునివచ్చి పద్మిని చేసియిచ్చిన కాఫీ ఎంతో ఆప్యాయంగా త్రాగుతున్నాడు. ఆనాడు పద్మావతి చేసి ఇచ్చిన కాఫీని జ్ఞప్తికి తెచ్చింది. కాఫీ గ్లాసులో పద్మావతి ప్రతిబింబం మెఱిసి "నేను మరోరూపంలో అవతరించి మీదగ్గరకు వచ్చాను. గుర్తుపట్టలేదూ?" అన్నట్లు పలికింది. తెగిపోయిన అతని జీవితవీణకు కొత్తతంత్రులు అతికించబడ్డాయి. గాయం ఒక చిన్న గాయనిమాత్రం మారింది. అపశ్రుతులు తొలగిపోయి అతని జీవితం మధుర గీతాన్ని వినిపించసాగింది.

"అమృతంలా వుంది కాఫీ" అన్నాడు ప్రభాకర్ పద్మినివైపు చూసి. మీకు అమరత్వాన్ని ప్రసాదించడానికే వచ్చాను అనుకొంది పద్మిని మనసులో.

"ఊరికే అలా అంటారు కాని అదే అమృతం అయితే దేవతలు యిక్కడికి పరిగెత్తుకురారూ?" అంది పద్మిని నవ్వుతూ.

"ఒక దేవతమాత్రం అప్పుడే వచ్చేసింది" అన్నాడు ప్రభాకర్ ఆమె నవ్వుకు శ్రుతి కలిపి తనూ నవ్వుతూ.

ఈ దేవత కోరేది అమృతం ఒక్కటేనా? అనుకొంది పద్మిని.

"బలే చమత్కారులే!" అంది పైకి.

"అది సరేగానీండి, సాయంత్రం మీరు ఇక్కడనే వుండండి. 8 గంటలకు నేను వస్తాను. బజారు వెళ్లి కొన్ని ముఖ్యసామానులు కొనాలి. మరచిపోకండి" అని పద్మిని చేతి వాచీ చూచుకుంది...8 అవుతోంది.

"ఓ. అలాగే!" అన్నాడు ప్రభాకర్. అతనికి వెయ్యి ఏనుగుల బలం వచ్చింది. యింత హుషారుగా అతనెప్పుడూ లేడు.

"ఆఫీసుకు టైం అవుతోంది. యిక వస్తా" నని పద్మిని వెళ్ళిపోయింది. ఆమె చూపే ఆదరణకు అతడు ఉక్కిరిబిక్కిరయ్యాడు.

‘ఎవరీ పద్మిని’ తనకి, ఈమెకి ఏమిటి సంబంధం? ఇది ఏమన్నా ఋణానుబంధమేమో! నిజంగా పద్మిని ఎంత మంచిది! తోటిప్రాణి కష్టాలలోవుంటే చూచి తహతహలాడే ఈమె ఏ దేవతాకుటుంబానికో చెందినదై యుండాలి. తనకు పునర్జన్మ ప్రసాదించిన పుణ్యమూర్తి’...ఆమెనుగూర్చి దీర్ఘాలోచనలో పడిపోయాడు ప్రభాకర్.

5

ఆ సాయంత్రమే ప్రభాకర్‌తో బజారుకెళ్ళి అవసరమైన సామానులను కొనిపించింది పద్మిని. ఆనాటినుండి ఆమె రెగ్యులర్‌గా ప్రొద్దున్న, సాయంత్రం అతనికి వంట వండిపెట్టి, తృప్తితో బరువెక్కిన గుండెలతో యింటికి వెళ్ళేది. ఆమెయిల్లుకూడా దగ్గరోనే అవడంవల్ల ఆమెకి కష్టంలేకపోయింది. ఒకనాడు ఆమె అతనిని సినిమాకు రమ్మని బలవంతంచేసింది. ప్రభాకర్ సినిమాకు వెళ్ళడమే పూర్తిగా మానుకొన్నాడు. అటువంటి మానసోల్లాస కారణమైన వినోదాలులేకపోవడంవల్ల కూడా అతడీవిధంగా ‘పెసిమిస్టు’గా మారాడని పద్మిని గ్రహించి కొత్తగా రిలీజ్ అయిన ఒకపిక్చర్‌కి తీసుకొని వెళ్ళింది. అతను సినిమాను వెర్రిఆనందంతో చూస్తున్నాడని ఆమె కనిపెట్టింది. కాని చివరఘట్టంలో అతను సీరియస్‌గా ముఖంపెట్టి ఏదో ఆలోచించడం మొదలుపెట్టాడు. సినిమా అయిన తర్వాత అతనిని “ఎలావుంది షో?” అని ప్రశ్నించింది ఆమె.

ప్రభాకరుడు

“నాకు నచ్చలేదు. చివర కథానాయకుడు తనని అంతగా ప్రేమించినభార్య చనిపోగానే ఆమెను విస్మరించి ఆమెచెల్లెల్ని వివాహం చేసుకోవడానికి సిద్ధపడడం నాకు బాగుండలేదు. ఇది ప్రకృతివిరుద్ధం” అన్నాడు ప్రభాకర్.

“ఎంత మాత్రం కాదు. లోకంలో ఏభార్య అయినా భర్తసౌఖ్యానికి ఏలోపంవచ్చినా చూచి సహించలేదు. తనని మర్చిపోయి మీ సౌఖ్యానికి ఏలోటూరాకుండా చూసుకోండి అని చనిపోవడంలో అసహజత్వం గాని, ఆమెమాట చెల్లించడంలో భర్తతప్పు గాని ఏమీలేదు” అంది పద్మిని.

“పురుషుల్లో ఆమాత్రం త్యాగంచేసేవారు లేరంటావా?” అన్నాడు ప్రభాకర్ ఉద్రేకంతో.

“లేరని నేననను. కాని దానివల్ల అతనికి గాని, చనిపోయిన భార్యకు గాని ఆత్మశాంతి వుండదు. జీవితాంతం ఒంటరిగా వుండి బ్రతుకు వృథాపూరితం చేసుకోవడం కన్నా మరొకర్ని వివాహమాడితే అతనిజీవితమూ బాగుపడుతుంది. స్వర్గంలోని అతని భార్య ఆత్మక్షోభా తగ్గుతుంది” అన్నది పద్మిని.

ప్రభాకర్ మౌనం వహించి నడుస్తున్నాడు. అతనిని వేధించేసమస్య ఇన్నాళ్ళకు పరిష్కారం అవడంవల్ల అతనిమనస్సు చాలా తేలికఅయినట్లు ఫీలయ్యాడు. అనుభవం లేకపోయినా పద్మిని మాట్లాడేతీరును అభినందించకుండా వుండలేకపోయాడు ప్రభాకర్.

6

పద్మిని ఒకరోజు రాకపోతే ప్రభాకర్ ఒకక్షణం బ్రతకలేడు. ఆమెను చూడకుండా ఒక్కరోజు గడపలేడు. ఇంచుమించు పద్మిని పరిస్థితికూడా అలాగేవుంది. ఎప్పటికప్పుడు తన మనస్సులోని ఆవిషయం (?) ఆమెకు చెప్పేయాలనుకుంటాడు. కాని చెప్పలేకపోతున్నాడు. ఆసాయంత్రం ఆమె వచ్చినప్పుడు ప్రభాకర్ కుర్చీలో కూర్చొని ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ చూస్తున్నాడు. అతనిఅలవాట్లు చాలావరకు మారిపోయాయి. అతనిప్పుడు పద్మిని సహాయంతో నిశ్చలమనస్సును సంపాదించగలిగాడు.

పుస్తకంమూసి ఆమెనుకూర్చోమన్నాడు. ఎదురుగావున్న కుర్చీలో ఆమె కూర్చొంది. ఆమెవైపే చూస్తున్నాడు ప్రభాకర్. ఆమె తొలిసారిగా అతనిముందు సిగ్గుపడింది. తలవంచుకొని చిరునవ్వు నవ్వుకొంటోంది. చిరు దగ్గు దగ్గాడు ప్రభాకర్. ఆమె చటుక్కున తలయెత్తింది. సరాగాలలో అనురాగాలు మ్రోగాయి.

“పద్మా!” అన్నాడు ప్రభాకర్.

ఈ కొత్తసంబోధన ఆమెకు ‘ఏమిటోలా’ వుంది.

“నిన్ను పద్మా అని పిలిస్తే ఏమైనా అనుకొంటావా?”

అతని ఆంతర్యం గ్రహించింది పద్మిని.

"మీరెలా పిల్చినా నాకిష్టమే" అంది.

"పద్మా! నువ్వు ఇక్కడే వుండి పోకూడదూ. నువ్వు లేకపోతే నాకు ఒక్క క్షణం తోచదు. నా కొక్కడికీ సంపాదన ఎక్కువై పోతోంది. ఉద్యోగంగా నేనే ఇక్కడకు వచ్చేయి" అన్నాడు చనువుతో.

"ఇప్పుడు మీకు జరిగే లోటు ఏమిటి?"

"ఎప్పుడూ నా దగ్గర నువ్వు లేకపోవడమే పెద్దలోటు" అన్నాడు. ఆమాటలు పూర్తిగా మారి పద్మిని చెక్కిళ్లను ఎర్రని రంగు వేశాయి; కెంపుల్లా మెరిసే ఆమె అధరాలపై సన్నజాజుల్లా చిరునవ్వులు దొర్లిపోయాయి. ప్రభాకర్ చాయకేసి వచ్చి ఆమెకు చక్కిలిగింతలు పెడుతున్నట్లు తోచింది. ప్రభాకర్ లేచి ఆమె దగ్గరగా వెళ్లి చేతులు రెండూ ఆమె కూర్చొన్న కుర్చీ చేతులపై ఆన్చి ఆమె ముఖమునకు దగ్గరగా ముఖమును చేర్చి ఆమె కన్నుల్లోని "అనంతాంబరంపులినీ నీడల్ని" చూడసాగాడు. ఆమె నిశ్చేష్ట అయింది. జరగబోయేది చూడలేక రెండు కళ్లూ మూసుకొంది.

"పద్మా! నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను" అన్నాడు ప్రభాకర్. ఆమాటలు ఎక్కడో లోతుల్లోంచి వచ్చాయి. వచ్చి ఆమె అంతరాంతరాల్లో ప్రతిధ్వనిస్తూ అంతరించాయి. స్పర్శను బట్టి శబ్దం తన వీనులకు తగిలేసరికి నేత్రాలను విప్పింది. ఆమె ఒళ్లు ఒకసారి గగుర్పాటు చెందింది. హృదయం ముకుళించుకుపోయి గాలుస్తోంది. పట్టుతప్పిన మనస్సును స్వాధీనపరచుకొని అతనితో అన్నది:

"సారీ, ప్రభాకరం గారూ, నేను మీకు చేతనైనంత సహాయం చేయడానికి వచ్చాను గాని ఏ యితర ఉద్దేశం నాకు లేదు. మరొక అందమైన యువతిని చూచి వివాహం చేసుకోండి. నేను మీకు తగను" అంటూ అతని జవాబుకైనా ఎదురు చూడకుండా వెళ్లిపోయింది విసురుగా. నిశ్చేష్టుడైపోయాడు ప్రభాకర్. ఇలా జరుగుతుందని అతడూహించలేదు. అనవసరంగా తొందరపడ్డానని చింతించాడు. ఆమె సుకుమార హృదయాన్ని నిష్కారణంగా గాయపరచాడు తను. తన పాపానికి నిష్కృతి లేదు. ఏ ముఖం పెట్టుకొని రేపు ఆమెను చూడగలడు? యిక తను ఒక క్షణం ఇక్కడ వుండలేడు అని బాధపడ్డాడు.

ప్రొద్దున్నే ఆమె వచ్చేసరికి సామానులు సర్ది బెడ్డింగు కడుతున్నాడు. ఆమె ఆశ్చర్యపోయింది.

"ఎక్కడికీ ప్రయాణం?" అంది పద్మిని నిన్న నేమీ జరగనట్లే. అతను మాట్లాడలేదు. అతని పనేదో అతను చేసుకుపోతున్నాడు.

"మీరెక్కడికీ వెళ్లడానికి వీల్లేదు" అంది పద్మిని గట్టిగా.

"పద్మా! దేవతలమధ్య మనుష్యులు బ్రతకలేరు. ఎందుకు ఇక్కడ వుండి నేను. నన్ను వెళ్లనీ?" అన్నాడు ప్రభాకర్ శూన్యంలోకి చూస్తూ.

"ఎక్కడకు వెళ్తారు?"

"ఏమో నాకు తెలియదు. నేను బాగా అర్థం చేసుకున్నాననుకొన్న వ్యక్తి నన్ను అపార్థం చేసుకొంది. ఆమే నిరాదరణ చూపితే నాకీ లోకంలో ఉండడానికే అర్హత లేదు" అతని హృదయం పడే బాధను అతని మాటలు అనువదించాయి.

"ఆగండి మీరే గెలిచారు. మీ అనురాగం ఎటువంటిదో తెలుసుకోవాలని ఈ చిన్న పరీక్ష పెట్టాను. మీకు బాధ కలిగిస్తే నన్ను క్షమించండి. నిన్న కఠినంగా ప్రవర్తించినందుకు ఏమీ అనుకోకండి. ఇన్నాళ్ళు మీకు సేవచేసి మిమ్మల్ని బాగా అర్థం చేసుకొన్న నేను మిమ్మల్ని గాక మరెవర్ని..." మిగతా మాటలు ఆనందబాష్పాలుగా మారి ఆమె కన్నుల్లో నిలిచాయి.

తెల్లబోయిన ప్రభాకరం బెడ్డింగ్, పెట్టె అక్కడ పడేసి అమాంతంగా వచ్చి ఆమెను గాఢంగా కౌగిలించుకొన్నాడు.

"అమ్మ దొంగా! ఎంత నాటకమాడావు? ఇంకా నేను నిజమే అనుకొన్నాను. యూ మిశ్చివస్ గరల్!" అన్నాడు ఆమె పాల బుగ్గని మృదువుగా గిల్లుతూ.

ఆనందం అనే మాటకు పూర్తిగా అర్థం తెలుసుకొంటోంది పద్మిని ఈరోజున. కొన్ని క్షణాలు గడిచాయి అలా.

"రేపు నువ్వు వచ్చేటప్పుడు ఆఫీసులో వున్న కవర్లన్నీ పట్టుకొనిరా" అన్నాడు ప్రభాకర్.

"మళ్ళీ మొదలుపెట్టారూ. మీకు మీరే వ్రాసుకోవడానికా?" అంది నవ్వుతూ.

"అది పూర్వజన్మలో. యీ జన్మ వేరు. యీ ప్రభాకర్ వేరు. నేను ఆలోచించేది మన వివాహం విషయం. నా మిత్రులకీ నీవాళ్ళకీ ఆ విషయం వ్రాయవద్దూ మరి! మన పెళ్లి కొండపై జరగాలి. ఏమంటావు?"

ఒకసారి మనస్సులో ఆ ఏడుకొండల వాడ్ని తలచుకొంది పద్మిని. ★



31-8-60 బుధవారం మొదలు
6-9-60 మంగళవారం వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రతివిషయంలోనూ ధైర్యంతో ముంగుకు పోగలుగుతారు. వృత్తిలో పైవారివల్ల మాట వచ్చేటట్లు తోస్తుంది. కాని దైవబలంవల్ల తప్పుకో గలుగుతారు. ఉత్తరపుదిక్కు ప్రయాణం చేయవలసి వస్తుంది. ధనసంబంధమైన వ్యవహారాలు అసంతృప్తికరంగా పరిష్కారం అవుతవి. కుటుంబ ఆదాయం పెరుగుతుంది. విలాసవినోదాలకై ఖర్చు విశేషంగా చేస్తారు. అయితే ఉత్సాహం లోపించే అవకాశాలున్నవి. పేరుప్రతిష్ఠలు కలిగినటువంటివారి తోడ్పాటు లభిస్తుంది. ఈ సమయంలో లభించిన అవకాశాన్ని వినియోగించుకొనటం మంచిది. అత్యాశకు పోతే చిక్కుపడవలసి వస్తుంది. చల్లగా మాట్లాడుతూ మిమ్మలను మిమ్మలను ఇబ్బంది పెట్టేవారుంటారు. జాగ్రత్త 1, 2, 3 లలో బంధువులవల్ల అనుకూలత, గౌరవప్రాప్తి, దైవచింత.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఏమిజరుగుతూ ఉంటుందో చూస్తూ ఉండటం మీపని. ఈ సమయంలో మీ ప్రవర్తనను ఆక్షేపించేవారు ఉంటారు. అయినా మీకేవిధంగాను నష్టకష్టాలుండవు. విద్యావ్యాసంగాలకు అనుకూలంగా ఉంటుంది. మనశ్శాంతి లభిస్తుంది. శుభవార్తలు తెలుస్తవి. వ్యవహారరంగంలో మీ ఊహాలు చాలావరకు నెరవేరుతవి. డబ్బు అప్పు ఈయవలసిన అవసరం ఏర్పడుతుంది. విలువగల వస్తువులు విక్రయించటానికి అనుకూలమైన సమయం. తూర్పు ఉత్తర దిక్కులనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి.

వారాంతంలో స్నేహితుల సలహాలను ఆలోచించి ఆచరించటం అవసరం. ఉద్రేకాన్ని తగ్గించుకొనండి. 31, 1 తేదులలో దేహశ్రమ, వృత్తిలో బాధ్యతలు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

బుద్ధిచురుకుదనంతో చిక్కు వ్యవహారాలను సులభంగా ఒకనిర్ణయానికి తీసుకుని రాగలుగుతారు. మొత్తంమీద కొంత ధననష్టంమాత్రం తప్పదు. స్నేహవర్గంలో కలహాలు వస్తవి. ప్రయాణాలు సుఖంగా జరుగక పోయినా పనులుమాత్రం నెరవేరుతవి. ఆదాయం పెరుగుతుంది. ముఖ్యమైన లెక్కలు, వ్యవహార పత్రాలు మొదలయినవి వ్రాయటంలో జాగ్రత్తగా ఉండటం అవసరం. కుటుంబంలోని వారితో అనుకూలమైన వాతావరణం కనుపిస్తుంది. ఒకరిద్దరు స్నేహితులు మీకు సమయానుకూలమైన సలహాలు ఇస్తుఉంటారు. అందువల్ల కార్యసిద్ధి ధనలాభము ఉంటవి. వారాంతంలో ఇతరుల మూలంవల్ల కలహాలు, ధనవ్యయం కలుగవచ్చు. 2, 3 లలో శుభసంతోషాలు, యోగ్యతకలవారి స్నేహం.

గ్రహస్థితి

వృషభంలో అంగారకుడు, సింహంలో సూర్య బుధ రాహువులు, కన్యలో శుక్రుడు, ధనుస్సులో గురు శనులు కుంభంలో కేతువు, ధనుర్మకర కుంభ మీనాలలో చంద్రుడు.

* * *

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

ప్రస్తుతం కుటుంబ సమస్యలు మిమ్మలను చికాకుపరచే అవకాశాలున్నవి. ముఖ్యంగా ధనవిషయంలో నిర్మొహమాటంగా ఉండటం మంచిది. ఆదాయంకంటే ముందుగా ఖర్చులు ఎగుగుతూ ఉంటవి. వృత్తిలో స్వయంగా శ్రమపడి ఉన్నతస్థితికి పోగలుగుతారు. కాని, మీ స్వంతమనుష్యులవల్లనే ప్రతిబంధకాలు వస్తు ఉంటవి. విశేషంగా లాభించగల వనువున్న వ్యవహారాలలో గౌరవము మాత్రం దక్కుతుంది. నౌకరులు మొదలయినవారి అజాగ్రత్తవల్ల కార్యబాధ్యతలు పెరుగుతవి. రాజకీయాలలో అనుకూలత, ఉత్సాహము తగ్గే సూచనలున్నవి. బంధువుల రాకపోకలు ఎక్కువ. డబ్బుకు సంబంధించిన లావాదేవీలలో తొందర పనికిరాదు. 5, 6 లలో అపవాదులు అనారోగ్య సూచనలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

సాహసంతో పనులు నెరవేర్చుకుంటారు. మధ్యమధ్య కలతలు వస్తూ ఉంటవి. వ్యాపారంవంటి వృత్తులలో విశేషంగా డబ్బు వినియోగించవలసి వస్తుంది. క్రొత్తవారిని నమ్మి నష్టకష్టాలను పైన వేసుకొనవలసివస్తుంది. స్వంత ఉపయోగం నిమిత్తం కొనే వస్తువులు సంతృప్తికరంగా ఉండవు. న్యాయం నిమిత్తం అయినవారితోనే విరోధించవలసి వస్తుంది. మొత్తంమీద పట్టుదలతో విజయంపొందగలుగుతారు. ఆరోగ్యం గురించి శ్రద్ధ అవసరం. అధికారులవల్ల అనుకూలత ఉంటుంది. కుటుంబ విషయాలలో పట్టుదలలు తగ్గించుకొనటం మంచిది. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. 4, 5 లలో భాగస్తులవల్ల చిక్కులు, పడమర దిక్కునుంచి కష్టవార్తలు.

* * *

కన్య

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఓర్పుతో బండిని నడుపుకొని పోగలుగుతారు. సమయానుకూలతతో మీమార్గాన్ని సరిచేసుకుని అంతస్తును కాపాడుకుంటారు. స్వల్పవిషయాలతో మనస్సు చికాకుపడుతూ ఉంటుంది. ధనవిషయంలో ధారాళమైన సమయం. గౌరవం పెరుగుతుంది. వృత్తి ఉద్యోగాలలో అనుకూలమైన సమయం. ప్రయాణ సూచనలున్నవి. వారం రెండవ భాగంలో ఇతరుల నిమిత్తం శ్రమపడవలసి వస్తుంది. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం లభిస్తుంది. కుటుంబంలో శుభపుణ్యకార్యాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. సాహిత్యరంగంలో ఉత్సాహము, అందుకు తగినట్లు అవకాశాలు లభిస్తవి. 31, 1 లలో పండి

తుల పరిచయం, మనశ్శాంతి, ఆదాయాభివృద్ధి.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

సంపాదన బాగానే ఉంటుంది. కాని, ఖర్చులు అంచనాను మించటంవల్ల సమర్థించుకోవటం శ్రమగా తోస్తుంది. సమయస్ఫూర్తితో అపవాదులు రాకుండా తప్పించుకోగలుగుతారు. కుటుంబంలోనివారి అనారోగ్య కారణాలవల్ల మనశ్శాంతి తగ్గుతుంది. నిరుపయోగమైన వస్తువులు కొనటంవల్ల పశ్చాత్తాపపడవలసివస్తుంది. అవతలివారి ఆడంబరాన్ని చూచి మోసపోయే అవకాశాలున్నవి. ప్రయాణాలు సుఖంగా నెరవేరుతవి. కొన్ని సందర్భాలలో జ్ఞాపకశక్తి లోపించటంవల్ల ముఖ్యమైన పనులు నిలచిపోతవి. ఉత్తర దిక్కునుంచి శుభవార్తలు తెలుస్తవి. వారాంతంలో త్రిప్పట అధికంగాఉంటుంది. 5, 6 లలో ఆందోళన, వృత్తిలో ఇతరుల వల్ల మోసం, అధిక శ్రమ.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

అన్ని విధాలా మీ శక్తిసామర్థ్యాలను ప్రయోగించుకుని కార్యసిద్ధి పొందగలుగుతారు. మీ మాటకు గౌరవం లభిస్తుంది. వృత్తిలో పోటీ యున్నట్లు కనిపిస్తుంది. చివరకు ఫలితం బాగుంటుంది. భాగస్తులతో కలసి చేయు పనులలో మార్పులు, చిక్కులు ఆరంభంకాగలసూచనలున్నవి. ఉద్రేకం అధికమవుతుంది. ఉష్ణాధిక్యంవల్లను, నరముల బలహీనతవల్లను అనారోగ్యం చేస్తుంది. బంధువులవద్దనుంచి వచ్చే వార్తలు మిమ్ములను నిరుత్సాహపరచగలవు. గ్రంథరచయితలకు ప్రోత్సాహకరమైన కాలం. మీ వల్ల సహాయంపొందిన వారే అపకారం తలపెట్టేవారుంటారు. జాగ్రత్త. 31, 1 తేదులలో 2, 3 లలో సన్మానం, వృత్తిలో అభివృద్ధి, పుణ్యకార్యాలు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ ప్రథమ పాదం)

మీ పరిస్థితులలో పెద్దమార్పు కనుపించకపోయినా లోకులదృష్టిలో మీ అంతస్తు పెరుగుతుంది. ఇంతకుముందున్నటువంటి భయాందోళనలు తొలగిపోతవి. కొన్ని సమయాలలో నీచకార్యములయందు ఆసక్తి కలుగుతుంది. మిత్రులతో కలహప్రసంగాలు ఆరంభం కాగలవు. చేతికి అందివచ్చినట్లున్న

బంగారు ధర 5, 6 లలో మాత్రం కొద్ది తేజీవస్తుంది. వెండిధర, 31, 1 లలో పెరిగి మరల తగ్గుతుంది. వారాంతంలో అకస్మాత్తుగా పెరుగుతుంది.

పసుపుధర ఈవారం మందీలో నిలుస్తుంది. వేరుశెనగ నువ్వుధర వారం రెండవ భాగంలో కొద్దితేజీ, నూనెధర కొద్దితేజీలో నిలకడ.

పూవుల నూనెధర తేజీ, మిర్చిధర కొద్దిగా పెరుగుతుంది. శనగలు ధర వారం రెండవభాగంలో తేజీ.

ఫలితం తప్పిపోయే అవకాశాలున్నవి. వృత్తిలో ముందుముందు అభివృద్ధిని సాధించగల సూచనలు ఆరంభమవుతవి. ఈ సమయంలో ఇతరులకు ఇచ్చిన డబ్బుకాని, వస్తువులుకాని తిరిగి వచ్చేవరకు జాగ్రత్తగా చూచుకోవటం అవసరం. యంత్రాలు ఉపయోగించే సందర్భాలలో అలక్ష్యంగా ఉండవద్దు. 3, 4 లలో ధనలాభం, శుభసంబంధమైన ఖర్చులు, ప్రయాణ సూచనలు.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

స్థిరత్వంలేని ఆలోచనలతో చిన్నచిన్న పనులను కూడా చేయలేకపోతారు. వృత్తి వ్యాపారాలలో నిదానంగా అనుకూలత కనుపిస్తుంది. క్రొత్త మనుష్యులతో సంబంధం ఏర్పడుతుంది. కుటుంబంలో అనుకూలమైన కాలమే. ఖర్చులుమాత్రం అధికం. మీ మంచితనాన్ని ఆధారం చేసుకుని మిమ్ములను వత్తిడిపెట్టే మనుష్యులుంటారు. ఇతరుల వ్యవహారవిషయాలలో జోక్యం పెట్టుకోకుండా ఉండటం అవసరం. ఇతరుల సలహాల వల్ల మీ పనులు చెడిపోయే అవకాశాలున్నవి. పిల్లలకు అనారోగ్యం చేస్తుంది. 5, 6 లలో కుటుంబ కలహాలు, ధననష్టం, త్రిప్పట.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఆలోచించుకునే అవకాశం లేకుండా ఒకదాని తరువాత ఒకటి సమస్యలు ఎదురవుతూఉంటవి. స్వంత మనుష్యులు కూడా విరోధివర్గంలో చేరుతారు. ఆదాయంమాత్రం బాగుంటుంది. పెద్దమనుష్యుల సలహా, సహాయము లభిస్తవి. దేహసౌఖ్యం లోపిస్తుంది. సకాలంలో నిద్రాహారాలు ఉండవు. శుభకార్యప్రయత్నాలు అనుకూలిస్తవి. కుటుంబంలోనివారితో తరుచు అభిప్రాయభేదాలు వస్తున్నా కార్యక్రమాలు ఆటంకం లేకుండా జరుగుతూఉంటవి. చిన్నచిన్న ప్రయాణాలు చేయవలసివస్తుంది. 31, 1 లలో లాభవార్తలు, అధికారుల స్నేహం, ధర్మచింత.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

మనోనిబ్బరం బాగుంటుంది. తలపెట్టిన పనులు జయప్రదంగా జరుగుతవి. సంఘకార్యాలలో ఆసక్తి పెరుగుతుంది. మీరు శ్రమపడి సాధించిన ఫలితాన్ని స్నేహితుల నిమిత్తం వదులుకోవలసివస్తుంది. జట్టు వ్యాపారంవంటి పనులకు ఇతరులు ప్రోత్సహిస్తారు. కాని తొందరపడతగిన సమయం కాదు. ఇతరుల మధ్యవర్తిత్వపు బాధ్యతలు పైన వేసుకోతగిన సమయంకాదు. వృత్తి వ్యాపారాలలో చిక్కులు తీరి చురుకుగా ముందుకు పోగలుగుతారు. ధన సంబంధమైన లావాదేవీలలో కలహాలు వచ్చి సమసిపోతవి. కుటుంబంలో సుఖశాంతులు లభిస్తవి. 2, 3 లలో దైవకార్యాలు, బంధుదర్శనం, అనారోగ్య సూచన.

-దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి



మహిళాలోకం

వనితల రచనల్లో వాస్తవికత

ఎమ్. కామాక్షి


ప్రస్తుత దేశకాలపరిస్థితుల ననుసరించి స్త్రీలు అన్నిరంగాల్లో ముందడుగు వేస్తున్నారు. స్త్రీ రచయిత్రిగా జీవితంలోని లోటుపాట్లు ఎంతవరకు అవగాహన చేసికున్నదో - జీవితాన్ని యథాతథంగా తన రచనలో ఎంతవరకు ప్రతిబింబింప జేస్తున్నదో - కనీసం అలా చేయటానికి ఎంతవరకు కైవంచన లేకుండా ప్రయత్నిస్తున్నదో - రచయిత్రిగా పాఠకలోకం పట్ల తన బాధ్యత నెంతవరకు నిర్వర్తిస్తున్నదో - తెలుసుకుంటేగాని సాహిత్యరంగంలో స్త్రీ సాధించిన పురోభివృద్ధి తెలుసుకోవటం కష్టము. నాటకరంగంలో నటుని నటనా కౌశలము నటునికంటె ప్రేక్షకునికి తెలిసినట్లు, క్రీడా రంగంలో ఆటగారికంటె ఎవ రెవిధంగా ఆడేదీ చూపరులు నిర్ణయించినట్లు, సాహిత్య రంగంలో రచనానైపుణి రచయితకంటె పాఠకలోకం బాగా నిర్ణయించగలుగుతుంది.

స్త్రీకి సహజంగా సాహిత్యమందుగల అభిరుచిని ప్రోత్సహించటానికి నైతేనేమి - తన చుట్టూగల పరిధిని ఆవరించిన సమస్యలు, వింతలు విశేషాలు ముచ్చటించుకోటానికి అవకాశం యివ్వాలన్న సత్సంకల్పంవల్ల నైతే నేమి - నేడు స్త్రీ రచయిత్రిగా పైకి రావటానికి అనేక అవకాశాలు కల్పించబడ్డాయి. ప్రతి పత్రికలోను స్త్రీల రచనలకుగాను కొన్ని పుటలు కేటాయించడము మనము చూస్తున్నదే. స్త్రీలకని కేటాయించబడిన పుటలు అట్టే నిండిపోతున్నాయంటే అతిశయోక్తి గాదు. తమకు లభించిన అవకాశాల నెంతవరకు సద్వినియోగపరచుకుంటున్నారా - రచయిత్రిగా స్త్రీ తన బాధ్యత నెంతవరకు గుర్తించిందో - ఎంతవరకు తనను తన రచనలను ఆశ్రయించిన పాఠక లోకానికి న్యాయం చేకూరుస్తున్నదో ఒక్కసారి వెనక్కు తిరిగి సింహావలోకనం చేసుకోటం ఎంతైనా అవసరం.

ఒకరిద్దరిని మినహాయించి ఎక్కువగా వెలువడుతున్న స్త్రీల రచనల్ని దృష్టిలో వుంచుకొని చూస్తే రచనల్లో చాలవరకు సుఖాంతాలే వుంటున్నాయి. కథాగమనం ఎప్పుడూ పూలబాటనే, సౌరభం బాటునే సాగుతుంది. రచన లెప్పుడూ జీవితమార్గమంతా పూలపాన్పు - ముళ్ళనేవి ముచ్చటకైనా వుండవని స్ఫురింపజేస్తాయి. రచనలనగా స్త్రీల రచనలనే విషయం పదే పదే చెప్పనవసరం లేదనుకుంటా! అనుక్షణమూ మనకు కనిపించే జీవితంలోని వైరుధ్యం రచనల్లో కాగడావేసి వెదికినా కనుపించదు. దీనికి కారణ మేమిటని ఆలోచిస్తే, రచయిత్రులలో సుఖాలతోపాటు కష్టాలు గూడ వెనువెంటనే యుంటాయన్న పరమసత్యాన్ని పూర్తిగా విస్మరించారనటం కన్న, అలా కష్టాలు సుఖమయజీవితాన్ని చెప్పినంత వుత్సాహంతో నలుగురితోటి చెప్పుకోటాని కంగీకరించకపోవటం అనే లక్షణము కారణమనిపిస్తుంది. దుఃఖపూరితమైన సంఘటనలను, కష్టమయ జీవితాన్ని ఇతరులముందు ఉన్నదున్నట్లు కలాని కర్పించే సాహసము స్త్రీలకి లేదేమోననిపిస్తుంది. జీవితంలో ఎక్కడో నూటికి కోటికి కనిపించేఅదృష్టాన్ని ఆధారంగా చేసికొని కథలు సుఖాంతము కావాలన్న తన ఆశయాన్ని, అంతర్గత భావాన్ని దానిలో ఇమిడించి ఆనందిస్తుంది. రచనల్లో ముఖ్యంగా జీవితం యథాతథంగా చిత్రింపబడకపోవట మటుంచి, జీవితంలో ఏది లేదే అసంభవమో, అదే సంభవమయేలా చేయాలని శతవిధాల ప్రయత్నించి, చివరకు కృతకృత్యురాలయి తాత్కాలి కానందాన్ని అనుభవిస్తుంది. కాని ఒక్కసారి ఆత్మవిమర్శ చేసి చూచుకుంటే ఎక్కడో తప్పు చేసినట్లు బాధపడకుండా ఉండలేదు. ఉన్నదున్నట్లు చిత్రించకుండా యీ విధంగా ఉంటే జీవితం చాల బావుంటుందని; అలాటి తన వూహా చిత్రాన్ని అందించి తన్ను తాను మభ్యపెట్టుకోజూస్తుంది. రచనలో అతి జాగ్రత్తగా విషాదకరమైన సంఘటనలను, తా నొకటి తలచినపుడు విధి వక్రించి, పరిస్థితులు వత్తిడిచే వ్యక్తి బానిస అయి వానికి లొంగిపోవటము-ఇలాటి వన్నీ విరి పారవేసి, మనం అనుకున్నవి అనుకున్నట్లు జరుగుతాయి - జీవితం స్వర్గం అన్న తీరున సాగనిస్తుంది. తత్ఫలితంగా రచనల్లో ఎప్పుడూ ఎడతెగని తీపి కన్పిస్తుంటుంది ఆ వెగటు కలిగించే తీపి అన్ని రుచులూ అనుభవించటం తెలిసున్నవా రెవరూ భరించలేరు. ఇలాంటి తీపి తప్ప మరో రుచిలేని రచనలు వాస్తవికత కెంతో దూరంగా ఉంటాయని వేరే చెప్పనవసరము లేదు.

కాని జీవిత మంతా దుఃఖమయం అని గాదు యీ వ్యాసం సారాంశం. జీవితం ఒక విధంగా ఉగాది పచ్చడి లాటిది. దానిలో ఉండవలసిన అన్ని రుచులూ ఉంటేనే అది రాణిస్తుంది. అప్పుడే దాని కొక విశిష్టత వస్తుంది. అలా కాక ఒక్క తీపి మాత్రమే ఉండాలంటే అది బెల్లపు పాకం తప్ప మరోటి కావడాని కాస్కారం లేదు-అలా అయిన పక్షంలో దాని కంత విశిష్టత లేదనే చెప్పాలి. అసలు జీవితాన్ని యథాతథంగా స్వీకరించక, దానిలో కృత్రిమపు పాలు ఎందుకు చేర్చాలి? సహజంగా అనాదినుండీ వచ్చే సుఖదుఃఖాల జంటను విడదీయట మెందుకు? దుఃఖంనుంచి సుఖాన్ని వేరుచేసి రచన లెప్పుడూ ఒడుదుడుకులు లేకుండా పయనించాల నెక్కడుంది? జీవితంలోని కటికసత్యాలు మనముందు విలయతాండవం చేస్తున్నా మనం వానివైపు కన్నెత్తి చూడకుండ వుండటంలో అర్థమేమిటి? రచనల్లో సుఖాంతాలయిన వాటి ప్రభావంకంటె జీవితానికి సన్నిహితంగా ఉంటూ వాస్తవంగా ఉండే హృదయాన్ని కదిలించివేసే

ఎప్పుడూ ఇంతే—47 శంకర్



సన్నివేశ ప్రధాన రచన ప్రభావం ఎప్పుడూ మిన్నగా ఉంటుంది.

కాని రచనల్లో మాదిరి జీవితబాట అంత సరళమైనదా కాదా - నిత్యజీవితంలో రచనల్లో పేర్కొనబడే పరిపూర్ణత కొంతవరకు సాధ్యమున్నదో - యివన్నీ ఆలోచిస్తే బోధపడకపోవు. వ్యక్తిలో అందం, చందం, సిరిసంపద లుంటే విద్యాగంధ ముండకపోవచ్చు, పైవన్నీ ఉన్నా శీలసంపద లేకపోవచ్చు లేక సహృదయత లోపించవచ్చు; అమ్మాయి బి. ఏ చదివిందంటే, ఆమెకు కాబోయే వరుడు తప్పని సరిగా ఏ ఆఫీసరో (?) ఏ యింజనీరో లేక ఏ డాక్టరో అయివుండాలన్నది - రచయిత్రులకు ముడి కథా వస్తువంటే అతిశయోక్తి గాదు. బి.ఏ చదివినవా రందరూ నిజానికి చెప్పుకోదగ్గ అందం కలిగివుంటారని దేమీ లేదు! ఫస్టుక్లాసులో బి. ఏ పాసయిన నాకు తెలిసిన అమ్మాయి ఆకర్షణీయమైనదా కాదా అన్న సంగతటుంచి, మనిషిని చూస్తే చాల జాలి కలుగుతుంది. అంత వికృతరూపులకు ఊరడింపుగా మరోటి తప్పకుండా ఉండి తీరుతుంది. అదే సృష్టిలో విచిత్రం!

అన్నిటినీ మించి కథల్లో కనిపించేమాదిరి అందం, సౌకుమార్యం, సహృదయత సిరిసంపదలు - ఇవన్నీ ఒక మూర్తిలో కన్పించటం చాల అరుదు. బి. ఏ చదవటానికి, సిరిసంపదలు కలిగియుండటానికి ఏమీ సంబంధం లేదు. బాగా ధనవంతులుగా ఉన్నవా రందరూ బి. ఏ లు చదవలేకపోవచ్చు. మధ్య తరగతి మగువలకు బి. ఏ లు పాసుచేసినంత సులభంగా యింజనీరు భర్తో లేక డాక్టరు భర్తో లభిస్తాడని గ్యారంటీ ఏమీ లేదు.

ఏ వ్యక్తిలోకూడ, స్త్రీయే కానివ్వండి, పురుషుడే కానివ్వండి, మనం జీవితంలో సుఖపడటానికి కావలసిన వసు గుణ సముదాయ మంతా మూస పోసుంటుం దనుకోటం చాల పొరపాటనిపిస్తుంది. జీవితపోరాటంలో అనుక్షణమూ నలిగే అసంఖ్యాకుల కెప్పుడూ విజయలక్ష్మి తోడై ఉంటుం దనుకోటం కంటె తెలివి తక్కువతన మింకొకటి లేదు.

ముగించే ముం దొక్కసారి చెప్పవలసిన విషయ మొక్కటుంది. ఈ వ్యాసం వ్రాయటంలోని వుద్దేశము ప్రస్తుతం సాహిత్య రంగంలో పురోగమిస్తున్న రచయిత్రులను దుయ్యబట్టటమూ మాత్రము కాదని, కథా రచనతో బాటు సన్నివేశ సృష్టిలో వాస్తవికత యుంటే పసిడికి తావి అబ్బినట్లు మరింత శోభాయమానంగా రాణిస్తాయన్న విషయానికి ప్రాముఖ్యము యివ్వాల్సిన అవసరముందని నొక్కి చెప్పటంకోసమే నని సహృదయులైన సోదరీమణులు గ్రహిస్తారనుకుంటాను. సుఖదుఃఖాలనేవి కేవలం ధనంతో అత్యంత సన్నిహిత సంబంధం కలిగియుంటాయన్నది కొంతవరకు మాత్రమే సత్యం. అలాగే విజ్ఞానానికి డిగ్రీల చదువుకీ సంబంధం లేదు. అందం, అర్థం, ఆనందం, శాంతి సౌఖ్యాలు - యిలాగ మనకు ఏవైతే ఒకచోట వుంటే బావుంటుం దనిపిస్తుందో వాని నన్నిటిని ఒక్కచోట చూడగలగటం కేవలం కథల్లో సాధ్యమే తప్ప నిత్యజీవితంలో చాలమటుకు సాధ్యంకాదనే పరమసత్యాన్నిపాటికి స్వానుభవంలో చాల మంది గ్రహించుంటారు.

రచన లెప్పుడూ నిత్యజీవితానికి అందుబా

పాకశాల

రెండు కన్నడప్పు పొడులు !

గూరునూల పొడి

అన్నానికి ఎప్పుడూ పప్పూ, చారూ, కూరలూ, ఊరగాయలూ అంటే మొహం మొత్తుతుంది కదూ! కొన్ని క్రొత్త వస్తువులు కూడా అవసరమే! కంది మొదలగు పొళ్ళు అందరికీ తెలుసుననుకుంటాను. కానీ గడ్డినూలు (కన్నడంలో ఉచ్చెళ్లు అంటారు) పొడి చాలా రుచికరమైనది. ఇవి సన్నగా పొడుగ్గా నల్లగా మెరుస్తూంటై. ఇవి చాలా జనానికి తెలియదు. (కన్నడదేశప్పంటి గనుక).

చేసే విధానము:—

అర్ధసేరు గడ్డినూలు బాగా చెరిగి స్వచ్ఛముగా వీరి నిప్పుమీద బాణలిలో వేయించుకోవలెను. ఇవి బాగా వేగిన తరువాత కొంచెంగా చిటపట మంటాయి. అప్పుడు బాణలి దించి మంచి బట్టముల్లో పోయవలెను. వీటిని దంచి జల్లించి మిగిలిన నూకవుంటే దానిని మరి ఒకసారి దంచి జల్లించుకుని మరీ మిగిలిన నూకను సన్నగా దంచి మెత్తముగా కలిపివేయవలెను.

పిమ్మట ¼ పలం నూనె, 2¼ పలం ఎండుమిరపకాయలు, ఉసిరికాయంత బెల్లం-పొడికి తగినంతగా చూసి చారెడు ఉప్పు, నిమ్మకాయంత చింతపండు, కొద్దిగా ఉద్దిపప్పుతో కూడా పోపు వేయించుకుని చింతపండు నూనెలో వేసి మెత్తగా నలగ్గొట్టవలెను. పోపును కూడా దానిలోనే మెత్తగా దంచి కొట్టిన పొడికలిపి నాలుగుమార్లు బాగా దంచవలెను.

ఇదే గూరునూల (ఉచ్చెళ్ళ) పొడి. దీనిని అన్నంలోకి వేసుకుని నెయ్యిగానీ నూనె వేసుకుంటే చాలా రుచిగా ఉంటుంది. దీనిని చాలామట్టుకు కన్నడులు జొన్నరొట్టెల్లోకి వాడుతారు.

వేరుశెనగ పొడి

అర్ధసేరు వేరుశెనగలు ఇసుకలో వేయించుకుని ఎర్రగా వేగిన తరువాత దించి క్రిందపోసి పీటతో బాగా రాచి పలుకులుగా చేయవలెను (ఒకటే సమానంగా). పలుకులను ప్రక్కన ఉంచుకొని 1¼ పలం ఎండుమిర్చి, కొద్దిగా ధనియాలు, కొద్దిగా మెంతులు, కొంచెం మినప్పప్పు ఈ మూడిటిని వేయించి సన్నగా పొడిచేసుకోవలెను. వేసిన వేరుశెనగ లనుకూడా మెత్తగా దంచి కొద్దిగా ఇంగువ, కొంచెం నూనె, నాలుగైదు మిరియాలు, ఆవాలు వేసి పోపుతయారుచేసి పోపుతోపాటు దంచిన పొళ్ళు రెండిటిని కలిపి తగినంత ఉప్పువేసి అంతా మెత్తగా దంచేయాలి. ఇష్టమున్నవాళ్ళు కొత్తిమిరి, కరివేపాకు కూడా పోపులో వేసి దంచుకోవచ్చు. ఇది అన్నానికన్నా చపాతీ, పూరీలకు చాలా బాగావుంటుంది.

పి. సుచరిత

మురపురం [గుల్బర్గా.]

వనితాలోకం

మధ్య తరగతి (ఎక్కువమంది వారే కనుక) జీవితానికి సన్నిహితంగా వుంటూ కష్ట సుఖాల కలయికగా సృష్టిస్తే అందులో వాస్తవికత తప్పకుండా వుంటుంది. ఎప్పుడూ అందని వాళ్ళకు అర్రులు చాస్తూ జీవిత మంతా అశాంతిగా గడపటంకంటె వున్నదాన్లోని మంచిని గుర్తించి, చెడును ఒకకంట కనిపెట్టి ఆ పరిస్థితిని ఎదుర్కొనే ఆత్మ విశ్వాసము మనోధైర్యము, పరిస్థితులకు లొంగక జీవితం సుఖమయం - శాంతిమయం చేసుకోగల గుండె దిటవు, ఓర్పు నేర్పు పాఠకులలో కలిగించే బాధ్యత ముమ్మాటికీ రచయిత్రులదే నంటే అది సత్యదూరం కాదేమో !

★

సరళసలహాకోసం !

మీ సహోదరుడు మనవిచేయడము ఏమనగా, నా పసితనములోనే నా తల్లిదండ్రులు నాకు వివాహముచేశారు. వివాహమంటే ఏమిటో తెలియని నా పసితనములో నాకు మాంగల్యం అందించారని అనుకుంటాను. ఆ అమ్మాయి (అంటే ప్రస్తుతము నాభార్య) మెడలో తాళికట్టినదికూడ ప్రస్తుతము నాకు జ్ఞాపకానికి రావడములేదు. కాని ఈ వయస్సులో ఆ అమ్మాయి అంటే నాకు రోత, ఎక్కడలేని అసహ్యము. కనుక ఆ అమ్మాయికి విడాకులిచ్చి మరొక పెండ్లి చేసుకొన నిశ్చయించుకున్నాను. కనుక దయచేసి నా మనోవేదనను తీర్చుటకు సరళను అడిగి సలహా ఇవ్వగలరని ప్రార్థించుచున్నాను.

వందనములు.

మీ సహోదరుడు.

సమాధానం

మీ మనోవేదన తెలుసుకున్నాను. కాని అందుకు మీ భార్య బాధ్యురాలు కాదు. పూర్వాచారం ప్రకారం మీకు పెళ్లిచేసిన పెద్దలు అందుకు బాధ్యులు. ఆనేరానికి శిక్ష మీరిద్దరూ అనుభవిస్తున్నారు. భార్యకు విడాకులివ్వడం తగదు.

మీరు పురుషులు, విడాకులిచ్చినా నిశ్చింతంగా మరో మనువు చేసుకుంటారు. కాని ఆమె స్త్రీ. ఆమెకు అన్యాయం చేయకండి. మీలో మానవతను కరుణను మేల్కొల్పండి. సహనంతో ఆమెను ప్రేమించడం నేర్చుకోండి. ఇంతకన్న నేనిచ్చే సలహా యేముంది చెప్పండి. ఏం చేసినా ఆమె అభిప్రాయం గమనించండి. —సరళ.

టేబుల్ క్లాత్ మూలలకు

—దువ్వ గజలక్ష్మి (కళింగపట్నం)



వనితా వాణి



సరళ గారూ!

అన్నంతపనీ చేసేటట్లు వున్నారే! అన్ని మంచిగుణాల సమన్వయమే మీరనుకుంటా.

మీరు సలహా లివ్వడం మానుకోకండి. మిమ్మల్ని ప్రోత్సహించడానికి, మిమ్మల్ని అర్థము చేసుకొన్న యువతులెందరో వున్నాము (యువకులూ వున్నారేమో)

సరళకు విరుద్ధముగా నడవడానికి కొందరు విరళలు ఎప్పుడూ వుంటారు. అనాదినుండి వస్తూన్న మానవనైజం. వారికోఅకు కాక పోయినా మాకోఅ కయినా మీరీ సలహా లివ్వడం దయచేసి మొదలెట్టండి.

మీ సలహాలేని వనితాలోకం విలావిలా పోతూందంటే నమ్మండి. మీ సలహాలకు ఎదురుచూస్తున్న

ఎస్. ఎల్. మాధవి (కర్నూలు)

* * *

...వారి సలహా చాలా బాగుంది. నేటి యువతీయువకులకు మంచిదిగానే తోస్తూంది కానీ ఒక విచారం. మీ సలహా అన్నిమతాల వ్యక్తులకూ మంచిదే కానీ మహమ్మదీయ యువతీయువకులకు మీ సలహా పూర్తి వ్యతిరేకం.

మీ హిందువులలో పెళ్ళిచూపులకు వధూవును, వరుడునూ ఎదురెదురుగా కూర్చొని చక్కగా చూపెట్టే ఆచారంఉంది కానీ మహమ్మదీయులలో అలాకాదే? వరుడి తల్లిదండ్రులే వధువును చూసితీరాలి. వరుడు వధువును ఎంతమాత్రమూ చూడకూడదు. వధువు వరుడి తలిదండ్రులకు నచ్చితే వధువు వరుడికి నచ్చినట్టే. అంతే పెళ్ళి నిశ్చయం చేసేస్తారు. ఆ వధువు ఇష్టం అసలు అడుగరు. పోనీ చాటుగా అయినా ఆ వధువును ఆ వరుడ్ని చూపెట్టరు. ఇలాగ అయితే ఆ వధువు మనస్సు ఏలా వుంటుంది? ఇష్టంలేక పోయినా పెద్దవాళ్ల ముందు వచ్చినట్లు వప్పుకోవాలి. నా కిష్టం లేదు అని చెప్పినామూ ఇక నానాగొడవ-నానా రభస. కనుక మహమ్మదీయ యువతుల మనస్సులోని బాధ సరళగారు గ్రహించే దెపుడు? హిందువుల లాగే మహమ్మదీయులకు అవకాశంకల్పిస్తే ఎంత బాగుంటుంది. కొస్త ఆలోచిస్తే తెలుస్తుంది. అవచ్చిన సంబంధాలు ఇష్టపడక జీవితాంతంవరకూ కుళ్ళి కుళ్ళి ఏడ్చేవారు ఎంత మందో యున్నారు. వారివ్యాసం హిందువుల యువతీయువకులకు చాలా నచ్చుతుంది కానీ మహమ్మదీయ యువతీ యువకులకు ఒకవేళ నచ్చినా, వారి పెద్దవారు వప్పుకోవద్దూ. సరళగారి సలహా నాకు బాగా నచ్చింది. మహమ్మదీయుల యువతుల విషయంగురించి మనస్సు రాయాలని ఆరాట పడింది. వ్రాశాను. ఆపైన సోదరీమణుల అభిప్రాయం పత్రికలో చూడాలి.

ఒక మహమ్మదీయ యువతి
(అమలాపురం)

* * *

ఆడపిల్లలకు మగవాళ్ళకు పెండ్లిఅయ్యే ముందు-'ఇంటర్వ్యూ' ఇవ్వాలని సరళగారు వ్రాశారు. పూర్వంనుంచీ మనపెద్దలు ఇలాగే 'ఇంటర్వ్యూలు' ఏర్పాటు చేస్తూ పెళ్ళిళ్లు చేశారా?

పి. సుభద్రమ్మ (భిలాయ్)

* * *

దేశకాలాలు ఇంకెంతో ముందడుగు వేస్తేనేగాని సరళగారి అమూల్యమైన సలహాలు ఇప్పట్లో పనికిరావు. మన మెంతో ఎదగాల్సి వుంది. [ఎద్వాన్సు కావాలి.]

రమణి (కాకినాడ)

* * *

ఆ వ్యాసార్థంలోని కొన్ని వాక్యాలు స్త్రీని కించపరచేవిగాను, స్త్రీలయెడల సరళ గారికి వున్న సంకుచితత్వానికి నిదర్శనాలుగా ఉన్నవి. అసలు సరళ స్త్రీయేనా? ఆ పేరుతో నున్న పురుషుడా? స్త్రీకి అవివేక మనీ, అనుమానాలనీ వ్రాస్తారా? పురుషుడు మితిమీరి ప్రవర్తిస్తే అతని శీలానికే తీరని కళంక మని స్త్రీ తెలుసుకోవాలంటారా? పురుషునికి శీలం అసలు ఉన్నదా?

కుమారి విద్య, బి. ఎ. (విజయవాడ-2)

* * *

పెళ్ళిచూపుల విషయంలో సరళగారు తిరిగి వప్పులో కాలువేస్తున్నారనే చెప్పాలి. మగవారి మనసులు మగువలు కొద్దిపాటి ఏకాంతపు ఇష్టాగోష్ఠివలననే గ్రహించగలరనటం అత్యంత హాస్యాస్పదం. జీవితకాలం పతికి సేవచేసి గూడా మగని మనస్సు గ్రహించలేకపోయిన అతివలెందరో ఇప్పటికీ ఉన్నారనడం సత్యదూరంకాదు. అలాంటిది అరచేతిలో వైకుంఠం చూపించే మగవారి శాతం అత్యధికంగా ఉన్న నేటి మన సమాజంలో ఇది సాధ్యపడుతుందనుకోడం భ్రమే అవుతుంది.

విజయా శేషగిరి (బందరు)

* * *

అసలు వారికి ఎసరే!

8-8-60 సంచికలో సరళగారు వ్రాసిన వ్యాసం నూటికి నూరుపాళ్లు నిజం. నేటి పెళ్లిచూపులు అసలు వారికి ఎసరు- కాని వారికి కాలక్షేపంగానే వున్నాయి. ఇక్కడ నా అనుభవం వ్రాస్తున్నాను.

దగ్గరచుట్టరికమైనా దూరాభారంవల్లా, రాకపోకలు లేనందువల్లా మా బావ నన్ను చూట్టానికివచ్చారు. ఎంతదగ్గరైనా ఆడమనిషి కూడా వుండటం మంచిదని వాళ్లక్క ను తీసుకు వచ్చారు. పెళ్లిచూపులు ఒక హాల్లో ఏర్పాటు చేశారు. ఆ హాల్లో సోఫాలూ కుర్చీలూ వున్నందువల్ల చాపలూ వగైరా వరవలేదు. తనంటేఎక్కడ సిగ్గుపడిచూడనో అని నాన్నగారు అవతలకి తప్పుకున్నారు. అమ్మగుమ్మంవరకూ వచ్చింది. నన్ను తీసుకుని హాల్లోకి మా ఆడబిడ్డ వచ్చింది. నన్ను కూర్చోపెట్టలేదు. నా పక్కనే తనునుంచుంది. అసలే నాకు సిగ్గుపాలు ఎక్కువ. దాంట్లో పెళ్ళిచూపులు. పక్కన ఆడబిడ్డ అగ్గోడలా వుంది. కనీసం బావపాదాలుకూడా నేచూలేదు. అసలు ఆయన ఎటువైపు కూర్చున్నదీ కూడా నే చూల్లేదంటే నమ్మండి.

ఇక బావ అవస్థ: (తరువాత చెప్పారు లెండి) ఆమె తమ్ముడిముఖం నా ముఖం మార్చి మార్చి చూస్తుంటే ఆయనకూ ఎలాగో అయి అవతలకు వెళ్లమంటానికి ధైర్యంలేక (అక్కని) లోపలకు తీసుకు వెళ్ళకొక్కా అన్నారు. అంతతో తృప్తిపడక అభిమానం అడ్డురాగా "అమ్మాయిని నేను చూశాను కానీ ఆ అమ్మాయి నన్ను చూడలేదండీ- ఇద్దరం క్రొత్తవాళ్ళం పాపం భయపడిందను కుంటాను. సరిగా చూసుకోమనండి" అన్నారు నాన్నగారితో...

ఆ మాట కొస్తా అమ్మతో చెప్పి మళ్లీ చూపులకు ఏర్పాటుచేసి ఈ సారి అమ్మను

వనితావాణి

దగ్గరవుండమన్నారు. ఇంతలోనే అక్కడికి ఆడబిడ్డగారు వచ్చి ఏమిటి సంగతి అని నా ముఖం చూచి అదోలా నవ్వింది.

నాకు ఆ అబ్బాయి (బావ)మీద పీకల దాకా కోపంరాగా ఆడబిడ్డనవ్వు అపహాస్యం కాగా ఆముదం త్రాగిన దానిలా అయిపోయి నే చూడనక్కరలేదే అమ్మా! అని చెవులు కొరికాను. ఆ మాటకొస్తే ఆడబిడ్డగారు ఆయనదాకా చేరవేసి వచ్చిందట. తన పాచిక పారనందుకు పళ్లుకొరికి పైకి నవ్వి ఊరుకున్నారు.

అంతలో సంగీతం మాస్టారు వచ్చారు. "ఏమండీ మీ శిష్యురాలి గానం వినలేదు. మీరు మీ శిష్యురాలి పాట ఒకటి నాకు వినిపించాలి." అన్నారు. ఇంకేం అబ్బాయిగారి ప్లాను చక్కగా పారింది. కాని యీ సారి ఆడబిడ్డ వుండటంవల్ల ఎందుకు తీసుకు వచ్చాడురా అని మనసులో అనుకుని పాటతోనే తృప్తిపడి గోడనున్న ఫోటో దొంగతనంగా పట్టుకు ప్రయాణమై వెళ్లిపోయారు. ఏదొంగచాటుగానో చూసి వుంటాడని అందరూ అనుకున్నారు. కానీ - కనీసం ఫోటోకూడా చూల్లేదు, పెళ్లి అయ్యే వరకూ. బావ ఎలాంటివాడో ఎలావుంటాడో అంతకుముందే నే విన్నాను కనుక నాకాబాధ లేకపోయింది.

ఇది ఎందుకు వ్రాస్తున్నానంటే-నిజానికి సరళగారు వ్రాసినట్లు మా పెళ్లి చూపులు నాకూ బావకూ ఎవరు అయినా మా ఆడబిడ్డకు కాలక్షేపం బాగా అయింది.

అమ్మాయిలూ! చాలాగా మొహమాట పడి ముహూర్త మొహం తెలియకుండా పెళ్లికి ఒప్పుకోకండి. (నేనంటే బావసంగతులు పూర్తిగా తెలుసుకు చేసుకున్నా కాబట్టి పరవాలేకపోయింది) తరవాత విచారించకండి.

అబ్బాయిలూ! మీ దాది అమ్మనో నాన్ననో మామ్మనో తీసుకువెళ్లండి. చూపులవేళ వారినిమాత్రం తప్పించండి. లేకపోతే అమ్మాయి మిమ్మల్ని చూసుకోలేదు. ఎక్కడో తీసుకువెళ్లి ఆ చూపులవేళ పక్కను పెట్టుకుంటే మీ పనీ అంతే—అనుభవం మీద చెప్తున్నాను. తరువాత మీయిష్టం.

నెల్లూరి వేదవతీరాణి
(సికింద్రాబాద్)

*　*　*

"నిద్రారాక్షసం"

10-8-60 ఆంధ్ర సచిత్రవారపత్రికలోని వనితాలోకం అను శీర్షిక క్రింద ప్రచురితమైన రాధగారు వ్రాసిన "నిద్రారాక్షసం" చాల బాగుంది. ఇలాంటి వ్యాసములు ప్రచురిస్తుంటే వనితాలోకం ఎంతగానో ఆకర్షింపగలుగుతుంది. ఎక్కువగా నిద్రపోయేవారికి గుణపాఠంగా చెబుతూ రాధగారు చక్కగా చిత్రించారు. మా ఇంట్లోవారంతా ఆ వ్యాసాన్ని చదివి చాల ఆనందించాము. ఇలాంటి వ్యాసం వ్రాసిన రాధగారికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలను ఆంధ్రపత్రికద్వార వెలిబుచ్చుచున్నాము. ముందు కూడ రాధగారు మంచి వ్యాసములు వ్రాయగలరని నమ్ముచున్నాము.

పి. సుజాత, సువర్ణ (హైదరాబాదు)

*　*　*

రాధగారు వ్రాసిన 'నిద్రారాక్షసం' అనే వ్యాసము నాకు చాలా బాగా నచ్చింది. అందులో వారు నిద్ర సరిఅయిన కాలంలో పోవడంవలని లాభాలు అకాల నిద్ర అలవాట్లనుగురించి ఉపమానములతో సహా చాలా బాగా ఉదహరించారు. ఇటువంటి వ్యాసం రాసినందుకు వారికి ఆంధ్రపత్రిక ద్వారా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

అనూరాధ (ర్యాలి)

*　*　*

మన జీవిత లక్ష్యాలు

"మన జీవిత లక్ష్యాలు" గురించి సి. అన్నపూర్ణ గారు కళ్ళకు చక్కగా మా సమాజంలో స్త్రీల సంస్కృతి, సంప్రదాయాలను తెల్పుతూ నేటి యువతులలో పాశ్చాత్య సంపర్కముగురించి వారు సుఖాస్పదమైన జీవితము గడపక పోవడము చాలా బాగా చెప్పారు.

కె. ఛాయా ప్రభాకర్ (అనంతపురం)

*　*　*

ఎడిటర్ మహాశయా!

10-8-60 తేదీ పత్రికలోని వనితాలోకం క్రింద "మన జీవితలక్ష్యాలు" అని సి. అన్నపూర్ణగారు వ్రాసిన వ్యాసము చాల బాగున్నది. ఆ వ్యాసములో వారు భారతనారీమణులు క్రొత్తపాతల మేలికలయికతో తమ జీవిత పంథాను తీర్చిదిద్దుకొను విధానమును చక్కగా వర్ణించిరి. ఇట్టి వ్యాసములను ఎక్కువగా వ్రాసి పాఠకలోకమునకందించగలరని ఆశించుచున్నాము. అన్నపూర్ణగారికి మా హృదయపూర్వక కృతజ్ఞతా వందనములు.

సోదరులు,
ఎస్. వెంకటరావు, III B. Sc (Ac)
(బాపట్ల)



టేబుల్ క్లాత్ కు

—దున్న గజలక్ష్మి (కళింగపట్నం)

హరి వంశము

(గతివారం తరువాయి)

గోపవృద్ధులలో ఔత్సుక్యం అధికం అయింది. ఇది ఏదో అంతా విచిత్రమైన కథగా వుంది. కంసునకు భయపడి వసుదేవుని వంటి వీరుడు, మతిమంతుడు తన బిడ్డలను ఈ అడవిలో దాచుకున్నాడు. ఆ కంసుడు ఇప్పుడు ఆ బిడ్డలను ధనుర్యజ్ఞం పేరుపెట్టి మధురకు, తన రాజధానికి ఆహ్వానిస్తున్నాడు. ఇందులో ఏదో పెద్దవిషయమే ఉంది. వారు ఔత్సుక్యంతో అక్రూరునిమీద కన్నులుగా, చెవులుగా మారిపోయినారు. రామకృష్ణులు సుందర మందహాస వదనారవిందులై వారిని తిలకించారు. అక్రూరుడు ఇట్లా అన్నాడు:

"తాత : మీ తల్లిదండ్రులను దేవకీవసుదేవులను గురించి నన్ను యేమి చెప్పమంటావు. వారు వృద్ధులయిపోయినారు. వారు అన్ని దశలు దాటి శేషితమైన వార్ధక్యంలో పడినారు. క్షీణ రక్తమాంసంగా జరాగ్రస్తులయిపోయినారు. నీకోసమై నిత్యము కంసునిభయంతో అల్లాడిపోయినారు. వారి హృదయాలు ఎట్లా వేగిపోయినారో నేను ఎట్లా చెప్పగలను. గాత్రింపగల్గు వారి అంతరంగాలు పోత్కంఠచేత దహించిపోయి వుంటాయి. ఆ దేవకిని నీవే చూస్తావు. తల్లి గదా! పిల్లలను కన్నతల్లిగదా! ఒక్కరోజునైనా ఆ పిల్లలను, ఒడిలో పెట్టుకొని ఇన్ని చన్నుబాలు గుడిపే అదృష్టం ఆమెకు పట్టిందా! అన్నుగిల స్తని ఆవిడ! ఇప్పుడు ఆవిడ విగతప్రభయై, తన దుర దృష్టాన్ని తలంచుకొని, తలంచుకొని, కుమిలిపోతున్నది. పుత్రశోకం కలన ఇపిక్కించి పోతున్నది. నీవు ఎప్పుడు కన్పిస్తావా! ఎప్పుడు కన్నతండ్రిని చూస్తానా? అని కన్నులలో వత్తులుగా వేచివున్నది. స్వామీ! వేచివున్నది. ఆ తల్లి ఏమితల్లి! వివత్సమయిన సౌరభేయినివలె, సవత్సయై గూడా, వియోగశోకంచేత సంతప్త అయి, అటమటించి పోతున్నది. నేను రోజూ ఆ తల్లిని చూస్తూ వుంటాను. ఆమె రోజూ నాకు దుఃఖంయొక్క అవతారాన్ని పోలి కన్పిస్తుంది. మలినవస్త్రాలుతప్ప మేలిపుట్టాలను ఆమె ధరించదు. కన్నులలో నీరుగాతప్ప, నవ్వుగా కన్పించదు. దీనంగాతప్ప సంతోషంగా వుండదు. ఆ నవ్వు, ఆ సంతోషం, ఆమెకు ఎక్కడినుండి వస్తాయి? కన్న సంతానాన్ని కన్నట్లుగా కంసుడు హరించివేశాడు. మిగిలిన ఒక్కబిడ్డను, నిన్ను, పుట్టినరోజున వియోగాని, తర్వాత, ఆవిడచూచి యెఱుగదు? స్వామి! ఆమెకు సంతోషం ఎక్కడి నుండి వస్తుంది? ఇట్టి దురవస్థను, మనస్విని ఆమె ఓర్చిందిగాని, ఇతరులెవరన్నా ఓర్చగల్గుతారా? అట్టిది ఆమెను చూడగా నాకు అనిపిస్తూవుంటుంది: "నేను దేవకీదేవిని, దేవదేవుణ్ణి కన్న మహామాతృమూర్తిని చూస్తున్నానా? లేక రాహుగ్రస్తమైన శశాంకప్రభను చూస్తున్నానా? స్వామి! ఆమె తపస్విని. నీకోసమై శోకంతో, దుఃఖంతో తపించిపోతున్నది. నీబోటి పుత్రుణ్ణి పడసిగూడా ఆమె దురంత దుఃఖంలోపడి క్రుగ్గుతున్నది అంటే, తండ్రీ! ఏమనుకోవాలి? సుతశ్రీ ఇంతులకు నిరర్థకం. అంతకంటే వంధ్యాత్వమే మేలు అనుకోవాలి. సంతానవిహీనలయిన స్త్రీలకు భగవంతుడు ఒక్కటే దుఃఖాన్ని విధించినాడు. కాని సుపుత్రవతియై, వారివలని వియోగాన్ని పొంది, వారికోసం నిత్య దుఃఖితలయి తపించే స్త్రీలకు విధి విధించిన దుఃఖం ఇట్టిదని చెప్పడానికి వున్నదా! అహోబత! ఆ దుఃఖం విరోధులకుగూడా వద్దు. దేవకిబాధ ఏమిబాధ! దేవతోపమయైన ఆయమకు ఈ బాధ దేనికి? స్వామి! ఆమె నీ తొక్కుమాటలు విన్నదా! నీ చిన్ని నడకలు చూచిందా! ఇందువర్చసమైన నీ ముఖాన్ని చూచుకోనోచుకున్నదా! తండ్రీ! నీ విక్రమవ్యాపారాన్ని తిలకించిందా! తల్లి అయి లోకాద్భుతకారి తన శిశువు చేసే పనులను చూచుకోలేక, చూచుకొనే అదృష్టం లేక, దేవకి కుతిలపడింది; పడుతున్నది. శక్రసముడైన పుత్రుణ్ణి దేవకీవసుదేవులు కన్నారట! ఆ పుత్రుడు సర్వలోకభయదమైనపరాక్రమం కలవాడట; లోకసమ్మోహనకారి గుణగతాలు కలవాడట; అట్టిడు పుత్రుడయివుండి గూడా ఆ తల్లితండ్రులు, పుత్రగమై వచ్చిన దుఃఖాన్ని పొందుతున్నారట; స్వామీ! లోకంలో ఈ విచిత్రం ఇక్కడతప్ప మరియెక్కడన్నా వున్నదా! ఆ తల్లిదండ్రులు వృద్ధులు; పరుని దాస్యంలోపడి వగుతున్నారు. అశుభబుద్ధియైన కంసునకు నీ వలన అయిన భయంచేతనే సర్వ వికారాలకు వారు గురియై గరగర చెందుతున్నారు.

ప్రభు! ఒక్క విషయం చెబుతాను. దేవకి భూమినిపోలి దుఃఖసలిలమగ్న అయిపోయివున్నది. ఆమెను రక్షించవలసినవాడవు నీవు. వసుదేవుడు వృద్ధుడు, చిరదుఃఖితుడు. అతనికి పుత్రయోగం వల్ల సుఖంసంయోజితంఅయ్యేట్లు చెయ్యవలసివుంది.నీవు.అది నీధర్మం. నీయట్టి కొడుకును కని సుఖంగా వుండవలసిన ఆ దంపతులు, నీకోసంగా నానా అగచాట్లు పడుతున్నారు. మొన్న కంసుడు సంసత్తులో వసుదేవుణ్ణి ఎన్నిమాటలు అన్నాడు! సభలో ఎవ్వరు ఆ మాటలు వినలేకపోయినారు. వసుదేవునకు ఆ మాటలు నీకోసం వినవలసి వచ్చింది. ఆ తల్లిదండ్రులు నీకోసం పడ్డకష్టాలు కష్టాలా!

గర్భాధ కర్తనాదీని
దుఃఖాని సుబహూన్యపి
మాతా తే దేవకీ కృష్ణ
కంసస్య సహసాఽవశా॥
మాతా పితృభ్యాం సర్వేణా జాతేన తనయేనవై
ఋణం వై ప్రతికర్తవ్యం యథాయోగ ముదాహృతం॥
ఏవం తే కుర్వతః కృష్ణ
మాతా పిత్రోరనుగ్రహం
పరిత్యజేతాం తౌ శోకం
స్యాచ్చ ధర్మస్తవానఘ॥

అక్రూరుని మాటలు వింటూవుంటే అందరి హృదయాలు ద్రవించిపోయినాయి. అందరి కనుకొలకులు భాష్పజల పూరితములై పోయినాయి. కొందరు వెక్కివెక్కి దుఃఖించడం మొదలుపెట్టారు. అభ్యంతరమందిరద్వారః స్థానం అవల నిలబడి ఎవ్వరో అక్రూరుని ఈమాటలు విని కొంబోలు ఊరికే దుఃఖిస్తున్నారు. ఆ దుఃఖిస్తున్నది ఎవ్వరా అని అక్కడిజనం అనుకునేలోగా, నందుడు, "యశోదే!" అని పిలిచాడు. సభలోంచి లేచాడు. ద్వార స్థానందగ్గరకు పోయినాడు. అక్కడ యశోదవుంది. రోహిణీదేవి వుంది. నీల వుంది. ఆ ముగ్గురు అవిరళభాష్పధారాప్లుతిచేత రుద్ధమైన నేత్రాలతో ఆ వచ్చిన నందుణ్ణి తిలకించారు. నందుడు

హరిత శివశరర

హరివంశం

అన్నాడు: "యశోదే! యశోదే! ఆ మహాతల్లి, దేవకీదేవి, దీన చరిత్రను విన్నావుగదే! ఇప్పుడు నీకు కల్గేదుఃఖం, ఆ దుఃఖం ముందు ఎంతపాటిది?"

"స్వామి! నేను ఇకనుంచీ ఆ దుఃఖాన్ని పంచుకుంటాను. ఆ దుఃఖం యొక్క అర్థాన్ని తెలుసుకుంటాను. తండ్రి ఆ తల్లికి ఆ శిక్ష విధించాడు. ఇప్పుడు నాకు ఈ శిక్ష విధిస్తున్నాడు" అన్నది యశోద.

రోహిణి యశోదవంక సౌభాగ్యంతో, ఎఱుకతో చూచింది. నందుడు యశోద చుబుకాన్ని పట్టి యెత్తి "అద్గా" అన్నాడు.

"యశోదే! నీవు చాలా తెలిసినదానవు. నేనేమో నీవు అమాయికవు అనుకున్నాను" అన్నాడు.

నీల అన్నది: "మామ! భోజనములకు వేళ మించిపోతున్నది."

ఆ మాటలతో అంతా తిరిగి మామూలు లోకంలో పడినారు.

అక్రూర పర్వము–3

అక్రూరుండని పేరు పెట్టుకొని
క్రూరాత్ముం డొకండు
అద్భుతప్రక్రాంతిం జనుదెంచి
పద్మనయనుం బాపెం కటా! యెంతయున్
వక్రంబై కడుఁ గీడుసేయుటకు
దైవం బిచ్చమై బూనిఁ
న్ శకుండైన నశక్తుఁడే యుడుపఁ
దత్యంతరంధ్రమేభోగులన్.

—హరివంశం

శ్రీకృష్ణుడు యశోదబిడ్డడు కాడన్న వార్త, దేవకీనందను డన్న వార్త, వాసుదేవుడన్న వార్త, గోకులం అంతా అప్పుడు వ్యాకిపోయింది. ఇప్పుడు ఈ శ్రీకృష్ణుణ్ణి మధురకు తీసుకొనిపోవుటకు అక్రూరుడనే క్రూరుడు ఒక్కడు వచ్చినట్లు గోపికలకు తెలిసిపోయింది. వారికి ఏమీ తోచలేదు. గోకులంలో ఎవ్వరికీ ఏమీ తోచలేదు. శ్రీకృష్ణుని నవ్వులు, శ్రీకృష్ణుని మాటలు, శ్రీకృష్ణుని మనోజ్ఞాలాపాలు, శ్రీకృష్ణుని లీలలు, శ్రీకృష్ణుని వేడుకలు, శ్రీకృష్ణుని మన్ననలు, శ్రీకృష్ణుని కరాబ్జాలంబనాహ్వానాలు ఇంత కాలం ఎరిగి, ఇకముందు ఎరుగకపోవడం అంటే ఏమిటో వారికి ఇప్పుడు అర్థం అవుతున్నది. ఆ రాత్రి ఎవ్వరూ సరిగా భోజనాలు చేయలేదు. ఎవ్వరికీ భోజనములు సహించలేదు. ఏదో తీవ్రనిర్వేదం వారిని ఆవేశించింది. గోపవృద్ధులకు ఆ నిర్వేదపు లోతులు ఎరిగే తీరుబడిలేదు. వారు రేపు రేపకడ మధురకు చేరుకోవాలి. మధురేశ్వరునకు కట్టవలయు అప్పనములు సమకూర్చుకోవాలి. కంసునకు అర్పించవలయు పాడియావులను, ఎనుములను, పొగరుకోడెలను, అజావిక ప్రముఖములను సిద్ధంచేసుకోవాలి. రాజు ధనుర్యజ్ఞం చేస్తున్నాడు. అందుకు వలయు సామగ్రులు, సంభారములు సజ్జితం చేసుకోవాలి. మధువులు, గోరసాలు, బండ్లకు ఎత్తుకోవాలి. గోపవృద్ధులు అందుకు సన్నాహపడుతున్నారు. యథాసారంగా, యథాభూతంగా ఉపాయనములతో వారు సజ్జితులై ప్రయాణానికి సర్వం సిద్ధంచేసుకుంటున్నారు. నందునికి ఆ రాత్రి అంతా వారిని పురికొల్పడమునకు, వారిని ప్రయాణసన్నద్ధులను చేయుటకు, తాను ప్రయాణ సన్నద్ధుడగుటకు, వలయు ప్రయత్నములతోనే గడిచిపోతున్నది.

భోజనములు అయినతర్వాత నందునిఇల్లు గోకులాన్ని ఆవేశించిన మానదుఃఖాన్ని పోలి నిశ్శబ్దంగావుంది. ఊరిలోని వృద్ధ గోపికలు అప్పుడు యశోదను పరామర్శించుటకుగా నందుని ఇంటికి వచ్చినారు. యశోద లోపల వున్నది. రేపు రోహిణీదేవితో తాను గూడా మధురకు పోతుంది. అందుకు ఆమె ఇప్పుడు ప్రయత్నపడుతున్నది. ఆ వచ్చిన గోపికలకు ఆమెలో దుఃఖం కన్పించిందా? బాధ కన్పించిందా! యశోదలో వారికి ఎట్టిమార్పూ కన్పించలేదు. ఎప్పటి యశోదవలెనే వున్నది. వారు రాగా రోహిణి అన్నది: "ఏమే! ఇట్లా వచ్చినారు? మా కృష్ణుడు మీ యిండ్లలో ఏమైనా ఆగడములు చేస్తున్నాడా?" వారికి ఆమె మాటలు అంతుపట్టలేదు. వారికి ఏమి మాట్లాడవలయునో తోచలేదు. "రేపు కృష్ణుడు మధురకు పోవునటకదా! చూచి పోదామని వచ్చినాము" అన్నారు. రోహిణికి నవ్వు వచ్చింది. "ఓసి! పిచ్చితల్లులు! యశోదను చూచి, పరామర్శిద్దామని వచ్చినాము అనరేమే!"

అన్నది. వారు వెళ్ళిపోయినారు. యశోద మెల్లిగనవ్వుగా వారి వంక చూచింది: "అవునే! మా తండ్రి దేవకీనందనుడు. వసుదేవుల వారి పుత్రుడు. మహారాజు! వానికి కొరతఏమిటి?" అన్నది. ఆ వచ్చిన వృద్ధగోపికలు మారుమాట ఆడలేకపోయినారు. ఇండ్లకు తిరిగి పోయినారు.

శ్రీకృష్ణదేవుని మధురాప్రయాణవార్త గోపయువతులను కల్లోలమై హృదయాలను తాకింది. వారికి ఏమీ తోచలేదు. ఇప్పుడు ఈ కృష్ణుడు మధురకుపోతే తిరిగిరాడు. అప్పుడు తాము ఏమై పోవాలి. ఈ కృష్ణుడు ఎల్లకాలం ఇక్కడే వుండిపోగలడనిగదా, తాము తమ ప్రాణ మానధనములను అతనికి అర్పించివేసింది! ఇప్పుడు వాడు పరమ క్రూరుడైన అక్రూరునితో మధురకు ప్రయాణమైపోతున్నాడు. కొన్ని దినాలుగా ఈ చిన్నడు ఇట్లా మనకు ఎందుకు వేడుకచేయ్యాలు కొన్ని కరపినాడు? అయ్యో! ఇతణ్ణి విడిచి వుండటం సాధ్యమా? లోలనేత్రాంచలముల వర్షగా అధికాదర స్నిగ్ధంగా వీడు మనల్ని ఎందుకు చూచినాడు? చెమ్మొగమును అలరుమించులుముంచగా ఆహారంకారకు కోరూ ఎందుకు నవ్వినాడు? చారుదంతావళి జిగి ఒప్పగా అపూర్ణశృంగారుడై ఎందుకు పల్కరించాడు? భావాలు భావాలు కలియగా అభిమతార్థప్రియుడై ఎందుకు మెచ్చాడు? ఇప్పుడు ఈ అక్రూరుడనే వాడు రాగా క్రూరంగా మనల్ని వదిలి ఎందుకు మధురకు పోతున్నాడు? ఈ గోపవృద్ధ అయినా వాణ్ణి ఆపరుగదా! ఈ కృష్ణుడనేవాడు ఇక్కడినుండి కదిలి పోతే, వనాలకు వచ్చే శత్రువులబాధ ఎవరు తీరుస్తారు అన్న ఆలోచన ఈ వృద్ధులకు లేకపోతున్నది? వసుదేవుడు అని వారుగూడా కొంతమునిగినట్లు మధురకు అతనితో ప్రయాణమై పోతున్నారు! పోయి పట్టిచేతులతో వస్తారు! ఇక మాకు దిక్కేమిటి? ఇట్లా అనుకుంటూ ఆ అపరాత్రివేళ నందునిఇంటికి బయలుదేరివచ్చారు. అప్పటికి బాగా ప్రొద్దుపోయింది. నీల ఇంట్లో పనులుచేస్తున్నది. వారు తలుపుతట్టగా నీల తలుపుతీసింది. వారు "నీలా!" అన్నారు. నీల మాట్లాడలేదు. వారి అందరి ముఖాలయొక్క ఆకారాన్నిచూచి వారి దీన మూర్తి ఆమెకు కన్పించింది.

"నీలా"

"........"

"కృష్ణుడు మధురకు పోతున్నాడటగా!"


"........"

"నీవుగూడా మధురకు పోతున్నావులాగే వుంది!"


నీల భళ్ళునఏడ్చింది. "అంత అదృష్టం ఈ దురదృష్టవంతురాలు చెట్టుకు పుట్టలేదు" అన్నది.

"నీలా! ఇప్పుడు ఏమిచేస్తాము? ఆ రాజు ఎవరో తమ్ముని కలువుమంటగా, ఈ కృష్ణుడు పురానికి పోతున్నాడుగాని—తన్ను నమ్మిన ఈ గోప్యులు ఇక్కడ వున్నారు. వారిని వదిలితే, వాళ్లు ఏమైపోతారు!-అనిగూడా అనలేదుగదా! ఎందుకు అంటాడులే! మనం గ్రామ్యస్త్రీలము. అడవిపురియామనలము. నగరంలో అంతకంటె అయిన వలపుటాండ్రు వుంటారు. నీలా! ప్రభువుల మాటల ప్రియములు మరి ఈ ప్రభువు ప్రభువులకు ప్రభువు."

(సశేషం)



తాతయ్య ఆత్మకథ




అలవాటు ప్రకారం, భోజనాలైన తరువాత అంతా చల్లని వెన్నెల్లో మేడమీద తాతయ్య చుట్టూ చేరుకున్నాం, ఏదైనా కథ చెప్పమని వేధిస్తూ. తాతయ్య పక్కున నవ్వుతూ, మనస్సులో ఏదో నెమరు వేసుకుంటున్నాడు. నేను, సూరిగాడు, బాబిగాడు, సరూ అంతా చేరుకున్నాం. "తాతయ్యా! మరే!! నువ్వు ఆనాడు చెప్పిన కథకి "మా తాతయ్య అనుభవం" అని పేరు పెట్టి పత్రిక్కి పంపి, సూరిగాడు తన పేరు చూసుకొని మురిసిపోతూ అందరికీ చూపిస్తున్నాడు. మరే! నాకు కూడా సూరిగాడు రాసిన దానికంటే మంచి కథ చెప్పు తాతయ్యా! నేనూ పత్రిక్కి పంపుతాను." అంటూ నేను మారాం చేయ సాగాను. ఇక తాతయ్య విధిగా ప్రారంభించాడు.

అనగా, వినగా, కనగా ఒక ఊళ్లో ఒక పోలీసు ఆఫీసరు. ఆయన భార్యాను.

ఎం. రేఖా రాణి

పాపం! ఆయనది పోలీసు ఉద్యోగం కాబట్టి ఎప్పుడూ ఏదో ఊళ్ళకు వెళ్ళవలసి వచ్చేది. ఆయనగారు



ఊళ్ళకు వెళ్ళినప్పుడల్లా ఆయన భార్య ఒక్కటే ఇంట్లో ఉండవలసి వచ్చేది. ఆమె చాలా భయస్తురాలు. ఆమెకిది చాలా కష్టంగా ఉండేది. కాని పోలీసాఫీసరుగారి భార్య కాబట్టి ఏదో కట్టునరిగా ఉండేది. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించేది. ఈ విషయాన్ని చూచాయగా కనిపెట్టిన ఆ ఆఫీసరుగారు తను ఊళ్ళకి వెళ్ళవలసి వచ్చినప్పుడల్లా, ఒక దాసీ దాన్ని ఇంట్లో భార్యకు సహాయంగా ఉంచి వెళ్ళేవాడు.

ఒకనాడు ఆ ఆఫీసరు గారికి అర్జంటుగా ఏదో పని తగిలింది. ఆయన వెంటనే పోవల్సిన అవసరం కల్గింది. ఆయన పోయేప్పుడు భార్యను పిలిచి "ఇదిగో! ఆ మధ్య నేనొక కేసులో కేడీని పట్టుకున్నాను. వాడిప్పుడు

జైలునించి విడుదలై వచ్చాడు. వాడికి నేనంటే చాలా కోపంగా ఉంది. నన్ను కొట్టడానికి రెండు మూడు సార్లు ప్రయత్నం చేశాడు కూడా. ఎంతైనా వెధవ! పల్లెటూరు. ఏమంత మంచిదికాదు. నీవు రాత్రి కాస్త జాగ్రతగా ఉండు. దానీది ఉంటుందిగా" అని ధైర్యం చెప్పి, "అంతగా మించిపోతే అదిగో! ఆ దుడ్డుకర్ర ఉపయోగించు రుద్రమదేవిలా" అన్నాడు నవ్వుతూ. పాపం ఆయన భార్యకు గుండె గుభేలుమంది. దానీ దాన్ని మెలకువగా ఉండమని చెప్పి, దుడ్డుకర్రను పక్కనే ఉంచుకొని నిద్రపోయింది. దానీ దానికి ఆయుధంగా ఓ అట్లకాడ ఇచ్చింది.

ఇక్కడ ఆఫీసరు గారికి ఓ దొంగను వేటాడవలసి వచ్చింది. ఆయన కాలవ గట్టున ఆ దొంగను …ాడి, తరిమి తరిమి అవస్థ పడి, వాడు దొరకక, బురద కొట్టుకుపోయిన బట్టలు, చెదరిపోయిన క్రాఫుతో దయ్యంలా తయారయి సుమారు రాత్రి 2 గం|| ప్రాంతంలో ఇల్లు చేరాడు. ఆయన మనస్సంతా చికాకుగా ఉంది. ఆయన సర్వీసులో దొంగ చేతుల్లోంచి జారిపోవడం ఇదే మొదటసారి. విసుగ్గా ఆయన తలుపు తట్టాడు. భార్యకు గుండె గుభేలుమంది. మొదట తమ యింట్లో కాదేమో అనుకుంది. మరోసారి తలుపు చప్పుడు విన్పించింది. దానీది గుర్రుపెట్టి నిద్రపోతోంది. ఆమెకు ఏంచేయడానికీ తోచలేదు. ఒళ్ళంతా చెమటలు పట్టింది. ఇంతలో మరోసారి గట్టిగా తలుపు తట్టిన చప్పుడు విన్పించింది. ఈసారి ఆవిడ మెల్లిగా ధైర్యాన్ని కూడదీసుకొని, దానీ దాన్ని లేపింది. దాని చేతికి అట్లకాడ ఇచ్చి చెవిలో "దొంగ వెధవ వచ్చినట్లుంది మెల్లగా తలుపు ప్రక్క నిలబడి తలుపు తీద్దాం. లోపలికి రాగానే బుర్ర మీద ఒకటిద్దాం." అంది దుడ్డుకర్ర చేతిలోకి తీసుకుంటూ. ఇద్దరు తమ ఆయుధాలతో తలుపు పక్కగా నిలబడ్డారు. అవతల ఆఫీసరు గారికి కోపం పెరిగిపోతోంది, మొదటే మనస్సు బాగుండలేదు. కోపంగా తలుపుల్ని గట్టిగా తన్నాడు. ఇంతలో మెల్లగా గడియ తీసిన శబ్దం విన్పించింది. ఆయన విసురుగా తలుపుల్ని తోసుకొని లోపలికి నడిచాడు. ఇంకేం ఉంది! నడ్డిమీద ఛళ్లుమని దుడ్డుకర్ర

బాలబాలికలకు ఒక అవకాశం

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బాలల చిత్రలేఖనం పోటీ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 1960 అక్టోబరు 19వ తేదీ సంచిక దీపావళి ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. బాలబాలికలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా చిత్రలేఖనంపోటీ నిర్వహిస్తున్నాము.

పోటీ నిబంధనలు:

1. ప్రవేశరుసుము లేదు. 16 సంవత్సరాల లోపు బాలబాలికలు ఎవరు అయినా పాల్గొనవచ్చు.
2. దేనినిగురించి అయినా బొమ్మలు వేయవచ్చు.
3. ఇండియన్ ఇంక్‌తో మాత్రమే బొమ్మలు వేయవలసి ఉన్నది.
4. సైజు: ఎత్తు 6 అం. అడ్డం 4½ అం.
5. కవరుమీద "బాలల చిత్రలేఖనం పోటీకి" అని స్పష్టంగా వ్రాయవలసిఉన్నది.
6. బహుమతి పొందనివాటిని త్రిప్పి పంపగోరువారు వాటితోపాటు తగు పోస్టేజి పంపవలసిఉన్నది.
7. బహుమతిపొందని బొమ్మలు యోగ్యమైనవాటిని ఆంధ్ర సచిత్రవారపత్రిక ఇతరసంచికలలో ప్రచురించగలము.
8. 1960 సెప్టెంబరు 21వ తేదీ తరువాత చేరే బొమ్మలను పరిశీలించడం జరుగదు.

బొమ్మలలో ఉత్తమమైనదానికి ప్రత్యేకబహుమతి లభిస్తుంది

బొమ్మలు మాకు చేరవలసిన ఆఖరితేదీ

సెప్టెంబరు 21, 1960.

పడింది. ఆయన 'అబ్బా!' అంటూ వెనక్కు తిరిగాడు పాపం అప్పుడు కాని ఆయన్ను ఆవిడ గుర్తు పట్టలేదు. ఆవిడకు వచ్చే సిగ్గు, భయం కోపం అన్నీ కలిసి కలిగాయి. ఆ కర్రను దూరంగా పారేసి ఆమె ఏడుస్తూ లోపలికి వెళ్లిపోయింది. ఆఫీసరు గారికి ఇది ఇంకా విచిత్రంగా తోచింది. ఇదంతా అర్థం చేసుకున్న దాసీది, కొంగు చాటు చేసుకొని, వచ్చే నవ్వును ఆపుకుంటోంది. ఆఫీసరు గారు ఏమీ తెలియక, ఏం చేయాలో తోచక, నడ్డి సరిచేసుకొంటూ భార్య వెళ్లిన గదిలోకే వెళ్లిపోయాడు."

అంతా నోళ్లు తెరుచుకొని వింటున్నాం. కథ చాలా పసందుగా ఉంది. "తరువాత ఏం జరిగింది తాతయ్యా" బాచిగాడు ఆపుకోలేక అడిగేశాడు.

"జరిగేందుకేముంది! అప్పటి నుంచి ఆఫీసరుగారు ఎక్కడ ఎవరింటి తలుపు తట్టినా తన ఊరు పేరు, ఎందుకొచ్చింది అంతా చెప్పేవాడు; ఆవిడేమో ఎవరేనా తమ ఇంటి తలుపు తట్టగానే ఏం ఆలోచించకుండా, మారు మాటాడకుండా తలుపు తీసేది." అన్నాడు తాతయ్య.

మేడ మీద తలుపు 'టక, టక' మని ఎవరో చప్పుడు చేశారు, "దొంగ కావచ్చు తాతయ్యా!" అంటూ సూరిగాడు లేచాడు. "అవున్రా" అంటూ తాతయ్య తన చేతి కర్ర తీసికొని తలుపు పక్కన నిలబడి కర్ర పైకెత్తి పట్టుకున్నాడు నవ్వుతూనే. తలుపు తీయగానే అవ్వ మంచినీళ్ళ కూజాతో ప్రత్యక్షమైంది. ఎత్తిన కర్ర దించుతూ "నడ్డి విరిగి పోయేదే" అన్నాడు అవ్వ వైపు చిలిపిగా చూస్తూ. "అబ్బ! ఇన్నేళ్ళొచ్చినా అల్లరి తగ్గలేదండి మీకు. అన్నీ చిన్న పిల్లలకు చెప్పి మహా ఆనందపడి పోతున్నారు." అంది అవ్వ. "ఏం నీ చేతి దెబ్బ నన్ను మార్చేసిందని అందరూ అంటూంటే" అన్నాడు తాతయ్య. అప్పుడుగాని మాకర్థం కాలేదు, మాకు భార్య చేత నడ్డి విరగ్గొట్టుకున్న ఆఫీసరెవరో అక్కడే, మా తాతయ్య పోలీసు ఇన్స్పెక్టరుగా ఉన్న ఫోటోను చూస్తూ మేం నోళ్ళు తెరిచాం ఆశ్చర్యంగా. అవ్వ తలవంచుకుని చిన్నగా నవ్వుకుంది. ★

తెలుగుతల్లి

(గతసంచిక తరువాయి)

అడివిసత్వాము లన్నియున్నా
తెలుగుతల్లీ అందమునకూ
పులకరించీ ఆడుకుందుకు
పోగు అయ్యేవీ.
ద్రావిడమ్మా తెలుగుతల్లీ
ధైర్యసాహసములను జూచీ
బెదిరిపోయీ మృగా లన్నిటి
వదర గొట్టేదీ.
అడివిలోన మ్రోడు లన్నీ
చివురులూ దొడిగాయి, పచ్చల
పూవులూ పూశాయి, కమ్మని
పండ్లు కాశాయీ!
లతలు తలలాడించగా, చెం
చెతలు నృత్యము సల్పినారూ,
తళ తళామని సరసు లన్నీ
కళలు ఈనాయీ.
పులకరించీ భూమిదేవత
మురిసిపోతుందీ.
తెలుగుతల్లీ అందమూ తన
అవ్వదే నని మురిసిపోతూ
ద్రావిడమ్మా కాలు క్రిందా
పెట్టనీ దపుడూ!
తెలుగుతల్లీ నడకలోనీ
తీరుతెన్నులు చూచి కొంచెమూ
కృష్ణ గోదావరీ పెన్నలు
తెచ్చుకున్నారూ.
తెలుగుతల్లీ అందమేమో
తెలుగుతల్లీ చందమేమో
మెరుపు కన్నెలు చూడ పగతే
మెరిసిపోయేవీ.
తెలుగుతల్లీ చూపులకు క
మ్మందనమ్మా ఒలకబోస్తూ
అందరీ డెందాలు తేనెలు
చిందిపోతాయీ—

బండ నాగరాజు

తెలుగుతల్లీ మాటలకునూ
తెలుగుతల్లీ పాటలకునూ
పర్వతేంద్రులు పర్వమున్నా
మరిచిపోయ్యారూ.
తెలుగుతల్లీ మాటలకునూ
తెలుగుతల్లీ పాటలకునూ
సెలలు కమ్మని తీపి ఊటలు
ఒలకబోశాయీ.
ఘల్లుఘల్లని తెలుగుతల్లీ
బుల్లి నడకలు నడుస్తుంటే
ఒళ్లు తెలియక ఏడు సంద్రాల్
పొల్లిపోతాయీ—
తెలుగు తల్లీ ఒయారంగా
ఘలఘలా మని పరుగు పెడితే
తెలుగుతల్లీ తేటగీతం
తియ్యగానూ ఆలపిస్తే
కోకిలమ్మా మూగగొంతుక
'కుహూ' అన్నాదీ!
కోకిలమ్మా గొంతు చూచీ
చిలక పాపం చిన్నబుచ్చుకు
తెలుగుతల్లీ పాటకోసం
తిరిగివచ్చిందీ!
తెలుగుతల్లీ తేనె తేటలు
మాట లన్నీ పలికి, చిలకకు
మాటలా వొయ్యార మంతా
మూటగట్టింది.
'తెలుగుతల్లీ మాట తేటా,
అరవదీ అధ్వాన్న' మంటూ

తెలుగుతల్లీ సగర్వంగా
పలుకుతూంటేదీ!
తెలుగుతల్లీ చాటుగా ఇటు
పలుకుతూంటే విన్నతల్లీ,
...క్క నల్లా అనుట తప్పని
...వు చెప్పేదీ.
అరవపిల్లా నల్లదైనా,
కన్నడమ్మ తెల్లదైనా,
తెలుగుతల్లీ ఎర్రదైనా
తల్లి కొక్కటియే!...
కాలచక్రం తిరుగుడలలో
గాలి కొంచెం కసురుసేనా—
హెచ్చుతగ్గులు అప్పుడప్పుడు
వచ్చిపోతుంటై.
మురిపముగా తెలుగుతల్లీ
ముద్దులూ ముచ్చట్లు తీరకే
ముందుగానే ద్రావిడమ్మ
వెళ్లిపోయిందీ—
చెట్టుకొకరై పుట్టకొకరై
నాల్గుదోవల నలుగురై రీ—
తెలుగుతల్లీ రాజమహేంద్రం
చేరుకున్నాదీ......
ప్రాకృతమ్మ కడుపు పండీ
పలువురను గన్నాది, అందరు
...గు లీనుచు విలాసాలు
...కారూ—
...తమ్మ కోవలోనా
...తృదేవి"యై మొదటి కూతురు—
ఆమె అందం, ఆమె చందం
అందరికీ తాకూ.
మాటలో ఒకనీటు, పాడిన
పాటలో ఒకరాటు, ఆడిన
ఆటలో ఒక పోటు, దేవికి
అంది మిచ్చాయీ!
ఆమె మాటకు అడ్డులేదని
బ్రహ్మదేవుడు వేదములనూ
మాతృదేవీ మాటలోనే
మనకు ఇచ్చాడూ.
దేశమంతా, నాల్గుచెరగుల
రాజులూ రారాజు లందరు—
మాతృదేవిని 'రాణి అంటే
...ణి' అన్నారూ.
...ఖండం ఇంచుమించుగ
...దేవికి వందన మై
...కిపోతూ అందములనూ
ఒలక బోసిందీ......
తెలుగుతల్లీ మాతృదేవిని
ఆశ్రయించీ పెరిగి పెద్దై

రాజమహేంద్రం లోనె పెద్దా
రాణి అయ్యిందీ!
తీరు తెరిగిన తెలుగుతల్లీ
మాతృదేవీ మాటలందలి
తేట లన్నీ తెచ్చుకొనీ
పాట కట్టిందీ...
అంతకంటే ముందుగానే
కన్నడమ్మ మాతృదేవితో
కలిసి మెలిసీ నిక్కునీటూ
తెచ్చుకున్నాదీ.
అరవపిల్లా పలె యాకె
మొక్కరులతోటీ కలవకండా
వారిపాటికి వారు పాటలు
పాడదలచారూ!......
తెలుగుతల్లీ పాటలకునూ
లలిత హృదయా లాయారంగా
పులక లెగిరీ పలక లేకా
చెలగిపోతాయీ—
మాతృదేవీ పలుకు నీటూ,
తెలుగుతల్లీ పలుకు తేటూ
రెండు కలిసీ ఒకటి కాగా
గుంటె 'ఘు' మ్మందీ!
రెక్క లొచ్చిన గువ్వలాగా
నాల్గు మూలలు చూడవలెనని
తెలుగుతల్లీ తిరిగి పెన్నా
తీర మొచ్చిందీ!
సింహపురమూ సీమలోనా
తెలుగుతల్లీ జాణతనమూ
నింగి నేలా అంతటానూ
నిండిపోయిందీ.
'ఆమె కే యీ తళుకు లన్నీ
ఆమె కే యీ కులుకు లన్నీ
ఆమె కే యిం కెవరికీ ఇవి
అబ్బ' వన్నారూ!—
పల్లెలూ పట్నాలు దేశాల్
ఖండములునూ దిగంతాలూ—
'తెలుగుతల్లీ మాట తేనెలో
తీపి' అన్నారూ.
రాజులూ, రారాజులూ, కవి
రాజులూ, రసరాజులందరు
'తెలుగు తీపీ చెప్పతానికి
తీర' వన్నారూ!'
చెల్లి తీరులు చూసి కన్నడ
తల్లి రొంతో మురిసిపోతూ
'దేశభాషల్లోన తెలుగే
లెస్స'- అన్నాదీ!

పసిడిలో ముంచెత్తి పేనుల
పైని ఊరేగించి, దేశాల్
తిప్పి, తల్లికి స్వర్ణ యుగమూ
తీరుచూపారూ!!
తెలుగుతల్లీ మహారాణై
తెలుగుదేశం ఏలుతూంటే
మనమరాలని చూచి భారతి
మనసు నిండిందీ!—
తాను సాక్షి సంతరించిన
తెలుగుతల్లీ వెలుగు చూచీ
మాతృదేవీ హృదయ మెంతో
మురులుగొన్నాదీ—
తనసుగన్నా ద్రావిడమ్మ
యిప్పుడుంటే ఎంత హాయని
తెలుగుతల్లీ మనసులోనా
కలగిపోతుందీ!
'తనసుగన్నా తల్లి రొవా' రని
ఎవ్వరైనా అడిగితేనూ,
తెలుగు తల్లీ మాతృదేవని
పలుకుతుంటుందీ!
తల్లి బిడ్డలు కాకపోయిన
తల్లి బిడ్డలకంటె చక్కగ
ప్రేమలతలై ఒండొరులు పెన
వేసుకున్నారూ.
ఇప్పటికినీ, 'తెలుగు తల్లికి
తల్లి రొవా' రని అడిగితేనూ—
మాతృదేవని మాటవరసకు
మనము అంటామూ!!
తెలుగుతల్లీ మాటతీరులు
తెలుసుకోవాలంటె, కొంచెం
మాతృదేవీ మాటపైనా
మనసు నిలపాలీ!......
మాతృదేవీ మనసు కెక్కి,
తెలుగుతల్లీ తీరు తెరిగిన
యువకు డొక్కడు తెలుగుదేశం
త్రొక్కవచ్చాడూ?
మూడుచక్కని చిన్నవాడూ,
తెలుగు కంఠం ఉన్నవాడూ,
అందమంటే అలరిపోయ్యే
డెందమున్నాడూ!
తెలుగుతల్లీ చూపులకునూ,
మాటతీపుల తొపులకునూ
తెలుగు యువకుని మనస్సంతా
పులకరించిందీ!
వాని మాటల తీరులకునూ
వాని ఆటల సౌరులకునూ

తెలుగుతల్లీ హృదయ మంతా
తనిసి పొయ్యిందీ.
తెలుగుతల్లీ చేయిబట్టీ,
తెలుగుతల్లీ చెక్కు గిటీ
'తెలుగువాణీ రాణి నా కళి
పలికి పోయాడోయ్!!...
ఎందరెందరో రసికవరులు
తెలుగు తల్లిని పూలపాటలు
పూజ చేసీ ఆమె మెప్పులు
పొగు పోశారూ.
తెలుగుతల్లీ చాలకాలం
వెలుగురేఖల తళుకు మాసి
తెలుగువారల డెందములనూ
అలర జేసిందీ...
తెలుగుతల్లీ తీరుతెన్నులు
తెలియనీ వా రెవరో కొందరు—
తెలుగు తల్లికి పాడ రద్దీ
గాను దొడిగారూ!
తెలుగు సొమ్ములు తీసివేసీ
'సిరస్తానీ' వేష మేసి
'అలా వుంటే తెలుగు తల్లికి
అంద'మన్నారూ!!
'తెలుగుతల్లీ తీరు తెరుగక
తెలిసి తెలియని పనులు చేస్తే
తెలుగు దనమే ఉండబో' దని
పెద్ద లన్నారూ......
కోకిలలు కవికోకిలలునూ
తెలుగు తల్లికి పూలబాటలు
వేసి, కమ్మని పండ తోటలు
నిలిపిపొయ్యారూ!
తెలుగుతీరుల తెన్నదెలిసిన
తెలుగు పెద్దలు ఇప్పుడెందరో
తెలుగు తల్లికి తేనెపాటలు
పాడుతున్నారూ......
తెలుగుతల్లిని ఉపాసించీ
తెలుగు తీరూ తెన్ను దెలిసి.
తల్లి గారికి పూలచీరలు
తెచ్చి కట్టాలీ—
తెలుగుతల్లీ నీకు జయమూ,
వలదు తల్లీ నీకు భయమూ,
తెలుగుదనమూ దెలుసుకొని నీ
సేవ చేస్తామూ!!
తెలుగువారలు చిన్న పెద్దలు
తరలి వచ్చిరి నీదు సేవకు—
తెలుగుతల్లీ "ఇదిగో నాలుగు
కోట్ల జేజేలూ!!"

[సంపూర్ణం]

మనసిచ్చినవాడు

(19-వ పేజీ తరువాయి)

"నీ పేరేమిటమ్మా?" అడిగాడు నమస్కారం పెళ్ళికూతురుని.

"వసంత!" వీణమీటినట్టు వినబడింది సమాధానం శర్మకు.

తృళ్ళిపడి అమ్మాయివంక చూశాడు.

క్రీగంట చూసి అతనికిమట్టుకే కనబడేట్టు నవ్వింది వసంత!

మనస్సు రాకెట్టు వేగం అధిగమించి గంతులు వేసింది శర్మకు. ప్రపంచంలోని జనాభా అంతా చాలా మంచివాళ్ళు సుమా అని అనిపించింది అతనికి.

వసంత పాడుతుంటే విను వీధిలో విహరించి మ్యారొట్టు పాడుకున్నాడు.

"ఏమోయ్, రోమియో-పిల్ల ఎలాఉంది" నవ్వుతూ అడిగింది రాధమ్మ భర్తకోసం కంపార్టుమెంటులో మరిదిని.

సిగ్గుపడ్డాడు శర్మ — వదకపోతే బావుండదని!

"నచ్చిందన్న మాట!"

నచ్చిందన్నట్టుగా తలూపాడు.

"ఛ్ఛ, ఏమయితే ఏం లాభంలే - మనకు కాకుండా పోయాక! వస్తూ వస్తూ వాడికి చెప్పివచ్చేశాను. 'అబ్బాయీ, మా చెల్లెలు వాడికి బావుండలేదుట' అని. పైగా ఫ్రెండుతమ్ముడొకడు ఇంజనీరింగు చదువుతున్నాడు అని అడ్రసు కూడా ఇచ్చాను. బహుశ ఈపాటికి బయల్దేరే ఉంటాడు వాడు."

శర్మ అదిరిపడ్డాడు. "అదేమిటి, నన్నడక్కుండానే?" అంటూ అరిచాడు.

"నీకోరికే కదటయ్యా — దానిప్రకారం నీకోరిక మన్నించి చెప్పివచ్చారు. ఇక నిశ్చింతగా మనసిచ్చుకున్న పిల్లను చేసుకో" అని పమిటచాటున నవ్వు దాచుకుంది రాధమ్మ.

శర్మకు భూమి తలకిందయిపోయింది. చేతికందిన ఫలం జారిపోతోంది ... గబుక్కున వెళ్ళి అలారమ్ చెయిన్ లాగబోయాడు - ఒళ్ళు తెలియక.

"ఒరేయ్ ఫూల్, ఆగాగు — చెప్పేకేయ్ రాధా, ఇప్పుడు చెయిన్ లాగితే అయిదు వందలు కట్టాలి."

తెల్లబోయాడు శర్మ.

పక పక విరగబడి నవ్వింది రాధ. "అంత ఆవేశం అయితే ఎలాగోయ్ శర్మా! అసలు విషయం విను. నువ్వు, వసంతా కలిసి తిరగటం ఒకాయన చూశాడుట. ఆయన, మా అన్నయ్య, వసంత వాళ్ళ అన్నయ్య - స్నేహితులు అవటం వలన ఇద్దరికీ విషయం చెప్పి ముగ్గురూ కలిసి ఈ ఏర్పాటు చేశారు- మా ఇద్దరినీ ఒకింటివాళ్ళను చేయాలని. నిన్నటిదాకా నాకూ తెలియదు ఈవిషయం. ఇందాకా 'తథాస్తు' అనుకుని తాంబూలాలు కూడా పుచ్చుకున్నాం!" విడమర్చి చెప్పింది రాధమ్మ.

శర్మ ఆనందానికి అంతులేదు. ఈ ఏర్పాట్లు అన్నీ చేయించిన ఆయన్ను కాఫీ సముద్రంలో ముంచేయాలని, ఆయనకు తాజ్ మహాల్ అంత స్మారకభవనం కట్టించాలని అనుకున్నాడు. ★

న్యూఢిల్లీ లేఖ

(11-వ పేజీ తరువాయి)

వారు దేశ పరిపాలనాధికారం గుత్తకు తీసుకొంటారు. అమాటకు ఈనాడు కూడా పాలనాధికారం చాలామట్టుకు ఉత్తరప్రదేశ్ వారి హక్కు భుక్తాలలోనే ఉన్నది.

ఎరువుల ఫాక్టరీల స్థాపన సమస్య

మన దేశంలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలను అమెరికావారి సహాయ సహకారాలతో స్థాపించడానికి గల అవకాశాలు అన్వేషించే నిమిత్తం వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ సతీష్ చంద్ర ఇటీవల హుటాహుటి అమెరికా వెళ్ళి తిరిగివచ్చారు.

ఈ సందర్భంలో లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సతీష్ చంద్ర ఇలా అన్నారు:

"తృతీయ ప్రణాళికకాలంలో భారతీయ సంస్థలు విదేశీయ పెట్టుబడిదారుల సహాయ సహకారాలతో కొన్ని రసాయనిక ఎరువుల ఫాక్టరీలు స్థాపించడానికి అనుమతించ నిర్ణయం జరిగినది. అమెరికా సంస్థలతో కలిసి ఇందుకు పూనుకోవడానికి గల అవకాశాలను కొందరు భారతీయులు అప్పుడే అన్వేషిస్తున్నారు. అనుమతులకొరకు దరఖాస్తులు పెట్టుకొన్నప్పుడు నిర్దిష్టమైన ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతుంది.

"ఇతర దేశాలవారు ఈలాంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి షరతులు విధించడానికి వీలు ఉండదు. అయితే తయారుచేసే సరకుకు సరసమైన ధర లభించేటట్లు చూడడానికి హామీ ఇవ్వాలనిమాత్రం విదేశీయ పెట్టుబడిదారులు కోరుతున్నారు."

మన దేశంలో ఎరువుల ఫ్యాక్టరీలు స్థాపించడం పట్ల విదేశాలలో ముఖ్యంగా అమెరికాలో అధికమైన ఆసక్తి ఉన్నదని తాను ఇటీవల పర్యటించిన సందర్భంలో తెలుసుకొన్నట్లు ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఢిల్లీలో ప్రకటించారు.

పెట్టుబడి పెట్టగోరేవారి అనుమానాలు తీర్చి నచ్చచెప్పే కృషి చాలానే జరిగినదని కూడా ఆయన అన్నారు. రసాయనిక ఎరువుల ధరలవిషయంలో అనుసరించేవిధానం పరిశీలనలో ఉన్నది. త్వరలోనే ఈ సందర్భంలో ఒక ప్రకటన జరుగుతుంది.

అప్పుడు ధరల నిర్ణయం విధానం మూలంగా తమకు నష్టం సంభవిస్తుందనే భయం పెట్టుబడిదారులకు ఉండవలసిన అగత్యం ఏమీ ఉండదని శ్రీ పాటిల్ అన్నారు.

తృతీయ ప్రణాళికకాలంలో 10½ కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేయడం లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకొరకు దేశంలోని వ్యావసాయిక వ్యవస్థ పునర్నిర్మించడం అవశ్యకమని కూడా ఆయన చెప్పారు.

ఆహారధాన్యాలు అధికంగా ఉత్పత్తి చేయడానికి రసాయనిక ఎరువులు ఉపయోగించడం ఆవశ్యకం. ఇంతవరకు ఎరువులు అవసరమైనంత మేరకు దేశంలో ఉత్పత్తి చేయడం సాధ్యం కాలేదు.

ప్రస్తుతం దేశంలో 1,44,000 టన్నుల నైట్రోజనస్ ఎరువులు తయారు అవుతున్నవి. తృతీయ ప్రణాళిక కాలం అఖరిలోగా 10 లక్షల టన్నులు ఉత్పత్తి చేయడం లక్ష్యం.

ఈ పరిస్థితిసురించి అంతగా వ్యాఖ్యానించవలసిన పని లేదు.

హిందూస్తాన్ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, సింద్రీ ఫెర్టిలైజర్స్ సంస్థలను ఏకం చేసి ప్రభుత్వ యాజమాన్యంక్రింద భారత ఫెర్టిలైజర్ కార్పొరేషన్ స్థాపించనున్నారు. ఇది అక్టోబరు 1 వ తేదిని ఏర్పడుతుంది.

హిందూస్థాన్ సంస్థ అధికారులు మూడు ప్రాజెక్టులు తలపెట్టారు. వాటిలో ఒకటి అయిన నంగల్ ఫెర్టిలైజర్ నిర్మాణం పూర్తి కావచ్చినది. ట్రాంబే సంస్థ స్థాపనకొరకు టెండర్లు కోరడం జరిగినది. మూడవది అస్సాంలో స్థాపించ తలపెట్టినది. ఇది ఇంకా పథకం తయారుచేసే దశలోనే ఉన్నది.

హిందూస్తాన్, సింద్రీ సంస్థల ఏకీకరణానికి ప్రాతిపదికగా ఆ రెండు ప్రభుత్వ సంస్థల డైరెక్టర్ల బోర్డుల సభ్యులుగాను ఒకరినే నియమించడం జరిగినది. ఏకీకరణానికి ఏమైనా ఆక్షేపణ ఉంటే తెలియపరచమని కూడా ఆ రెండు సంస్థలను కోరినారు.

కంపెనీ చట్టంక్రింద ఏకీకరణం జరగడానికి ముందుగా ఆ విధంగా ఆక్షేపణలు తెలియపరచమని కోరవలసిన అగత్యము ఉన్నది. ★

దేశం లేకపోయినా, వాళ్ళమాటల్లో తనపేరే రెండుసార్లు వినిపించేసరికి ఏమిటా అన్న కుతూహలంతో ఆగిపోయింది.

"సుమిత్ర వ్రాసినకథ 'రాధికాప్రణయం' రెండువారాలనుంచీ పత్రికలో వస్తోంది చదువుతున్నావు కదే?" కమల అంటోంది.

"ఆ! చదువుతూనే వున్నాలే, అయితే ముగింపు ఎల్లా ఉంటుందంటావు?"

"ఎల్లా ఉండేదేమిటి? ఆ కృష్ణుడితో ఈ రాధమ్మ ఊడాయిస్తుంది. లేకపోతే కొంత గ్రంథం జరిపి, వంగనాచిలాగా తప్పుకుంటుంది" పద్మ అన్నది.

"అవునుగాని పద్మా! ప్రతి రచనలోనూ, రచయిత వ్యక్తిత్వం కొంతయినా ప్రతిబింబిస్తుందంటారు నిజమేనా?"

"ఏమో బాబూ. మన కెందుకు, గోడలకు చెవులుంటయ్యట. అయినా చూడూ! ఎంతో కొంత అనుభవం లేకపోతే, అంత బాగా సహజంగా వ్రాయగలదా?"

"నిజమేనే! నువ్వు చెప్పింది. ఆవిడగారి పూర్వాశ్రమంలో రాధ కాదుగదా!" పద్మ అన్నది. తక్కున ఇద్దరూ ఫకాల్న నవ్వారు.

"అయితే కృష్ణుడు ఎవరంటావు? పాపం పాతగాథలు తల్చుకుంటూ వ్రాసిందేమో!"

"అవునుగానీ, ఇల్లాటి వ్రాతలు రాస్తూంటే ఆ మొగుడు ఎల్లా ఊరుకుంటాడో?"

ఇంక వినలేకపోయింది సుమిత్ర. తన చెవుల్ని తనే నమ్మలేకపోయింది. అప్పుడే కొలిమిలోంచి తీసిన సుత్తితో, తన హృదయంమీద కొట్టినట్లు గిలగిల లాడిపోయింది. తన కాళ్ళక్రింద భూమి క్రుంగిపోతున్నట్లు, కాటిప్రమాణం సముద్రకెరటం వచ్చి తనను లోపలికి ఈడ్చుకు పోతున్నట్లు, ఏమిటో, ఏమిటో అవ్యక్తమైన పరిస్థితితో నీరసించిపోయి, తిరిగి వెళ్ళటానికి కూడా అశక్తురాలైంది. ఎల్లాగో తడబడుతున్న కాళ్ళతో ఇంటికి తిరిగివచ్చి, మంచంమీద వ్రాలిపోయి వెక్కివెక్కి ఏడిచింది. గుండెలు బరువుతో క్రుంగి పోతున్నాయి. తనమీద ఇంత దుష్ప్రచారమా! తనకు మిత్రురాలిగానే ఉంటూ పద్మ ఇంత విషప్రచారం చేస్తున్నదా! తన భావాలను వ్యక్తీకరించే హక్కు తనకు లేదా! చివరికి భగవంతుణ్ణి భక్తిభావంతో ఆరాధించటమే తప్పా! వీలువెల్లా అనుమానమేగదా! మానవహృదయాలు ఎంత కుళ్ళిపోయినయ్యి. తనమీద ఇంత అనుమానమా! ఇంత పాపమా? సుమిత్ర ఆవేదన పడిపోతోంది. తన శక్తి అంతా ఉపయోగించి, తనలోని పసిడి భావాలన్నిటిని, ఏర్చి కూర్చి, కావ్యమాలగా, ఆ వనమాలికంఠాన్ని అలంకరించానని పొంగిపోయిందే! తన రచనలన్నిటిలోకి మణిపూసలాంటి గోపాలదేవుని చరిత్ర వ్రాశాక, తనకి ఇంక రాసేందుకే

కోడలికితెచ్చిన ముప్పు

(31-వ పేజీ తరువాయి)

అర్హత లేదనుకున్నది. నల్లనయ్య అల్లరి పనులన్నీ తన కలంద్వారా చిందులు తొక్కించి పాఠకలోకానికి పంచిపెట్టానని గర్వించింది. తన రచనలన్నిటిలోకీ రత్నాల గనిలాంటి రచన, తన హృదయంలో భక్తి మధువును చిరుజల్లులుగా కురిపించిన తన రచన, తన ప్రాణానికన్న మిన్న అయిన తన రచనమీదనా! ఇంత విషం కుమ్మరించారు? అంతకన్న, క్రూరంగా తనను ఖూనీచేసినా బాధపడకపోను. "అయ్యో! ఇప్పుడు నేనేమైపోనూ, శ్యామసుందరా? నీ చరిత్ర వ్రాసినందుకు నా జీవితం ధన్యమైందని మురిసినందుకు, నాకిది బహుమానమా తండ్రీ, ఈ అపవాదు భరించి నేనెల్లా బ్రతికి ఉన్నాను. నా హృదయం వెయ్యి వ్రక్కలై పోదేమి!" గుండెల్ని రెండుచేతుల్లోనూ అదిమిపట్టుకుని ఆక్రోశించిపోయింది. సుమిత్ర కన్నీళ్ళను కాలువలుగా పారించి, పారించి అలసిపోయింది.

వానకురిసిన రాత్రి నిశీథిలాగా ఉన్నది ఆమెహృదయం. లోకులమాటలతో తనకేమిటి లెక్క? తన దారినంతా ముళ్ళకంపలు పరచి సంతోషించేవారిని చూసి తను భయపడటమేమిటని, తనను తాను ఎంతగా ఓదార్చుకున్నా తృప్తిపడలేకపోతోంది. తనను ఈ అపవాదుకు గురిచేసిన వారిమీద పగతీర్చుకోకపోతే తనకు శాంతి లేదని, అల్లాటివారికి బుద్ధి చెప్పటమే తనకర్తవ్యమనీ కృతనిశ్చయురాలైంది.

* * *

రాత్రి పదిగంటలు, ఇంట్లో అందరూ నిద్రలో మునిగిపోయారు. బాబుకు రెండు రోజుల్నించీ ఒళ్ళు బాగాలేక పగల్లూ ఏడుస్తూనే ఉన్నాడు. ఇప్పుడే కాస్త నిద్రపోయాడు.

చీడపురుగులు అన్న శీర్షికతో తను వ్రాస్తున్న వ్యాసం, ఇంకో పదిపంక్తులు వ్రాస్తే పూర్తిఅవుతుంది. అది పూర్తిచేస్తే తన గుండెలమీదనుంచి పెద్ద బరువు దించినట్టుగా తేలిక పడుతుంది. ఆ వ్యాసం వెలువడితే, మానవ ముఖాలు తగిలించుకు తిరిగే ఈ చీడపురుగుల మొహాలు నల్లపడి, సిగ్గుతో నేలకు వ్రాలిపోవాల్సిందే. సుమిత్ర కలం తీసుకున్నది.

నిద్రపోతున్న మూర్తి చరాలున లేచి వచ్చి "నీ కెన్నిసార్లు చెప్పాను! బుద్ధిలేదూ. ఆ రాసుకునేది పగలు వ్రాసుకోలేవు. పగలంతా పెత్తనాలుచేసి, అర్ధరాత్రిదాకా దీపం పెట్టుకు కూర్చుని నా దుంప తెంచుతావు. పగలంతా ఆఫీసులో కొట్టుకుకొట్టుకు వస్తే, రాత్రి అయినా కాస్త విశ్రాంతి లేకుండా, జేగంటలాగా దీపం పెట్టుకుని తిక్కమాలిన రాతలు నువ్వూనూ. దీపం ఉంటే నాకు నిద్రపట్టదని తెలీదూ! పైగా ఈ దోమలు ఒకటి నా ప్రాణానికి. ఇంటిల్లిపాదీ నా రక్తమాంసాలని పీల్చుకు తింటున్నారు చాలదూ! ఈ దోమలకు కూడా నా నెత్తురుతో విందుచేస్తేగానీ నీకు తృప్తి లేదా! భార్యా విధుల్ని సక్రమంగా నెరవేర్చలేవుగా, ఇక లోకానికి నువ్వు చెప్పేదేమిటో! బోడిగదా అని ఇంకా ఊరుకున్నాను. ఇంకా ఆ కలం పుచ్చుకు ఏమి చేస్తావో! నీ బ్రతుక్కి ఈ రాతలు కూడా తక్కువయినయ్యి". గబుక్కున దీపం ఆర్పేశాడు మూర్తి. అతని చెయ్యితగిలి, బల్లమీదఉన్న సిరాబుడ్డి ఒలికి, వ్యాసం దాదాపు పూర్తిచెయ్యబడిన కాగితాలన్నీ నల్లరంగు పూసుకున్నయ్యి. సుమిత్ర హృదయంలో సిరాలాంటి చీకటి అలముకున్నది. నిరాశురాలై పోయింది.

నేను ఆడదాన్ని కనకనే ఇన్ని అశాంతాలు. భగవంతుడు వరమిచ్చినా, మానవులు ఓర్వలేకపోతున్నారు. ఇంకేమున్నది ఎదిరించి తనేమి చెయ్యగలదు?

తనలో భావాలు కాగితంమీద పెట్టక పోతే తనకు మనశ్శాంతి లేదు. కానీ తన జీవితం అశాంతిగానే గడపాలని భగవంతుడు తన నుదుట వ్రాస్తే ఏమి చెయ్యగలదు ఇంక తన జీవితానికి సుఖం లేదు. చివరి భర్త కూడా ఇంత నిర్దాక్షిణ్యంగా అణగద్రొక్కితే ఇంక తన కేమిటి దారి. తనలోని భావాలు తనలోనే అణిగిపోవాలి. అవి వ్యక్తీకరించే మార్గమే లేదు. నాలాంటి దురదృష్టవంతులు లోకంలో ఇంకా ఎందరున్నారోగదా! చేతిలో కలం జారి క్రింద పడిపోయింది. బల్లమీద వున్న [illegible] విగ్రహంముందు వాలిపోయింది సుమిత్ర. ★

ఉపాధ్యాయుడు—అంజనేయులు, భీముడు ఎవరి కొడుకులో చెప్పరా, గోపీ.

గోపీ—అంజనేయులువంగతి నాకు తెలియదండి. కాని, భీముడు మాత్రం మా ప్రక్కయింటి రామనాథంగారి అబ్బాయండి. ఈవేళ ఇంట్లో లేకుండక ఎడికి రాలేదండి.

—కొల్లా భుజంగరావు, (రావులపాలెం)

సినిమా

సినీ తారా పథంలో...

"నీ తల్లి ద్రోహి. నీ తల్లి గజదొంగ. నీ తల్లి హంతకురాలు"...

పళ్ళు కొరుకుతూ ఖండల శస్త్రతుల్యం. దిక్కులు పిక్కటిల్లే దిక్కుల్ని మకలించే రౌద్ర గర్జన! ఎవరో...ఎవరో....మళ్ళీ అవే మాటలు...అదే రౌద్రం!!

ఎవరా నీమను? ఎవర్ని? ఎందుకు? ఏమిటి అంతంతే మాటలంటున్నాడు? అని కళ్లు కాళ్ళని నిశ్శబ్దంగా అడిగాయి. కాళ్ళు సమాధానంగా ఈ దుర్జనగర్జన వినిపించిన వైపు తర్జన భర్జన పడుతూ నడిచాయి.

ఒక మధ్యతరగతి ఇల్లు. ఇంటి మధ్య దుఃఖావేశంలో పడి నీరు కారుతున్న ఒక యువకుడు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ వేషానికి అతను అపచారం చేస్తూ కంట నీరు పెట్టుకుంటున్నాడు. ఉద్వేగంతో ఊగిపోతున్నాడు. అటూ ఇటూ బిత్తరి చూపులు చూస్తాడు. చుట్టూ ఛాయామేయ జగతు! నాలుగు గోడలు — వాటిమీద నీడలు — నీడల వికట క్రీడలు — వీటిమధ్య అతను. ఒంటరిగాడు.

నీడను చూసి జడుసుకునే మానవుడే అతను. అందుకే ఆ నీడల జాడలు చూసి భయపడిపోతున్నాడు. అవి అతని నీడలే. ప్రతినీడా అతన్నే వేలుపెట్టి చూపుతోంది. అతన్నే ఏవగిస్తోంది. కోపగిస్తోంది. నల్లటి నీడల్ని చూసి అతని మొహంకూడా నల్లబడిపోతోంది.

ఎవరితను? ఏమిటి కథ?

ప్రేమకు పర్యాయపదం, దయకు పుట్టిల్లు, అమృతమూర్తి — అల్లారు ముద్దుగా పెంచిన తల్లి.—

ఆమె 'ద్రోహి' ఏమిటి?

'గజదొంగ' ఎలా అవుతుంది?

'హంతకురాలు' అంటావేమిటి?

అతను పోలీస్ ఇన్‌స్పెక్టరు. అపరాధ పరిశోధకుడు. అతని చేతిలో ఒక బంగారు గొలుసు వుంది. అది పట్టుకు మరీ బాధపడిపోతున్నాడు.

ఇంతకీ ఈ ఎక్కడిదీ గొలుసు? అసలు కథ ఆ గొలుసుకు తెలుసు.

ఆ గొలుసు దొంగిలించబడింది. ఆ దొంగ 'అమ్మ' అని తేలింది. ఉద్యోగం 'ఆమెను శిక్షించమంటుంది. అనురాగం 'అమ్మను' రక్షించమంటుంది. అనుమానం 'అమ్మ దొంగేనా' అని అడిగి అడిగి చంపుతుంది.

ఈ సందిగ్ధావస్థలో కథ 'కట్' మనడంతో కంచికి వెళ్ళిపోయింది.


గోడలకు చెవులేకాదు నోళ్ళు కూడా వున్నాయని ఋజువుచేసే పై ఘట్టం శోభనా ఫిలింస్ వారి 'తల్లి-బిడ్డ' లోనిది.

గోడలమీద నీడల గర్జనలకు గాభరా పడిపోతున్న పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా బాలయ్య నటిస్తున్నారు. అతని తల్లిగా హేమలత, సోదరుడుగా (లిటిల్ జాన్) మారనాథ్ నటిస్తున్నారు. దర్శకుడు శ్రీ పి. శ్రీనివాసరావు, రచయిత శ్రీ యడవల్లి, ఛాయాగ్రాహకుడు శ్రీ ప్రసాద్ పట్టుగా ఈ రసపట్టును చిత్రీకరిస్తున్నారు.

నాగయ్య, లింగమూర్తి, కృష్ణకుమారి కూడా నటిస్తున్న ఈ చిత్రం నవంబర్‌లో విడుదలకు మెజస్టిక్‌లో మేకప్ చేసుకుంటోంది. ★



డి. బి. యస్. ప్రొడక్షన్స్ వారి "పెండ్లిపిలుపు"లో గిరిజ.



శ్రీ ప్రొడక్షన్స్‌వారి "అభిమానం"లో కె. వి. యస్. శర్మ — రేలంగి చలం.



"పెండ్లి పిలుపు"లో శర్మ, దేవిక.

వగైరా వగైరా

శివాజీ కోరిక :

మొన్న ఆగస్టు 11 వ తేదీ విజయవాడలో 'పెళ్లి కానుక' శతదినోత్సవంలో బహుమతి ప్రదానం చేస్తూ తమిళ నటుడు శ్రీ శివాజీ గణేశన్ తెలుగంటే తనకు అమిత గౌరవమనీ, అపేక్ష అనీ చెప్పారు.

"తమిళ దేశంలో తెలుగుమాట, తెలుగు పాట మధుర మధురంగా ధ్వనించని చోటు లేనే లేదు. ఆ మధుర వాఙ్మయం పుట్టిన ఈ ప్రాంతం ఎంతసుందరంగా ఉంటుందో చూడాలని నా చిరకాలవాంఛ. కృష్ణాతరంగిణితోను, కొండలతో, కనకదుర్గ ఆలయంతో విరాజిల్లే విజయవాడకు రావడం నాకు మహదానందంగా ఉంది" అన్నారు శ్రీ గణేశన్.

"శ్రీరామచంద్రుడు సంచరించిన ఆంధ్ర దేశం' తన హృదయం దోచుకున్నదన్నారు ఆయన.

చిత్రంలో చిత్రం

ఎర్స్కిన్ కాల్డ్వెల్ రచించిన 'గాడ్స్ లిటిల్ ఏకర్' చిత్రంగా విడుదలయింది. ఈ చిత్రంలో చిత్రం చిత్రసంగీతం. ఆంథోనీ మాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆంగ్ల వ్యవసాయదారుని ఆత్మకథ పేరిట ఓ నలుగురు యువతీయువకుల కథ కనిపిస్తుంది. చిత్రం పొడుగునా వినిపించే నేపథ్య సంగీతం భారతీయ సినిమా సంగీతంలా ఉంటుంది. మన దేశవాళీ బాణీలెన్నో ఈ చిత్రంలో వినిపిస్తాయి. విషాదం హాస్యం రెండూ కుస్తీపట్టి రెండూ ఓడిపోయే ఈ చిత్రంలో మానవత పేరిట పెద్దమనిషి తరహా గాలుసుంది. రాబర్ట్ ర్యాన్ ఆల్డో రే బడీ హాకెట్ జాక్ లార్డ్, టీనా లూయీ నటించిన ఈ చిత్రం సంగీతం కోసం చూడ తగినది.

"జర్నీ టుది సెంటర్ ఆఫ్ ది ఎర్త్"

'జర్నీ టుది సెంటర్ ఆఫ్ దియర్త్' సినిమాగా రావడానికి ముందు ఒక అమూల్యగ్రంథం. జూల్స్ వెర్నీ కర్త. ఇదొక వైజ్ఞానిక నవల. ట్వెంటియత్ సెంచరీ ఫాక్స్‌వారు సినిమా స్కోప్‌లో డీలక్స్ కలర్‌లో ఈ చిత్రం తీశారు.

గోళంలా ఉన్న భూమి కడుపులోకి చొచ్చుకుపోయి భూమధ్యప్రదేశం చేరుకుని తిరిగివచ్చిన విజ్ఞానశాస్త్రవేత్త కథ కడు సమర్థంగా హెన్రీ లెవిన్ చిత్రీకరించారు. ఈ యాత్రికులజట్టు అయిదుగురు శాస్త్రవేత్త, అతని బృందం నలుగురు అయిదో జట్టే ఒక బాతు

ఈజట్టు ఐస్‌లాండ్‌లో ఒక పర్వత శ్రేణిలోగల గుహలో దూరబడి తమ అపూర్వ యాత్ర కొనసాగిస్తారు ఒక మహిళ కూడా తనభర్తను వెతకడానికి వారిని అనుగమిస్తుంది.

పోగా పోగా పోగాలం దాపురించినట్లు బయటపడటం అసంభవం అన్నట్లు భయంకర సంఘటనలు ఎదురౌతాయి పుట్టగొడుగుల అడవిలోను, జలప్రళయంలోను, కూలిపడే కొండరాళ్ళ దొంతరలోను, భూగర్భ నివాసులనదగిన ఘోరజంతువుల, (డ్రాగన్స్) దండయాత్రలలోను, భూగర్భ మహాసముద్ర మధ్య కల్లోలంలోను ముందడుగుగా సాగిన భూగర్భయాత్రికులు ఒకానొక అగ్ని పర్వత ముఖంలోంచి చిత్రయుక్తంగా బయటపడి మనుష్యధరా సముద్రతీరంలో భూతలానికి వస్తారు. భూమధ్యప్రదేశం వెళ్లి తిరిగివచ్చిన వైజ్ఞానికులను జనం ఘనంగా సన్మానిస్తారు. వైజ్ఞానికశాస్త్రవేత్తకు కవి యమాడుతుంది విగతధర్మిక ఈ కథ మనకు పదకొండు వేల అడుగుల పొడుగులో పొందికగా కనిపిస్తుంది.

జేమ్స్ మాసన్ నటుడయినా వైజ్ఞానిక శాస్త్రవేత్తగా నటించి నమ్మించాడు. పాట్ బూన్, డియాన్ బేకర్, అర్లిన్ డాల్, పీటర్ రాన్సన్ మున్నగువారు నటించిన ఈ చిత్రంలో కథకు అలంకారాలు మాస్తు.

భూగర్భం కృత్రిమంగా నిర్మించి ప్రదర్శించడంలో కళాదర్శకుడు చూపిన నైపుణ్యం ఒకటి సంభాషణల సన్నివేశాల రచన, సమయానుగుణమైన నేపథ్య ధ్వనులు ఈ మూడూ కథకు కమ్మదనం తెచ్చాయి పిక్చర్ నిర్మాణంలో ఈచిత్రానికి కూడా ఆస్కార్ ఎవార్డు ఆస్కారం ఉండడం ఉచితం ఉండవచ్చు. ★

నా విదేశయాత్ర - విశేషాలు

గుమ్మడి వెంకటేశ్వరరావు

నేను పుట్టి బుద్ధెరిగి యున్నదూ విదేశ యానం ఉందో లేదో జాతకం చూసి తెలుసుకోనేలేదు. కాని విదేశాలు చూసి రావాలని, ఆ దేశాలలో కళాపిపాస, కళాపోషణ ఎలా ఉన్నవో తెలుసుకోవాలని కొండంత కోరికమాత్రం ఉండేది. నా నట జీవితంలో నేకాక, ఈ విధంగా నా వ్యక్తిగత జీవితంలో కూడా 'నమ్మినబంటు'లో నటన ఒక మెట్టు.

జూలై 7 వ తేదీ సాయంకాలం మేమంతా మద్రాసునుంచి బయలుదేరాం. నేను, శ్రీ ఎస్. వి. రంగారావు, కొసరాజు భాను ప్రసాద్, కె. నరసయ్య, నిర్మాత శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరి— మేమంతా కలసి కట్టుగా జట్టుగా బయలుదేరాం. బొంబాయి చేరి ఆ రాత్రే ఒంటిగంటకు బోయింగ్ విమానంలో బయలుదేరి తెల్లవారుఝామున 6-30కు రోమ్ చేరుకున్నాం. అప్పుడు మా గడియారాల్లో సరిగ్గా 10-45 అయింది. అంటే మేము తూర్పున ఉదయించి–పడమటికి పరుగులు తీస్తున్న సూర్యుడితో పోటీపడి నాలుగు గంటలు ముందున్నామన్నమాట. ఎంతసేపు చూసినా సూర్యుడు ఉదయాద్రి మీదే ఉంటాడుగాని బారెడైనా పైకిరాడు. చివరకు మేము రోమ్‌లో దిగిన తరువాతగాని సూర్యభగవానుడు దర్శనమివ్వలేదు. మేం స్పెయిన్ చేరాలి. రోమ్ మా మొదటి మజిలీ.



శాన్‌సెబాస్టియన్‌లో 'నమ్మినబంటు' ప్రదర్శనకు వస్తున్న శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు స్పెయిన్‌సంప్రదాయం ప్రకారం కత్తులు పైకెత్తి వలంటీర్లు స్వాగతం చెబుతున్నారు.

స్వదేశం విడచి విదేశంలో విదేశీయుడుగా తొలిసారి కాలుమోపడం నాకేదో అవ్యక్తానుభూతిని కలిగించింది. రోమ్‌లో ఉన్నప్పుడు రోమన్‌లా ఉండాలన్నారు. సరే లెమ్మనుకున్నాను నాలో నేనే.

రోమ్‌లో మేం ఆగిందల్లా రెండుగంటలే. అక్కడినుంచి మళ్ళీ మా వాయు వాహనం బయలుదేరింది. 8 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు స్పెయిన్ రాజధానీ నగరం మాడ్రిడ్ చేరుకున్నాము.

మేము హాజరుకావలసిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవం శాన్‌సెబాస్టియన్‌లో. మాడ్రిడ్ నుంచి 300 మైళ్ళు వుంటుంది. మాడ్రిడ్‌లో మన రాయబారిని కలుసుకుని సంగతి చెప్పాము. 9 నుంచి 19 వరకు ఉత్సవాలు జరుగుతాయి. 'నమ్మినబంటు' 16 వ తేదీని. కనుక ఆ నాటికి చేరినా చేరవచ్చునన్నారు ఆయన. వారం రోజుల వ్యవధి ఉంది, మరి ఏమిటి చేయడం?

అందరం కలసికట్టుగా ఆలోచించి చివరకు లండన్ బయలుదేరాము. లండన్ చేరగానే నా మటుకు నాకు ఏ బొంబాయో చేరినట్టుంది. కొత్త మన వాసనలు కనిపించాయి. ఏది ఏమైనా పూర్వానుబంధం ఎక్కడికి పోతుంది? ఆ మహానగరంలో నాలుగు రోజులు ఉండే అవకాశం కలిగింది. ఉన్నంతలో మేము కొన్ని మంచి విశేషాలే చూశాం. అందులో 'లండన్ ప్లానెటోరియమ్' ఒకటి. 'ప్లానెటోరియమ్' అంటే ఖగోళ పరిశోధనాలయం. ఇక్కడే బ్రహ్మాండ గోళాల పరిభ్రమణం కళ్ళకు కట్టినట్టు కనిపించింది. విశ్వరూప సందర్శనం లభించిందనిపించింది. తరువాత మేం టస్సాట్ మైనపుబొమ్మల ప్రదర్శనకూడా చూశాం. ఇది మరో అద్భుత కళానిలయం. 13 వ తేదీని లండన్‌లో మన హైకమిషనర్



పొన్నలూరి బ్రదర్స్‌వారి "కాడెద్దులూ-ఎకరం నేల"లో జానకి, యన్. టి. రామారావు.

నా విదేశయాత్ర

శ్రీమతి విజయలక్ష్మిని కలుసుకుని 15 నిమిషాలు మాట్లాడాము.

మన భారతీయచిత్రానికి ఈ గౌరవం లభించినందుకు ఆమె ఎంతో సంతోషించారు. 'నమ్మినబంటు' చిత్రం చూడాలనే కాంక్షను ఆమె వ్యక్తపరిచారు. ప్రత్యేకంగా 'నమ్మినబంటు' ఆమెగారు తిలకించేందుకు కాపీ అక్కడకు పంపే ఏర్పాటు చేశాము కూడా. లండన్‌లో మేము థేమ్స్‌నది, బిగ్‌బెన్ టవర్ క్లాక్, నం. 10 డౌనింగ్ స్ట్రీట్, బకింగ్‌హాం పాలెస్ కూడా చూశాము. 14 వ తేదీ బయలుదేరి తిరిగి మాడ్రిడ్ చేరుకున్నాం. ఆ రాత్రే చిన్న కారులో బయలుదేరి తెల్లవారి 5-30 కు శాన్‌సెబాస్టియన్ చేరాము.

ఆ ప్రయాణం నేను జన్మలో మరచేది కాదు. ఉషఃకాలంలో జల్లుమంటున్న చలిగాలిలో స్పెయిన్ దేశపు పల్లె ప్రాంతాలలో పయనిస్తున్న నా హృదయం పొంగి పరవశించింది. అక్కడ ఎటు చూచినా పచ్చని పైరులు. ముఖ్యంగా గోధుమ, మొక్కజొన్న చేలు ఎక్కడ చూచినా. జన్మతః వ్యవసాయదారులమైన మాకు మా సొంత ఊళ్ళలో పొలాల్లో తిరుగుతున్నట్లనిపించింది. భారతదేశంలో తిరిగి మా కృష్ణాతీరంలో విహరించినట్లు హాయి కలిగింది. 15 వ తేదీ ఉదయకాంతులలో శాన్‌సెబాస్టియన్ నగరం చేరుకున్నాము. ఆనగరం ప్రవేశించిన తొలి భారతీయ సాంస్కృతిక రాయబారులం మేమే. ఆ నగరం స్పెయిన్ పశ్చిమోత్తర తీరాన, బిస్కే అఖాతానికి ఒడ్డునే ఉన్నది. శాన్‌సెబాస్టియన్‌ను చూడగానే విశాఖపట్నం జ్ఞాపకానికి వచ్చింది. చుట్టూవారున్న కొండలు, ఆ సముద్రమూ అచ్చు అలాగే ఉన్నాయి. పైగా ఎండలు మెండుగా ఉండే స్పెయిన్‌లో అది ప్రభుత్వంవారి వేసవి విడిదికూడా.

మేం వెళ్ళగానే ఉత్సవాల నిర్వాహక వర్గంవారు మాకొక మంచి హోటల్‌లో బస, భోజనం ఏర్పాటు చేశారు. వారు మాకు కొన్ని టిక్కట్లు ఇచ్చారు. వాటితో నగరంలో మన ఇష్టంవచ్చిన హోటల్‌లో ఉండవచ్చు.

చలనచిత్రఉత్సవంలో మొత్తం పదిహేను దేశాలు పాల్గొన్నాయి. ముందు 'జూరీ' (పరిశీలక సంఘం) అన్ని చిత్రాలూ చూస్తారు.

దాదాపు వెయ్యిమంది ప్రేక్షకులు 'నమ్మినబంటు' తిలకించారు. ప్రదర్శనశాలలో నటీనటులు కూర్చొనేందుకు ప్రత్యేకమైన 'బాక్స్'లు ఏర్పాటు చేశారు. మమ్మల్ని కూడా అలాగే ప్రత్యేకంగా కూర్చోబెట్టారు. ఆ 'బాక్స్'కు రెండు వైపులా భారత్, స్పెయిన్ జాతీయ పతాకాలు కట్టారు. ప్రదర్శనానంతరం ప్రేక్షకులు కరతాళధ్వనులతో చేసిన అభినందనకు కృతజ్ఞత తెలిపి బయటికి వచ్చాం.

అయితే ఈ సందర్భంలో ఒక మాట చెప్పవలసిఉంటుంది. 'నమ్మినబంటు' చిత్రం ఎద్దుకీ, వ్యవసాయదారుడికీ ఉండే అనుబంధ ప్రబంధానికి రూపకల్పన. మనకి గోవు గోమాతగా పరమపవిత్రమైనది. అలాగే ఎద్దు కూడా. అది మన విశ్వాసం. కాని స్పెయిన్ దేశంలో ఎద్దుకు ఆ గౌరవస్థానం లేదు. అది వారికి భోజ్య పదార్థం. అంతే దాని విలువ మనకులాగ జీవితభాగస్వామి కాదు. ఈ కథ వాళ్ళకి కొంత విడ్డూరంగా, చాదస్తంగా కూడా కనిపించిందేమో అందువల్ల. కానీ చిత్రంలో సాంకేతికవిలువలు, నటనాగ్ర వారు హర్షించారు.

ప్రదర్శనానికి ముందు ఆరోజునే పత్రికా విలేఖరుల సమావేశంలో మేం పాల్గొన్నాము. మన చిత్రాలనుగురించి స్పానిష్ ప్రజలకు అట్టే తెలియదు. మనదేశం చలనచిత్ర నిర్మాణంలో ప్రపంచంలో రెండవదని మేం చెప్పాము. సత్యజిత్ రాయ్, శాంతారామ్, రాజ్ కపూర్ వంటివారు ప్రపంచ ప్రసిద్ధులయిన దర్శకులని వారికి జ్ఞాపకం చేశాము. ఒక్క సత్యజిత్ రాయ్ పేరు తప్ప మరో పేరు వారికి తెలీదు.

17 వ తేదీ వారి గౌరవార్థం నిర్మాత శ్రీ వెంకన్న చౌదరిగారు విందు చేశారు.

ఆ మరునాడు స్పానిష్ జాతీయ క్రీడ 'బుల్ ఫైట్' ఏర్పాటు చేశారు. మదించిన ఎద్దును ఎర్రదుప్పటిలతో కవ్వించి తికమకలు పెట్టి అలసి పోగానే పొడుగాటి పదునైన కత్తితో ఆ వృషభరాజు గుండెలలోకి ఒక్క పోటు పొడవడం ఆ క్రీడ!

దారుణమూ, ఘోరమూ అనిపించింది. నా గుండె జలదరించి, కళ్ళు చెమరించాయి. నామటుకు నాకు 'ఇదేమి వేడుకరా బాబూ' అనిపించింది. ఎందుకొచ్చామా ఈ వినోదం చూడడానికి అనుకున్నాను.

ఉత్సవాలలో 'రోమియో అండ్ జూలియట్' (చెకోస్లావేకియా) ఎంగ్రీ సైలెన్స్, లీగ్ ఆఫ్ జెంటిల్‌మెన్ అనే చిత్రాలకు బహుమతులు లభించాయి. ఒక బ్రిటిష్ నటుడికి, ఒక స్పానిష్ నటికి వ్యక్తిగత బహుమానాలు లభించాయి.

వచ్చిన పని కాగానే స్వదేశానికి బయలుదేరి ముందు పారిస్ వెళ్ళాం. శాన్‌సెబాస్టియన్‌నుంచి పారిస్‌కు 515 మైళ్ళు వుంటుంది. రైల్లో ప్రయాణం ఆరున్నరగంటలు పట్టింది, ఎంతో హాయిగా సరదాగా ఉంది. గంటకు వంద మైళ్ళ వేగంతో పోయే రైళ్లు ఉంటాయని అంతవరకు నాకు తెలియదు.

జగద్విఖ్యాతమైన సుందరనగరం పారిస్‌లో మూడు రోజులు ఉన్నాము. యునెస్కో భవనమూ, నెపోలియన్ సమాధి, లూయీ 14 చక్రవర్తినాటి రాజసౌధాలూ చూసి ముగ్ధులమైనాము. పారిస్‌నుంచి జెనీవాకు పోతూ ఫ్రాంక్‌ఫర్ట్‌లో అయిదు గంటలు ఆగి ఆ ఊరుకూడా చూసి వచ్చాం. జెనీవాలో మౌంట్ బ్లాంక్ పర్వతాగ్రాలకు వెళ్ళినప్పటి అనుభూతి మరొకటి మరుపురానిది. ఆల్ప్స్ పర్వతశ్రేణిలో మౌంట్ బ్లాంక్ కూడా ఒకటి. 13,600 అడుగుల ఎత్తున ఉన్న ఆ శిఖరాగ్ర

...కల ప్రదేశాలను యంత్రసహాయంతో నడిచే ట్రాలీలలో ప్రయాణించి వెళ్ళాము.

తిరిగి రోమ్ నగరం చేరుకున్నాము. ఉన్నది ఒక్క రోజయినా రోమన్ ఆర్ట్ లకీ, సెంట్ పీటర్స్ చర్చి, మొదలయినవి చూశాము. విదేశాలలో ఎక్కడ చూసినా ట్రాఫిక్కు సర్వీసులు కడు సమర్థంగా నడుస్తున్నాయి. ఒకే భాష మాట్లాడేవా రందరినీ ఒక బస్సులో ఎక్కిస్తారు. భాషలవారీగా ప్రయాణీకులను విభజిస్తారు. 27 వ తేదీ సాయంకాలం రోమ్‌నుంచి బయలుదేరి 28 ఉదయానికి బొంబాయి చేరాం.

విదేశాలకు వెళ్లేటప్పుడు కాలానికి అంద కుండా నడుస్తాం. పదిహేడు గంటలు పట్టింది. బొంబాయిలో రాత్రి ఒంటి గంటకు బయలుదేరి రోమ్ 6-30 కి చేరితే అయిదు గంటల ప్రయాణమే. కాని 17 గంటలు పట్టింది. తిరిగి వచ్చేటప్పుడు కాలానికి - అంటే సూర్యునికి ఎదురు ప్రయాణం అయిదు గంటలే పట్టింది.

విదేశాలలో బిచ్చగాళ్ళు కనపడలేదు. అవిటి వాళ్లుకూడా లాటరీలవంటివి పెట్టుకుని జీవనం చేస్తారు. కాగా సామానుమోసే కూలీలు ఎక్కడా కనిపించరు. మనం మోయగలిగిన పాటి కేసులు పట్టుకెడితేనే మన మర్యాద దక్కుతుంది.

నేను పరాయి నేలపై మెట్టిన ప్రదేశా లన్నిటిలోకి జెనీవా నాకు నచ్చింది. రోమ్ దుమ్ము కొట్టుకుని ఉంది. ఛాందసంగా, పాత కాలపు పట్టణంలా ఉంది. పైగా మోసం ఎక్కువ. కొంత అనుభవంకూడా అయింది. లండన్ మహానగరం నిండుకుండ తొణక నట్లు ప్రశాంతంగా ఉంది. అక్కడ 40 రూపాయలతో ఒక రోజు గడపవచ్చు. ఇతర నగరాల్లో కేవలం భోజనానికి వంద కావాలి. మొత్తంమీద వెళ్ళిన చోట్లా భారతదేశంమీద, మన ప్రధానమంత్రిమీద గౌరవాదరాలు అడపాదడపా కనిపించాయి. ఏదిఏమైనా ఇరవై రోజులపాటు స్వదేశం విడిచిఉండేటప్పటికి నాకు కష్టమనిపించింది. పుట్టిన మట్టిని మెట్టగానే ప్రాణం లేచి వచ్చింది. 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' నాకు అనుభవంలో తెలిసివచ్చింది. ★



ఈనెల 11 వ తేదీ విజయవాడ అలంకార్ సినిమాలో 'పెళ్లికానుక' శతదినోత్సవంలో ఉపన్యసిస్తున్న ప్రఖ్యాత తమిళ నటుడు శివాజీ గణేశన్.

గిరీశం లెక్చర్లు


ఎస్. పార్థసారథి

బ్రాస్. బస్ బస్ బస్ బస్! చాలు. కొల్లలు. కటిట్. తెగ్గో కవతల పారేయొచ్చు. రేయ్‌బాయ్! నాలుక్కుర్చీ లవతల వెయ్యి. వారూవీరూకూచుంటారు. బొబ్బ తిక పుడక పోనిస్తుంది గదండీ సార్! సుద్దిలో పిల్ల ప్రొడ్యూసరు గారి చూపుల వేడికూడా లేదు మస్తో మనమాట. అదికూడా వుంటే ఈ హైపవర్ లైటుకి తోడై నా లాటర్ఫకుర్ని మాడి చచ్చేవాను. సదండి సార్ ఒక్క నిముషం రెస్టుతీసుకుంటాం. రెస్టు భక్షన్నాడు ఎవరెస్టు పీఠం కెక్కింగు వాక్కి.

చూడండి కెమెరా మన్‌గారూ ఇప్పుడు తీసిన షాట్ అలాగే ఉంచండి. బహు జాగర్త సుమండీ. ఫస్ట్ మార్కింగ్ చేశాం. మరోసారికూడా సరదాగా తీదాం. టెన్ మినిట్స్ రెస్ట్.

బాయ్...గారికి కాఫీ, నా క్కొత్త 'గ్లాసు' పట్రా. ఏ సమ్మయ్య. హమ్మయ్య. రిలీవ్‌టో సార్. మా కోవింగ్ డైరెక్టరుగారింకా సెక్స్టెట్ పాట ఎలా తియ్యాలో ఫోను చెయ్యనే లేదు. నాకు ఎక్స్పీరియన్సు లేక్కాదుస్మండీ. అయినేదో చెయ్యాలి పూజారిగా తీరికలేక టెలిఫోను చెయ్యటం ఉంటూ, బాబ్బాబు కొత్త రెండు కాలీట్లు సాయం పట్టమని మీ కాళ్ళా వేళ్ళాబడ్డాను. ఉపకారాని కొచ్చినప్పుడు మనవేల పాతుకోరాలి. మొగ్గాబట్టి ఇందులో కిటుకర్థమైంది.

ఏమంటారూ! ఇప్పుడు తీసిన షాట్ బాగుందా అనా? యింత మాట శలవిచ్చారూ. శాస్త్రీకిగా అనగా భయంకరంగా ఉంది. ఇంగ్లీషడీయం చచ్చండీ. ఆ నుడికారాన్ని తెలుగులో పటకారంగా అర్థం చేసుకోగల జాగర్త. ఇధవదిదో చిక్కొచ్చిందండి. ఈ యింగ్లీషుని మాన్యుచేసినవాళ్లందరూ తెలుగు పూర్తిగా మర్చిపోడం చాలా అవసరం. అంతవరకు మనం బాగుపడం. విధవది ఓ భాషలో సొంపు రొండోదాంట్లో కంపు గదా. పెడరాలొస్తాయి. ఇవేవన్నా పిచ్చిగులో డేలాగు లైతే భరవాలేదు. పెడర్థాలొస్తే కంతోపిస్తాం. అసలవి లేకపోతే మజాయే లేదుగదా మనకి...ప్రమాణకప్పూర్తిగా చెబుతున్నాను. మీరు అన్యథా భావించడం వల్లనో, కాఫీ బాగులేనందువల్లనో మొహం అదోలా పెడుతున్నారు. గాని, మనసులోని మాట చెబుతున్నాను. నాకసలు మాట దాచుకోడం చేతగాదు. నిక్కర్షగా



శ్రీ [illegible] 'విష్ణుమాయ' [illegible]

గిరీశం లెక్చర్లు

...నేస్తాను. అందితే ఇలా ఉండి పోయానను కోండి. చెప్పొచ్చిందిందాక పాటులో మీ యాక్టింగు బ్రహ్మాండంగా ఉంది. చెరిపోతుందా అని మీరు సందేహ పడ్డారుగాని, కొల్లలు. రెండాటలకి చెరిపడా ఉంది.

సార్. దిస్ పూర్ బాక్ వర్డ్ కంట్రీ కాబట్టి మీరింకా ఇలా ఉండిపోయారు గాని, నిజంగా నేనే ప్రొడ్యూసర్నయితే ఆ యాక్టింగుకి రెట్టింపు రేటిద్దును. మిమ్మల్ని యాక్టివ్ వేలకిబుక్ చేస్తే మీరు లక్షరూపాయల యాక్టింగుచేసి తల పారేస్తున్నారు. మీ కొంక చెట్టింది కా అష్టావక్రుడికూడా చేలినవదు. ఏమంటారు. నామాట బద్దులేతే మీ హీరోయినుగా రన్నడగండి. లేపోతే మీ ఆ పమిత్రుణ్ణి కనుక్కోండి. మీలో ఉన్న లోపమల్లా ఒహాటే. నాలాగే గాడెస్టి మకా లావు మీకూను. మరీ అంత వినయం తగదు. మీరు సెట్టుమీద కొచ్చాక 50 అయిడియాలు కూడా ఇవ్వరు. మీకున్న అనుభవాని కన్ని చెయ్యొచ్చు... వెధవది ఈ డైరెక్టరుగాడిన్ని సడిగితే ఒకొక్కడు పది పిక్చర్లకన్న తీసుండడు, మీరు పిక్చర్ని పాతికట్టి గుణించినన్ని పిక్చర్లలో వేశారు.

అసలు హాలీవుడ్ లో అయితే మీలాటి యాక్టరు యేంచేదురు తెల్సా? ఒహా కథ పట్టుకుని—కథ అంటే అంతా ఉండి తీరాలని గాను; మాటవరసకన్నాను—ఓకథ పట్టుకుని, ఓ డైరెక్టరుగాణ్ణి వెనకేసుకుని అవటా, ఇదిగో ప్రొడ్యూసర్లూ నేను సున్నాను; అద్భుత ఓ కథుంది. ఇదుగో ఓ డైరెక్టరున్నాడు. కావలిస్తే మాచేత పిక్చరు తీయించుకోండి. కొంపెబ్బిద్దు. రిలీజయ్యాక మనాళ్ళలో మాటికి 40 నాకు, పదో వంతో డైరెక్టరికి ఇవ్వండి" అంటారన్నమాట. హాలీవుడ్ లో అలాగే చేస్తున్నారు బాక్సాఫీసు స్టార్లు.

మీ బలంవల్లనే పిక్చరు హిట్టవుతోందిగాబట్టి ఏ శాతికలక్షలో లాభాలొస్తే పదిలక్షలు మీ వాటా. ఈవిధముగా చేసి హాలీవుడ్డులో స్టీవర్టు గ్రేంజరుండును, అచ్చోటనే గారీ గూపరుండును గోతీశ్వరులైరి. ఆ సోమే మీకూ సోమవచ్చు...

పిక్చరు దెబ్బతింటేనంటారా?... తిన్నగా! అదీ సంగతి. అలాటి బేరంఉండి, లక్షలకి లక్షలు కురుస్తున్నప్పుడు. ఇందాక మనం తీసినలాటి పాటులో మీరు నటించిన దానికి మరి నాలుగు రెట్లు చేసినా తప్పు కాదంటాను. ఈలోగా అంతటి హైరాణపడి - ప్రొడ్యూసరిక్కా లేకుగద - మరీ ఇంతగా యాక్టింగు చెయ్యడం శుద్దదండుగ. క్రిమినల్ వేస్టు - ఓ క్రిమినల్లాయరన్నట్టు.

అంచేత ఇపుడోటిచేదాం; ఇందాకపాటు మళ్లీ ఓసారి తీదాం. అందులో మీరు 50 వేల యాక్టింగే చెయ్యండి. వీలైతే అందులో బాకు మినహాయించగా మిగిలిందే చాలు. ఇదీ అదీ రేపు ప్రొడ్యూసరికి చూపించి, అబ్బాయ్ చూసుకోవేదా, లక్షరూపాయలిస్తే ఈ ఎక్స్ట్రా యాక్టింగన్న మాట తీసుకోవచ్చు. కాదా ఇదుగో యాక్టింగు కలరకం ప్రమృత కంట్రోలుపడదు" అని నిక్కర్షగా చెప్పేస్తాను. ఈగిరీశంగాడిలాఅన్నట్టు మరెక్కాగా ఆనమాకం లేంచే? కొంపలంటుకుంటూ అవన్నీ ఎక్స్ట్రా ప్రొడక్ట్సు వాళ్ళు మప చేసేసుకుని మన పిక్చరుమీద పోటీకి .. దెబ్బతీయగల్రు.

అమ్మా! మీ నిజయత్నాం అంటే, నాకు గురితరా నాకు తసువుంది, యటువంటి దాపరికం. వున్నా లేకపోబట్టి ఇలా భయం విడిచి చెబుతున్నాను. మీరూ అంతే హీరో వారితో కూడ బలుక్కున్నట్టుగా, ఇప్పుడు చేస్తున్న దాంటో సగవే యాక్టు చెయ్యండి. పిక్చరు నిలబోనికది చాలు. మీదాకొచ్చిందో లేదో గాని—ఇప్పటికే ప్రొడ్యూసరు గిలగిలతన్నుకుంటున్నాడు మీ కెందుకో కోపంవచ్చిందని. మీరు పిక్చరుమీద ఏమీ యింటరెస్టు తీసుకోడంలేదుట. కథ ఎండింగుగురించి పేచీపెట్టలేదుట. గ్లామర్ డ్రెస్ తోటి డ్యూయెట్లు రెండు చాలవని. మూడుండాలని, ఓసోలో పాంగు పిక్చరైజు చెయ్యాలని పంతంపట్టలేదుట. అల్లవారిపిక్చర్లో ఇవన్నీ కావాలనిన్ని లేపోతే రాననిన్నీ కబురంపిన అవిడ, మనతో పేచీలు పెట్టలేదని ఆటా ఆవ్వరిగ్రాహ్మడు— అహోరాత్రులూ ఒళ్ళూ మునగపడిపోతున్నాడు. ఇపుడుంగనక మీరు యాక్టింగు కూడా తగ్గిస్తే దారికొచ్చేస్తాడు.

కాయ్! పాట్ రెడీ అయితే అలా అరవద్దని చెప్పు—ఆ కెమెరామాన్ తో. దీపాలు వెలిగిస్తూ వుందమను. ఒళ్ళునిమిషంలో వచ్చేస్తున్నాం.

తరవాత, గురూజీ! మీతో కూడా ఒక్కమాట. ఈ మాటో తమాషా చేద్దామని ఉంది. మీరీమూటాప్సింలేనపుడూ, మరి ఆసెగాడిలా మొహం పెట్టకండి చెప్తా. పిక్చర్లో హాస్యానికి, డైలాగులో విట్టుకి మీకూ నవ్వొచ్చిందన్న నైజం గుట్టుగా ఉంచేసి, ఏవీ పీయరగనట్టు యాక్టు చెయ్యండి. ఈ సారి ఆడియన్సు జోక్ పట్టుకుంటారో లేదో సొంతంగా నవ్వగల్రో లేదో చూద్దాం. ఓ చిన్న పరీక్షలాంటిదన్నమాట. దీన్ని గురించి పత్రికల్లో పబ్లిసిటీ ఇప్పించొచ్చులెండి. సార్! మీరుకూడా హెల్ప్ చెయ్యాలి దీయనకి. ఈయన హాస్యగాడుగారని గాని, హాస్యం చేస్తున్నాడని గాని హీరోకి తెలిసినట్టు మీరు 'క్యూ' ఇవ్వద్దు. హీరో ఈ ఆప్సాగాడితో మాటాడినప్పుడు వీడో జడ్డివెధవఅన్నట్టు చూడకండి. వీణ్ణి ఉదరిస్తున్నట్టు మాటాడకండి. అంతా సీక్రెట్ సుమండీ. జనవేమంటారో చూద్దాం. అనక వెనకనించి పబ్లిసిటీయివ్వచ్చు.

లాస్టుబట్ నాట్ లీస్టు—విలన్జీ! మీతో కూడా కుట్ర చెయ్యాలనుకుంటున్నాం. సార్... అబ్బ అలా చూడకండి, నాకే

భయం వేస్తోంది మీ గాటక్కా, ఉప్పొంగేమను చూస్తే. చూడండి. ఇందాక పాటలో విలను హీరోయిన్ని తీయకబుకో మాయచేసేసుంది చూడండి—అక్కడ ట్రిక్కు చేదాం. మీ రావిణ మాయ చేస్తున్నట్టు మాక్కూడా తెలీనివ్వకుండా చెయ్యండి. అంటే అదియన్న కన్నమాట. అవిడ కెలాగా తెలీదుగా. కెమెరా ఇలా కోతలు పడిపోతుంటాయి—మరేం లేదు. ఇందాక చేసింది బ్రహ్మాండంగా ఉంది. ఎటొచ్చి, అందులో నేను విలన్ని కొట్టే అని షూ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్లు రెండూ తీసేదాం. యువడు హీరోనో, యువడు కాడో జనాని కంతుపట్టకూడదన్న మాట.

అంతకుముందరపాటలలో మీరు ముష్టి అని ఎక్స్‌ట్రాలిస్తు చేసే సీనులు రెండున్నాయిగా. అవే ఆధారాలన్నమాట జనానికి. ఒకవేళ ఆ సీనులు తీసేస్తే, మీరిందాక చేసిన యాక్టింగువి మహారాజాలా ఉండుకోవచ్చు. సజెషన్లో ఫుటిలలకూడా తీసేదాం. బాక్‌గ్రౌండ్‌లో నాగిణమూజకూ తీసేదా నన్నడిగితే మనదైదుగురవ్వూ, కూడబలుక్కుని పైజెప్పిన ప్రకారం చేసినట్టాయనా - థ్రిల్లింగ్‌గా ఉంటుంది. జనాన్ని ఊకుచే సరతల పారెయ్యొచ్చు. వెనకనించి వల్లి సినీ ఇక్కిడ్లా మనుకోండి. "ఎ ఫిలింవిత్ గ్రేటెస్ట్ ట్రిక్స్ ఆఫ్టర్ కూడాడిసి" అంటటాని మీ యిష్టం కండి. డైరక్టరుక్కూడా మనం చెప్పొద్దు. టెలిఫోన్ యండ్ రోవింగ్ డైరక్టర్ నేగదా. నా గ్రోలం కోయాకనేనే బుక్కయించి పోతేస్తా. "బ్రదర్! అత్తురాలా నువ్వు ఫోనులో చెప్పిన అయిడియా వెస్ట్" అని.


ఇంకో రహస్యం. ఇది మహారహస్యం. నేను కవిగారితోకూడా మట్రచేస్తను పాపం వాళ్ళొళ్ళకోండి. ఉన్నట్రాడిస్ పీపుల్... రాసింది రాసినట్టే రాయలేక అవస్థపడుతున్నారు. పాపం అక్కడికి వెరైటీకోసమని ఇంటి కెదరోనే వాళ్ళచేతో సీను రాయించి-మళయాళీ వచ్చినా కేవిడో కోటి అభూరించమని ఆ తరవాత్తాన్ని తర్జుమాయించి-ఇస్తున్నారు. మన కవిగారు మంచివాడు. ఎక్స్ ఫిలింస్ వాళ్ళ కథలో ఓ సీను మహాబావుందంటే మనక్కూడా రాసిచ్చాడది...మందాంట్లోనే మందరొచ్చేస్తుందనుకోండి. మర్చిపోయి రాసినా ఇంతేగద. కొంపమునుం లవలేశం లేదు.

అయ్యా. దయచెయ్యండి దయచెయ్యండి. మీ మాటే అనుకుంటున్నది. మరో పెయ్యి పిక్చర్లాయుఘ్ను. కత పిక్చర్లా పిరను. హాలీవుడ్‌లో మీవంటివారుంటే ఎన్ని లక్షలొచ్చేవో అందుమీదయంతటాత్తుపోయేవో గదా అని బాధపడుతున్నాం. అంతేగదండి. అక్కడ ఒక పాటకానికి లక్ష తీస్తారు. ఓ పిక్చరికి అంతకి పైబడిస్తారు.


మీరంతా చవగ్గా రాయడం మహాప్పారు గాని. నిజానికి నన్నడిగితే మీ రైటర్లంతా ఒక యూనియన్ పెట్టుకోవాలి సార్. యూనిటీ ఉండితీరాలనికాదు. పోట్లాడ్డానికైనా.

మరేమీ కాదు. మాగ్గనక రేట్లు పెరుగక పోతే, ప్రాచీన తెలుగు సినిమా కథని రూపురేఖలు తెలీకుండా పరిమార్చినతల పారెస్తానని బెదిరిస్తే సరి. హోల్ ఇండస్ట్రీ అంతా మీ కాళ్ళమీద పడుతుంది. మీరు తెలుగు జీవితంలో కొ తరకం కథలు, డైలాగులూ రాసి పారేస్తే నటులకు నటన కష్టం, డైరక్టర్లకి డైరక్షన్ కష్టం. బెర్యెల్ల అందరికీ అన్నీ కష్టం. ఎందుకంటే అంత కొత్తగా ఒక్క చూసేవాడికి తప్ప. వాడికి కదేమిటో దివిటేదా చూసేస్తాడు. వాడి సౌఖ్యం పోయి. పాపలా అర్థకా తప్ప.

సంప్రదాయానికి గంటిమొంటుకి అది వరిరేకం అని మీరలా భయపడడం తగదు. భద్రాద్రిరామునికి దిక్కు లేదు. ★








POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గళ్లనుడికట్టు-16




– డ్డము

(1) పులు గెక్కడ? విజయము లోపల దాక్కొని ఉన్నదా?
(3) రాతుపానుపులో పెద్దగాలివాన.
(5) మీరూ మేమూ వారూ కూడా మనస్సు కలవారమే!
(7) వేగంకల వంటకము!
(9) వస్త్రముతో యిల్లు?
(12) నొప్పి ఇదే.
(13) తిను, స్తుతి.
(15) శల్యము.
(17) ఉత్తదానికి చోటుకూడా ఉన్నదా?
(19) నూతనములు అయినవాటిలో దారము.
(20) నారాయణుడి స్నేహితుడా?
(21) ఆకుమడి దక్షిణముకలది.
(23) బూరుగుదూదిని పొట్టిచేసి చూస్తే దట్టము.
(25) లేత కాదు.
(28) పాపములో కొత్తదిలేదు.
(30) ఇది వేలుకాని అదేవిధంగా విని పిస్తుంది!
(31) ముందంజ?
(34) ఒరిస్సాలోనది — నరకంలో నిప్పులో ప్రవహిస్తుందంటారు.
(38) మరణంలో ఇష్టమైనది ఉన్నది.
(39) చిలికేది.
(40) ఈ క్షీరమైతే మీకుకూడా హాస్యము తోస్తుంది.

నిలువు

(1) జతలో కర్ర.
(2) గురజాడ అప్పారావుగారి పాటలో బంగారం.
(3) బాతును ముసుపే ఖండించు?
(4) ఫేనము.
(5) తియ్యని పట్టణమా?
(6) కొన్ని సమయాలలో కర్ర చివర ఉంటుంది.
(7) హత్య.
(8) ప్రయత్నము ఇదే.
(10) ఆడు పిశాచము!
(11) ముందు.
(12) బాలవిటుడిలోని నుయ్యి.
(14) పిచ్చి.
(15) గొంతుకలో ఇరుక్కున్న భల్లూకము!
(16) నరుకము చేమాటలోని నగరు.
(17) మూడు ప్రథమావిభక్తి ప్రత్యయాలలో ఒకటి అచ్చయితే వచ్చే బల్లివంటి జంతువు!
(18) కురువంశంవారికి లోపల దాగిన మోసం.
(22) పాతకుడిని తిరగవేసి పొడిగిస్తే పెద్దపాత్ర!
(24) తెలివికల పెద్దగ్రహము.
(26) ఇందు హితమయిన కూతురు!
(27) మారు ముందు సాధారణంగా కనిపించే నల్లనిది ఇదే.
(29) బోర్లించినపాత్ర, అనవచ్చునా?
(30) పాయ, జడ.
(32) కుడివైపున ఇచ్చే కానుక.
(33) మింగేది!
(34) కుదిరించేది ఇదేకదా!
(35) వ్రాసినది ఏది?
(36) పాతరలోకూడా దీనిని తినవచ్చు.
(37[ఊదేది?

15-వ గళ్లనుడికట్టుకు జవాబులు



పొట్టి కథలు

నిర్వచనం

ఉపాధ్యాయుడు — ఒరేయ్ రఘూ, కర్త, కర్మ, క్రియలకు నిర్వచనాలు ఏమిటో చెప్పరా.

రఘు — మా 150 మంది విద్యార్థులకు మీరు ఒక్కరే గురువుగారు కనుక మీరు మాకు కర్త. మూడు నెలల నుంచి చదువుకొంటున్నా మాకు ఒక్క అక్షరంముక్క అయినా రాలేదు. అది మా కర్మ. మిమ్మల్ని విడిచి వేరొక గురువుగారిని ఎన్నుకొనడం అది మా క్రియ.

—అనుమాల విశ్వనాథం (కోర్నకల్)

* * *

ఉపాధ్యాయుడు—సోమూ, అనర్థుడు ఎవడురా.

సోము—కుర్చీ ఒకడు సార్.

ఉపా—ఎందుచేతనో చెప్పు.

సోము—నాలుగుకాళ్లు ఉండి కూడా రెండుకాళ్ళ మనిషికి దాస్యం చేస్తున్నది సార్.

—అబ్దుల్ కయ్యూమ్, అబ్దుల్ రహామ్ (వనపర్తి)

* * *

పెద్దమనిషి — ఏమిరా నాయనా, మీనాన్నగారు ఇంట్లో ఉన్నారా?


బాలుడు—లేరు. ఎక్కడికో వెళ్ళారు.

పె. మ—మరి నాతో ఏమన్నా చెప్పమన్నారా?

బాలుడు—నాకో అణా ఇవ్వమని చెప్పమన్నారండి.

—టి. జగన్నాథరావు (జమ్‌షెడ్‌పూర్)

—బహుమతి పొందిన కార్టూన్—



చిత్రకారుడు—శ్రీ జయసీతారామరెడ్డి (కోగిర)

పరీక్షలు అయిన తరువాత తిరిగి పాఠశాల తెరిచారు. పరీక్ష పేపర్లు ఇస్తూ ఉన్న ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని పిలిచి "ఏమోయ్, ఈ క్రింది ప్రశ్నలలో ఏ అయిదింటికి అయినా సమాధానం వ్రాయమని అంటే నీవు అన్నింటికీ సమాధానాలు వ్రాశావేం" అన్నాడు.

ఆ విద్యార్థి వెంటనే "నేను కూడా వ్రాశాను సార్ అక్కడే—ఈ క్రింది సమాధానాలలో ఏ అయిదింటికి అయినా మార్కులు వేయమని" అన్నాడు.

—'రాధ' (పూనా)

* * *

"ఏమండీ, మీ అబ్బాయి పేరేమిటండీ?"

"మా వాడి పేరు చంద్రశేఖరం అండి. ముద్దుగా శేఖరం అంటాం."

"పోనీ ముద్దుకు ఖరం అంటే బాగుంటుందేమో!

—పోతుకూచి యజ్ఞేశ్వరశాస్త్రి (నల్లగొండ.)

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad

ఇప్పుడు
మీకు ప్రియమైన
ఆరోగ్యముచేకూర్చే
విటమినులు కలిసిన
వాటర్‌బరీస్ కాంపౌండ్
తీసుకోండి

భారతదేశమందు మిక్కిలి ప్రియమగు, అమూల్యమైన విటమినులతో కూడిన టానిక్కును మీరు యిప్పుడు కొనగలరు. ప్రఖ్యాతి గాంచిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఫార్ములాలో ఆరోగ్యమును, పుష్టిని కలిగించెడు అనేక విటమినులు చేర్చబడినవి. వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్ మీకు అనేక విధములుగా మేలు కలుగజేయును. ఇది రక్తమును వృద్ధిచేసి, కోల్పోయిన శక్తిని మరల చేకూర్చి, మీకు ఉత్సాహము నిచ్చును. ఇది నరములకు సత్తువ కలుగజేసి కండరముల అభివృద్ధికి తోడ్పడుటయేగాక వ్యాధులను కూడా నిరోధించును. జబ్బు చేసిన తరువాత త్వరగా స్వస్థత పొందుటకు యిది చాలా సహాయపడును.



వాటర్‌బరీస్
విటమిన్
కాంపౌండ్

మీ ఆహార పోషణను పూర్తిచేయును.

దగ్గు, జలుబులకు క్రియసోట్ మరియు గ్వైకాల్‌తో కూడిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎఱ్ఱ లేబిల్ గల సీసాలో కూడా లభించుచున్నది.



Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

NVKR